www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
గురువారం
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దిన పత్రిక
రంగారెడ్డి। 12, డిసెంబర్ 2024
సంపుటి: 6 సంచిక: 193, పేజీలు: 12, వెల: రూ.5/-




## న్యూఢిల్లీ లో రాహుల్. ప్రియాంక గాంధీలతో మంత్రి సీతక్క భేటీ

( రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు. హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 11: పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో భేటీ అయిన రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క , ఈ సందర్భంగా తెలంగాణలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రియాంక గాంధీ,రాహుల్ గాంధీలకు మంత్రి సీతక్క వివరించారు, అదే సమయంలో కేరళ రాష్ట్రంలోని వయనాడ్ ఎంపీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ప్రియాంక గాంధీని కలిసిన మంత్రి సీతక్క ఈ సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు.

## ఈవీఎంలపై ఇండియా కూటమి ఆరోపణలు..



* సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం
* శరద్ పవార్‌తో అరవింద్ కేజ్రీవాల్ భేటీ

న్యూఢిల్లీ, (వెలుతురు న్యూస్): ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమి నేపథ్యంలో ఈవీఎం మెషిన్లపై ఇండియా కూటమి నేతల ఆరోపణలు మరింత తీవ్రమయ్యాయి. మిగతా..2లో

## గ్రూప్ 2 పరీక్షలకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం



* ఈనెల 15, 16న జరగనున్న పరీక్షలు
* హాల్‌టికెట్ల జారీలో ప్రత్యేక చర్యలు
* జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్ల కేటాయింపు

హైదరాబాద్,(వెలుతురు న్యూస్): గ్రూప్- 2 పరీక్షలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాట్లు సిద్ధం చేసింది. మిగతా..2లో

## కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల అరిగోస



* చేతగానీ ముఖ్యమంత్రిని తెలంగాణపై రుద్దారు
* మీ తీరు చూసి రాష్ట్ర ప్రజలు నిత్యం రగిలిపోతున్నారు
* రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్, (వెలుతురు): చేతి గుర్తుకు ఓటేస్తే చేతగానీ ముఖ్యమంత్రిని తెలంగాణపై రుద్దారని బీఆర్ఎస్ మిగతా..2లో

# పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన

* ఐదు వందల మందికి ఒక సర్వేయర్
* 31వ తేదీ నాటికి పరిశీలన పూర్తి చేయాలి
* సామాజిక సర్వేకు తుదిగడువు 13వ తేదీ
* 14వ తేదీన సంక్షేమ హాస్టల్ విద్యార్థులతో సహపంక్తి భోజనం
* 15,16 తేదీల్లో జరిగే గ్రూప్ -2 పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు
* కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 11: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని రెవెన్యూ ,హౌసింగ్. సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన , గ్రూప్ -2 పరీక్షల నిర్వహణ, మెస్ ఛార్జీలపెంపు, సామాజిక సర్వే తదితర అంశాలపై బుధవారం సచివాలయం నుంచి ముఖ్యమంత్రి సలహా దారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ మిగతా..2లో



## వరంగల్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

* ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలి
* నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలి
* వరంగల్ నగర అభివృద్ధిపై బుధ వారం అధికారులతో సమీక్షించిన రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మరియు వరంగల్ జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు,హైదరాబాద్ బ్యూరో. డిసెంబర్ 11: వరంగల్ నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మరియు వరంగల్ జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనలో అక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక హామీలు ఇచ్చారని, ఈ నేపధ్యంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో మిగతా..2లో




## యూపీఎస్సీ మెయిన్స్ 2024లో తెలంగాణ అభ్యర్థులు సత్తా

* అభినందించిన సీఎం రేవంత్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 11 యూపీఎస్సీ మెయిన్స్ 2024 ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది తొలి సారిగా రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్? సాధించే లక్ష్యంతో ప్రిపేరయ్యే పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని ఈ ఏడాది



తొలిసారిగా అమలు చేసింది. సింగరేణి సంస్థ అధ్వర్యంలో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వీరికి చెక్కులు పంపిణీ చేశారు.

రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20 మంది తాజాగా యూపీఎస్సీ మెయిన్స్? ఫలితాల్లోనూ విజేతలుగా నిలిచారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ. సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమల సాయికుమార్ , బానోతు నాగ రాజా నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కదారి శ్రీవాణి, గాదె శ్వేత, మిగతా..2లో



## దేశంలో పవన ఇంధన శక్తి వెనుకబడటానికి కారణాలేంటి..?

* ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రఘు రాం రెడ్డి
* ఇంధన అవసరాలను తీర్చడంలో సౌరశక్తి కంటే వెనుకబడి ఉన్నాం.
* ఉత్పత్తి, ఉపయోగాన్ని ప్రోత్సహించడానికి తీసుకుంటున్న చర్యలేంటి..?
* లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 11: దేశంలో ఇంధన అవసరాలు తీర్చడంలో పవన శక్తి వెనుకబడి ఉండడానికి కారణాలు ఏమిటి..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పవన శక్తి ఉత్పత్తి ఉపయోగాన్ని ప్రోత్సహించడానికి తీసుకుంటున్న చర్యలేంటి..? అని పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా బుధవారం నాడు ఆయన కోరారు. దీనికి కేంద్ర విద్యుత్, కొత్త పునరుత్పాధక ఇంధనం శాఖల సహాయ మంత్రి శ్రీ పాద్ యశో నాయక్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు.

పవన శక్తి సామర్థ్యం ప్రధానంగా ఎనిమిది రాష్ట్రాల్లో కేంద్రీకృతమై ఉందని తెలిపారు. 2030 నాటికి 500 జిడబ్ల్యూ నాన్-ఫాసిల్ ఎనర్జీ సామర్థ్యాన్ని సాధించడానికి ప్రభుత్వం పవన మరియు సౌర శక్తితో సహా అన్ని పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహిస్తోందని తెలిపారు. 2022లో ఏర్పాటుచేసిన మంత్రిత్వ శాఖ టారిఫ్ నిర్ణయానికి సంబంధించిన ఫీడ్-ఇన్ టారిఫ్ మరియు ఇ-రివర్స్ వేలం మిగతా..2లో

## ఆత్మ గౌరవ పరిరక్షణ ఉద్యమంలో కవి సిదారెడ్డి అందరికీ ఆదర్శం: కేటీఆర్

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 11: ఆత్మ గౌరవ పరిరక్షణ ఉధ్యమంలో ప్రముఖ కవి నందిని సిదారెడ్డి మార్గ దర్శకత్వానికి తలవంచి కృతజ్ఞతలు తెలుపుతున్నామని బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు,తెలంగాణ తల్లి రూపం మార్చి బతుకమ్మను తొలగించడం మన రాష్ట్ర చరిత్ర, సంస్కృతి, మరియు ఆత్మగౌరవానికి చెరగని మచ్చ. సంస్కృతి ని హననం చేసే ప్రభుత్వం చేత సన్మానం చేయించుకోలేనని ప్రకటించి రేవంత్ ప్రభుత్వ చర్యను నిరసిస్తూ ప్రముఖ కవి నందిని సిధారెడ్డి తీసుకున్న సాహసోపేతమైన ఉదాత్త నిర్ణయం ప్రతి తెలంగాణ వాసికి గర్వకారణమని కేటీఆర్ పేర్కొన్నారు, తెలంగాణ ఆత్మగౌరవం, సంస్కృతి పరిరక్షణకు నందిని సిద్దారెడ్డి చూపిన నిబద్ధతకు అభినందనలు



తెలిపిన కేటీఆర్ అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఆత్మ గౌరవ పరిరక్షణ ఉద్యమంలో సిద్దారెడ్డి మార్గ దర్శకత్వానికి కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు.

## కొండాపూర్ ఫ్లైఓవర్, గచ్చిబౌలి రోడ్డు విస్తరణ నిధులు పెంపు

* రూ.446.13 కోట్లకు పెంచుతూ ఉత్తర్వులు జారీ

హైదరాబాద్, డిసెంబర్11(వెలుతురు): హైదరాబాద్ నగరంలోని కొండాపూర్ వైపు నుంచి ఓఆర్ఆర్ వరకు ఆరు లేన్ల ఫ్లైవర్ (ఇరు వైపుల) నిర్మాణం, గచ్చిబౌలి శిల్పా లేఅవుట్ నుంచి గ్యాస్ కంపెనీ గుండా గచ్చిబౌలి జంక్షన్ వరకు 120 అడుగుల మేర రోడ్డు విస్తరణ పనులకు గతంలో మంజూరు చేసిన రూ.435 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. రూ.11.13 కోట్ల మేర స్వల్పంగా పెంచి మొత్తం రూ.446.13 కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ మంగళవారం ఉత్తర్వులు జారీ



చేశారు. గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ విజ్ఞప్తిని జాగ్రత్తగా పరిశీలించిన అనంతరమే గతంలో మంజూరు చేసిన నిధులను సవరించినట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఆర్థిక శాఖ అనుమతితో ఈ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్టు వివరించింది. ఈపీసీ (ఇంజనీరింగ్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్) మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్మాణ పనులు చేపట్టనున్నట్టు పేర్కొంది. మిగతా..2లో

## 2026 జూన్ నాటికి వరంగల్, భోగాపురం విమానాశ్రయాలు పూర్తి

* విమానాశ్రయాల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం కృషి
* మరో పదేళ్లలో దేశంలో 50 ఎయిర్ పోర్టులు
* కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్11(వెలుతురు న్యూస్): కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం విమానాశ్రయాల అభివృద్ధికి కృషి చేస్తుందని, మరో పదేళ్లలో దేశంలో 50 ఎయిర్ పోర్టులు పెంచ డమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. 2026 జూన్ నాటిక భోగాపురం విమానాశ్రయం పూర్తవు తుందని పేర్కొన్నారు. శంషాబాద్‌లోని నోవాటెల్‌లో బుధవారం జరిగిన ఎయిర్‌పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో రామ్మోహన్ నాయుడు పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి వెనుక ఏపీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి ఉందన్నారు రామ్మోహన్ నాయుడు. దాదాపు రెండు దశాబ్దాల కిందట 5 వేల ఎకరాల భూసేకరణ అంటే మామూలు విషయం కాదన్నారు. ప్రస్తుతం కేంద్ర



ప్రభుత్వం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులపై ఫోకస్ చేస్తోందన్నారు. అయితే ఇందుకు చంద్రబాబు ప్లానింగే కారణం అన్నారు. ఇంకా చెప్పాలంటే దేశంలోని ఐటీ విప్లవం వెనక టీడీపీ అధినేత చంద్రబాబు కృషి ఉందన్నారు. ఐటీ ద్వారా దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు నమ్ముతారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. 'దేశంలో విమానాశ్రయాల నిర్వహణలో బెస్ట్ టెక్నాలజీ వాడుతున్నాం. తాజాగా ఏఐ డిజిటల్ ప్లాట్‌ఫామ్ ప్రారంభించాను. దేశ వ్యాప్తంగా 24 విమానాశ్రయాల్లో డిజియాత్ర టెక్నాలజీ వినియోగిస్తున్నాం. ఎయిర్‌పోర్టులు అంటే కేవలం రవాణా సౌకర్యం కాదు. అది ఎందరికో ఉపాధి సైతం కల్పిస్తున్నాయి. ఎయిర్‌పోర్టులో డేటా అనలటిక్స్ వినియోగించి మరింత మెరుగ్గా సేవలు అందిస్తాం. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో విమానయాన మంత్రిత్వ శాఖ వేగంగా అభివృద్ధి చెందుతోంది. మన అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థలో మార్పులు, టెక్నాలజీ వినియోగం కారణంగా ప్రపంచ దేశాలు భారత్ వెట్కపు చూస్తున్నాయి. తెలంగాణలో వరంగల్ విమానాశ్రయంతో పాటు, మిగతా..2లో

## యూపీఎస్సీ మెయిన్స్ 2024లో తెలంగాణ అభ్యర్థులు సత్తా

**మొదటిపేజీ తరువాయి..**

రాపర్తి ప్రీతి, మెదక్ జిల్లాకు చెందిన కుమ్మరి శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ అశ్వాక్, తొగరు సూర్యతేజ, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బెస్త ప్రియాంజలి, సిద్దిపేటకు చెందిన నరిగె స్వామి, నాగర్‌కర్నూలుకు చెందిన గోకమల్ల అంజనేయులు, ఆదిలాబాద్‌కు చెందిన ఆర్. ప్రమోద్ కుమార్, వికారాబాద్‌కు చెందిన బి. ప్రష్వీద్, జగిత్యాలకు చెందిన బురుగుపెల్లి నీరజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన జస్వంత్ కుమార్, ఆసిఫాబాద్-కుమ్రంభీం జిల్లాకు చెందిన రామెంకి సుధాకర్ మెయిన్స్‌లో క్వాలిఫై అయిన జాబితాలో ఉన్నారు.

రాష్ట్రం నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులందరికీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి.ఇతర రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దేశంలో పవన ఇంధన శక్తి వెనుకబడటానికి కారణాలేంటి..?

**మొదటిపేజీ తరువాయి..**

పద్ధతులపై నివేదిక సమర్పించినట్లు తెలిపారు. అలాగే యూరోపియన్ యూనియన్ సహకారంతో మార్చి 2018లో గుజరాత్, తమిళనాడు తీరంలో ఆఫ్‌షోర్ విండ్ ఎనర్జీ ప్రాజెక్ట్ కోసం ప్రభుత్వం సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసిందని తెలిపారు. కొత్త, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి కోసం కేంద్ర ప్రభుత్వం నూతన ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతోందని వివరించారు.

## ఈవీఎంలపై ఇండియా కూటమి ఆరోపణలు..

**మొదటిపేజీ తరువాయి..**

అవకతవకలు, అనుమానాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని కూటమి నిర్ణయించింది. మహారాష్ట్ర రాజకీయ దిగ్గజం శరద్ పవార్, ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మధ్య మంగళవారం జరిగిన భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. మహారాష్ట్రలోని హడప్సర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన ఎన్సీపీ-శరద్ పవార్ నేత ప్రశాంత్ జగ్తాప్ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీకి అనూహ్య పరాభవం ఎదురైంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఈసారి ముందస్తు ప్రణాళిక అవసరమని భావిస్తున్నట్లు కూటమి వర్గాలు చెబుతున్నాయి. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పార్టీ గెలిచింది. అయితే, ఈసారి ఏకపక్ష విజయం సాధ్యం కాకపోవచ్చనే విశ్లేషణలు ఉన్నాయి. ఆప్ నేతలపై అవినీతి ఆరోపణలు ఉండడంతో ఈసారి విపక్ష బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అయితే, ఈవీఎం యంత్రాలను సుప్రీంకోర్టు గట్టిగా సమర్థిస్తోంది. సమర్థవంతంగానే పనిచేస్తున్నాయని చెబుతోంది. తమరు ఓడిపోతేనే సందేహాలా?, గెలిచినప్పుడు ట్యాంపరింగ్ జరగలేదా? అని విపక్ష పార్టీలను ఇటీవలి విచారణ సందర్భంగా సుప్రీంకోర్ట్ న్యాయమూర్తులు మందలించారు. మరి ఇండియా కూటమి పిటిషన్లు దాఖలైతే సుప్రీంకోర్ట్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

## గ్రూప్ 2 పరీక్షలకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం

**మొదటిపేజీ తరువాయి..**

డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగే ఈ పరీక్షల కోసం సెంటర్ల వద్ద పకడ్బందీ చర్యలను చేపట్టనుంది. మరోవైపు ఇప్పటికే హాల్ టికెట్లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేందుకు టీజీపీఎస్సీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. అభ్యర్థుల ఇబ్బందులను నివృత్తి చేసేందుకు జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు ఫోన్ నెంబర్లతో కూడిన జాబితాను వెబ్ సైట్ లో విడుదల చేసింది. ఈనెల 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యప్తంగా 1368 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక హాల్?టికెట్లు డౌన్?లోడ్? సమయంలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే 040-23542185 లేదా 040-23542187 నంబర్లకు సంప్రదించవచ్చు. ఈ-మెయిల్ సందేహాలు పంపవచ్చని టీజీపీఎస్సీ పేర్కొంది. గ్రూప్-2 ఎగ్జామ్ లో భాగంగా%ొ%. మొత్తం 4 పేపర్లు ఉంటాయి. టీజీపీఎస్సీ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం... పేపర్-1 డిసెంబరు 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 ఉంటుంది.ఇక డిసెంబరు 16వ తేదీన పేపర్?3, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్-2 ప్రతి పేపరులో 150 ప్రశ్నలు 150 మార్కులకు నిర్వహించనున్నారు.

### కొండాపూర్ ఫ్లైఓవర్, గచ్చిబౌలి రోడ్డు

## విస్తరణ నిధులు పెంపు

**మొదటిపేజీ తరువాయి..**

ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నిర్మాణ పనులకు అవసరమైన తదుపరి చర్యలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తీసుకుంటారని వివరించింది. కాగా 'వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం' (ఎస్ఆర్‌డీపీ) కింద ఈ ఫ్లైఓవర్, రోడ్డు విస్తరణ పనులను గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిర్మించనుంది. ఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే మొదలుకానున్నాయి. ఈ నిర్మాణాలకు పూర్తయితే నగరవాసులకు ట్రాఫిక్ కష్టాలు మరింత తగ్గనున్నాయి.

## 2026 జూన్ నాటికి వరంగల్, భోగాపురం విమానాశ్రయం పూర్తి

**మొదటిపేజీ తరువాయి..**

ఏపీలోని భోగాపురం ఎయిర్‌పోర్టులను త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నాం. 2026 జూన్ కల్లా భోగాపురం విమానాశ్రయం పూర్తి చేస్తాం. విమానాశ్రయంలో ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ ప్రారంభించడం ఒక మైలు రాయి' అని అన్నారు. విమానాశ్రయాల సౌత్ అండ్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ ఎస్‌జీకే కిషోర్ ఈ ఫీచర్ గురించి మాట్లాడుతూ.. మా కొత్త AI-ఎనేబుల్డ్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్, ఎయిర్‌పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ పనులను ఆధునీకరించడంలో, ప్రయాణీకులకు మెరుగైన సేవల్ని అందిస్తుంది. రియల్ టైమ్ డేటా విశ్లేషణ, ప్యాసింజర్స్ వెయిటింగ్ టైమ్ తగ్గించనున్నాం. మెరుగైన భద్రతా సేవలు లభిస్తాయి. భారత్‌లో 73 శాతం ఈ-కామర్స్, టెక్ స్టార్టప్‌లు AI, వెబ్ 3.0 అప్లికేషన్‌ల ఉద్యోగాల వైపు మొగ్గుచూపుతున్నారని నివేదిక వచ్చిందని తెలిపారు.

### కాజీపేట స్టేషన్‌ను అభివృద్ధి చేస్తాం : మంత్రి అశ్వినీ వైష్ణవ్

**న్యూఢిల్లీ,డిసెంబర్11 (వెలుతురు):** కాజీపేట రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద అభివృద్ధి చేస్తున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. లోక్‌సభలో బుధవారం ఓ ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆయన ఈ విషయాన్ని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నామన్నారు. దాంట్లో కాజీపేట రైల్వే స్టేషన్ కూడా ఉన్నట్లు చెప్పారు. తెలంగాణకు రైల్వే నిధుల కేటాయింపు పెంచినట్లు మంత్రి చెప్పారు. ఆ రాష్ట్రానికి రికార్డు స్థాయిలో 5336 కోట్లు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. యూపీఏ పాలన సమయంలో ఉమ్మడి రాష్ట్రానికి కూడా ఆ స్థాయిలో నిధులు రాలేదన్నారు. గతంలో తెలంగాణ, ఆంధ్రకు కలిపి కేవలం 866 కోట్లు ఇచ్చినట్లు ఆయన చెప్పారు.

# పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన

**మొదటిపేజీ తరువాయి..**

" ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలనను ఈనెల 31వతేదీ లోగా పూర్తిచేయాలి. పరిశీలన చేసిన సర్వే వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేయాలి, ప్రతి ఐదు వందల మందికి ఒక ఉద్యోగి ( సర్వేయర్) ను నియమించుకోవాలి. సర్వే లో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలి, రాష్ట్రంలో ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు కాక పోతే వెంటనే ఏర్పాటు చేసుకోవాలి, ఏ గ్రామంలో సర్వే నిర్వహిస్తారో ఆ ముందు రోజు రాత్రి గ్రామంలో చాటింపు చేయాలి. అంతేగాక స్థానిక పరిస్థితులను బట్టి కలెక్టర్‌లు ప్రణాళికలు రూపొందించుకోవాలి, ఏ ఒక్క దరఖాస్తును విడిచిపెట్టకుండా చిన్న చిన్న పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాలి, సర్వే వివరాలపై ప్రతి రోజు కలెక్టర్ లు సమీక్షించాలి, ప్రతి జిల్లా కేంద్రంలో ఫిర్యాదులు, సలహాలకోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఓ నిరంతర ప్రక్రియ ఈ ఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నాం "కలెక్టర్ లకు మంత్రి సూచించారు.

గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ప్రభుత్వ వసతి గృహాలలో చదువుకొనే విద్యార్థుల మెస్ ఛార్జీలను ఒక్కసారి కూడాపెంచలేదు. మా ప్రభుత్వం ఏడాది లోపే 40 శాతం మెస్ ఛార్జీలు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల 7.65 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలిగింది. కలెక్టర్లు తరచూ హాస్టళ్లను తనిఖీ చేసి విద్యార్థులకు అందించే సరుకుల క్వాలిటీ, క్వాంటిటీపై ప్రధానంగా దృష్టి సారించాలి. ఈనెల 14వ తేదీన మంత్రులు,



ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,పార్లమెంటు సభ్యులు స్థానికంగా ఉన్న సంక్షేమ హాస్టళ్లను సందర్శించి అక్కడే విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తాం. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొనాలి.

### సామాజిక సర్వే

రాష్ట్రంలో 1కోటీ 16 లక్షల కుటుంబాలకు గాను 1కోటీ 12 లక్షల కుటుంబాల సామాజిక సర్వే (99.09 శాతం) పూర్తిచేయడం జరిగింది. ఇందుకు కృషి చేసిన అధికారులకు ముఖ్యమంత్రి గారి తరపున, రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈనెల 13వ తేదీ సామాజిక సర్వేకు తుదిగడువు. ఆ తర్వాత ప్రజా పాలన సేవా కేంద్రాలలో కూడా కుటుంబ సర్వే వివరాలను నమోదు చేసుకోవచ్చు.ఈనెల 15, 16 తేదీలలో జరిగే గ్రూప్-2 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

# వరంగల్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**మొదటిపేజీ తరువాయి..**

పెట్టుకుని వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరంగల్



నగర అభివృద్ధిపై బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా మంత్రులు కొండా సురేఖ, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా వరంగల్ నగర అభివృద్ధి, ఐఆర్ఆర్, ఓఆర్ఆర్, భద్రకాళి చెరువు, విమానాశ్రయం తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపాదిం చిన ప్రతి ప్రాజెక్టు కు సంబంధించిన డీపీఆర్ లను త్వరితగతిన తయారు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వరంగల్ నగరంలో నిర్మించే రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా చూడాలని,ఈ ప్రాజెక్టుకు భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను యుద్ధప్రాతిపదికన భద్రకాళి చెరువు శుద్దీకరణపనులను వేగవంతంగా చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.

ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి దాన కిశోర్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీదేవి, మైనింగ్ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు,


# కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల అరిగోస

**మొదటిపేజీ తరువాయి..**

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోందని అన్నారు. ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారని మండిపడ్డారు. సీఎం ఢిల్లీకి పంపించే మూటలపై మీకున్న శ్రద్ధ.. ప్రజలకు మీరిచ్చిన మాటలపై శ్రద్ధ లేదా అని ప్రశ్నించారు. ఈ మేరకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ పేజి తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తేల్చి చెప్పారని కేటీఆర్ అన్నారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేసి సీఎం చేతిలో తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్రే వహిస్తారా అని మండిపడ్డారు. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్లుగా సాగుతున్న మీ పాలనతీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోందని తెలిపారు. ఇంది రమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధం, సకల రంగాల్లో సంక్షోభమేనని ఈ ఏడాది పాలన రుజువు చేసిందని విమర్శించారు. గత పదేళ్లలో తాము తెలంగాణ పునర్నిర్మాణంపైనే దృష్టి పెట్టాం తప్ప.. పనికిమాలిన ఆలోచనలు చేయలేదని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని, రాజీవ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పేర్లు మార్చలేదు, ఇందిరాగాంధీ విగ్రహాల జోలికి వెళ్లలేదు. కానీ మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వ ఆనవాళ్లను చెరిపేసే దారుణ కుట్రకు తెరలేపాడని మండిపడ్డారు. సీఎం రేవంత్ చేసిన ఈ నీచమైన, కుటిల చర్యలకు ప్రతిస్పందనగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గుర్తులు తెలంగాణలో చెరగడం ఖాయం అని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు..సరిగ్గా ఏడాది క్రితం కొలువుదీరిన మీ కాంగ్రెస్ సర్కారు తెలంగాణను ఆగం చేయడమే కాకుండా తెలంగాణ అస్థిత్వాన్ని కూడా దెబ్బతీస్తోంది. చేతకాని, మతిలేని ముఖ్యమంత్రిని తెలంగాణ నెత్తిన రుద్ది మీరు చేతులు దులుపుకోవడంతో అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోంది. వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక వర్గం దాకా సంక్షోభంలో కూరుకుపోతోంది. ఎన్నికల టైంలో మీరు ఊరురా తిరిగి ఊదరగొట్టిన గ్యారెంటీలన్నీ గారడీలేనని మీ ఏడాది పాలన చూస్తే అర్థమైపోయింది. మీరు చేసిన డిక్లరేషన్ల పట్ల మీకే డెడికేషన్ లేదని అక్షరాలా రుజువైపోయింది. మేనిఫెస్టోలో మీరిచ్చిన 420 హామీలు.. కాంగ్రెస్ చీటింగ్ చాప్టర్ లో భాగమేనని తెలంగాణ సమాజానికి తెలిసిపోయింది. గాలి మోటర్లో వచ్చి గాలిమాటలు చెప్పి ఏడాదిపాటు పత్తా లేకుండా పోయిన మీకు, మీ పార్టీకి తెలంగాణ పట్ల రవ్వంత కూడా బాధ్యత లేదని తేలిపోయింది. ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కనీసం కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారు. సీఎం ఢిల్లీకి పంపే మూటలపై మీకున్న శ్రద్ధ, మీరు ప్రజలకు మీరిచ్చిన మాటపై లేకపోవడం నయవంచన, ద్రోహం కాక మరేంటి. ఏడాది పాలనలో ఏ పేజీ తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తేల్చిచెప్పారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం చేతిలో తెలంగాణ బతుకుచిత్రం ఛిద్రమవుతుంటే మీరు ప్రేక్షకపాత్రకే పరిమితమైన వ్యవహారంపై ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ ప్రజాగ్రహం వెల్లువెత్తుతోంది. దేశానికే వెన్నుముక అయిన రైతన్నకు వెన్నుపోటు పొడిచిన దుర్మార్గపు పాలన మీది. కాంగ్రెస్ కు అధికారమిస్తే ఏక కాలంలో రైతులందరికీ డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట నీటిమూటే అయ్యింది. రుణమాఫీకి రూ.49,500 కోట్లు అవసరమైతే తూతూమంత్రంగా చేసి చేతులు దులుపుకున్నారు. అది కూడా నాలుగు విడతలుగా ఊరించి ఊరించి ఉసూరుమనిపించడంతో.. ఇప్పటికే దాదాపు 620 మంది రైతులు తెలంగాణలో ఆత్మహత్యలు చేసుకున్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రిలో చలనం లేదు.. కాంగ్రెస్ సర్కారులో కనీస మానవత్వం లేదు. బీఆర్ఎస్ హయాంలో అప్రతిహతంగా కొనసాగిన పెట్టుబడి సాయానికి కాంగ్రెస్ రాగానే బ్రేకులు వేశారు. బీఆర్ఎస్ సిద్ధం చేసిన రైతుబంధు నిధులను ఒకసారి విడుదల చేశారే తప్ప.. ఏడాదైనా మీరు చెప్పిన రైతుభరోసాను అసలు మొదలే పెట్టలేదు. వానాకాలం సీజన్ లో పెట్టుబడి సాయాన్ని మొత్తానికే ఎగ్గొట్టి రైతాంగాన్ని నిలువునా ముంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, కౌలు రైతులకు కూడా రైతుభరోసా కింద 15 వేలు, రైతు కూలీలకు 12 వేల చొప్పున ఇస్తామన్న హామీకి ఏడాదైనా అతీ గతీ లేదు. ఎన్నికల ప్రచారంలో వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని నమ్మబలికి, తీరా గద్దెనెక్కాక సన్న వడ్లకు మాత్రమే అని సన్నాయి నొక్కులు నొక్కిన మీ సన్నాసి ప్రభుత్వ నిజస్వరూపాన్ని రైతులు అర్థం చేసుకున్నారు. కాంగ్రెస్ ను నమ్మితే రైతుకు గోస తప్ప భరోసా లేదని తొలి ఏడాది పాలనలోనే తేల్చి చెప్పారు. బోనస్ మాట దేవుడెరుగు కనీసం పంట కొనుగోలు కేంద్రాలు, మద్దతు ధర లేక "సాగు" మళ్లీ సంక్షోభంలో కూరుకుపోయింది. విత్తనాలు, ఎరువుల కోసం మళ్లీ క్యూలైన్లో చెప్పులు, పాసు పుస్తకాలు పెట్టే దుస్థితి తెచ్చిన కాంగ్రెస్ సర్కారును చూసి అన్నదాతలు అసహ్యించుకుంటున్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే జాబ్ క్యాలెండర్ వేసి.. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మీరిచ్చిన హామీ గంగలో కలిసిపోయింది. ఈ ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భర్తీ చేసిన ఉద్యోగాలు కేవలం 12,527 మాత్రమే. అంటే తెలంగాణ యువతకు మీ కాంగ్రెస్ ప్రభుత్వం అక్షరాలా 1,87,473 ఉద్యోగాలు బాకీ ఉందనే విషయాన్ని తెలంగాణ యువత మరిచిపోలేదు. యువతకు ఇస్తామన్న 10 లక్షల వడ్డీ లేని రుణాలు ఏమయ్యాయని తెలంగాణ సమాజం మిమ్మల్ని సూటిగా ప్రశ్నిస్తోంది. ఇక అశోక్ నగర్ లో నిరుద్యోగులతో ఫోటోలకు ఫోజులుకొట్టి అడ్రస్ లేకుండా పోయిన మీరు కూడా కాంగ్రెస్ చేసిన మోసంలో భాగస్వాములేనని యువత బలంగా నమ్ముతోంది. ఎన్నికల ప్రచారంలో ఆడబిడ్డలకు అరచేతిలో వైకుంఠం చూపించి నిలువునా మోసం చేశారు. అరకొరగా నడిచిన ఫ్రీ బస్సు స్కీమ్ తప్ప మహిళలకు ఒరిగిన ప్రయోజనం ఒక్కటీ లేదు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ .2500 హామీకి 365 రోజులు గడిచినా మోక్షం లేదు. నయా పైసా ఇచ్చే దిక్కులేదు కానీ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని మీ ఢిల్లీ పార్టీ చేసిన ప్రకటనలోని డొల్లతనాన్ని తెలంగాణ ఆడబిడ్డలు పసిగట్టేశారు. కల్యాణలక్ష్మి పథకానికి తోడు తులం బంగారం ఇస్తామని మభ్య పెట్టి.. చివరికి అసలు పథకానికి కూడా ఎసరు పెట్టిన దగుల్బాజీ పాలన మీది. ఏడాది కాలంగా కల్యాణలక్ష్మి సాయం అందని పేద తల్లిదండ్రులు కాంగ్రెస్ కు శాపనార్థాలు పెడుతున్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఇచ్చే పెన్షన్లను 4 వేలకు పెంచుతామని, దివ్యాంగుల పింఛన్ ను 6 వేలు చేస్తామని ఇచ్చిన హామీ ఏడాదైనా అమలు చేయకపోవడం కాంగ్రెస్ పార్టీ దగాకోరు విధానాలకు నిదర్శనం. ఇచ్చే పింఛన్లలో కూడా రెండు నెలలు ఎగ్గొట్టి నిరుపేదల నోటికాడి బుక్కను లాగేసుకున్న కాంగ్రెస్ సర్కారుకు వారి పాపం తగలక మానదు. హైడ్రా పేరిట హంగామా సృష్టించి నిరుపేదలకు నిలువ లేకుండా చేసిన పాపం మీ కాంగ్రెస్ పార్టీని ఎప్పటికీ వెంటాడుతూనే ఉంటుంది. మూసీ బ్యూటిఫికేషన్ పేరిట మీ లక్షన్నర కోట్ల లూటిఫికేషన్ ప్లాన్ కూడా బట్టబయలైంది. బీఆర్ఎస్ హయాంలోనే ఎస్టీపీల నిర్మాణం పూర్తయినా కూడా, ఈ ప్రాజెక్టుకు లక్షన్నర కోట్లు టార్గెట్ పెట్టడం మూసీలో మీ మూటల వేటకేనని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. కనికరం లేని ముఖ్యమంత్రి ఆదేశాలతో.. కాంగ్రెస్ సర్కారు కూల్చివేతలకు కేరాఫ్ గా మారితే.. ఉద్యమానికి కేంద్రబిందువుగా ఉన్న తెలంగాణ భవన్.. జనతా గ్యారేజీగా మారింది. కాంగ్రెస్ నిరంకుశ పాలనలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా.. కన్నీళ్లొచ్చినా బాధితులు తలుపుతట్టే ఏకైక గడపగా తెలంగాణ భవన్ నిలిచింది. కాంగ్రెస్ చేతిలో దగాపడ్డ ఆటో డ్రైవర్ల నుంచి మొదలుకుని హైడ్రా, మూసీ బాధితుల వరకూ అందరినీ కడుపులో పెట్టుకుని కాపాడే రక్షణ కవచం.. తెలంగాణ భవన్ అనే విషయాన్ని మీరు కూడా గుర్తుపెట్టుకుంటే మంచిది. ఓవైపు కూల్చివేతలే కాదు.. బూటకపు ఎన్ కౌంటర్ల పేరిట కాల్చి చంపుతున్న కాంగ్రెస్ సంస్కృతిని మరోసారి తెలంగాణలో అమలు చేయడం దిగ్భ్రాంతి కరం. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్టుగా సాగుతున్న మీ పాలనా తీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోంది. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధం, సకల రంగాల్లో సంక్షోభమేనని ఈ ఏడాది పాలన రుజువుచేసింది. ఓవైపు అల్లుడి ఫార్మా కంపెనీ కోసం, మరోవైపు అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ కోసం సొంత నియోజక వర్గం కొడంగల్‌లో సీఎం బలవంతంగా భూములు లాక్కునే కుట్రను దళిత, గిరిజన ఆడబిడ్డలు ఢిల్లీ వేదికగా ఎండగట్టినా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిరాలేదు. ఫార్మా విలేజీ ప్లాన్ బెడిసికొట్టిం దనే కక్షతో ఇండస్ట్రియల్ కారిడార్ పేరిట మీ ప్రభుత్వం మరో కుతంత్రాన్ని తెరపైకి తెచ్చి పచ్చని భూముల్లో చిచ్చుపెట్టే పన్నాగాలను ప్రజలు మరోసారి తిప్పికొట్టడం ఖాయం. అతి తక్కువ కాలంలో అత్యధిక ప్రజాధనాన్ని లూటీచేసిన సర్కారుగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఓ చీకటి చరిత్రను లిఖించింది. సీఎం బావమరిదికి కట్టబెట్టిన అమృత్ టెండర్ నుంచి మొదలుకుంటే.. 1100 కోట్ల పౌరసరఫరాల స్కామ్, మంత్రి పొంగులేటి కుమారిడికి అప్పజెప్పిన కొడంగల్ లిఫ్ట్ పనుల దాకా.. అడుగడుగునా వేల కోట్ల అవినీతే తాండవిచ్చింది. ఇక మూసీ బ్యూటిఫికేషన్ పేరిట ఏకంగా లక్షన్నర కోట్లకు ముఖ్యమంత్రి రేవంత్ వేసిన స్కెచ్ ను చూసి యావత్ సమాజం నివ్వెరపోయింది. గోదావరి జలాలను మూసీకి తరలించే అంచనాలను 1100 కోట్ల నుంచి 5500 కోట్లకు అమాంతం పెంచేయడం మీ దోపిడీకి పరాకాష్ట. ఈ స్కాములే తాచు పాములై మీ కాంగ్రెస్ ను వెంటాడటం ఖాయమని ఘంటాపథంగా చెబుతున్నాను. ఇక ఎప్పుడు చూసినా రాజ్యాంగ విలువలు వల్లెవేసే మీకు, ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ నిబంధనను ఉల్లంఘించి తన బావమరిదికి లబ్ధి చేకూర్చిన సీఎంను తప్పించే దమ్ముందా అని తెలంగాణ సమాజం పక్షాన సూటిగా ప్రశ్నిస్తున్నా. ఓవైపు సీఎంతో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్న మీకు రాజ్యాంగాన్ని తాకే నైతిక హక్కు కూడా లేదని స్పష్టంగా చెప్పదలుచుకున్నాను. కాంగ్రెస్ కు అధికారమిస్తే తెలంగాణకు అంధకారమేనని చేతల ద్వారా నిరూపించిన మీ పార్టీని చరిత్రే కాదు.. భవిష్యత్తు కూడా క్షమించదు. ఉద్యమంలో కోట్లాది మందిలో స్ఫూర్తినింపిన తెలంగాణ తల్లి దివ్య, భవ్య స్వరూపాన్ని అవమానించి, ప్రజలపై కాంగ్రెస్ తల్లిని బలవంతంగా రుద్దే ప్రయత్నాన్ని రేవంత్ రెడ్డి చేస్తున్నాడు. ఒకప్పుడు బలిదేవత అని సోనియాగాంధీని తిట్టిపోసి, ఇప్పుడు చిల్లర పన్నాగాలకు తెరలేపాడు. తలరాతలు మారుస్తానని గద్దెనెక్కి తెలంగాణ తల్లిని, తెలంగాణ అస్థిత్వ ఆనవాళ్లను మార్చే కుటిల యత్నాలకు పాల్పడుతున్నాడు. ఈ నీచమైన, భావదారిద్ర్య చర్యలు భవిష్యత్తులో మీ పార్టీ మెడకే చుట్టుకోవడం ఖాయమని స్పష్టమైన హెచ్చరిక చేస్తున్నాను. గత పదేళ్లు మేము తెలంగాణ పునర్నిర్మాణంపై దృష్టిపెట్టాం తప్ప.. పనికి మాలిన ఆలోచనలు చేయలేదు. రాజీవ్ ఆరోగ్యశ్రీని, రాజీవ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పేర్లు మార్చలేదు, ఇందిరాగాంధీ విగ్రహాల జోలికి వెళ్లలేదు. కానీ మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వ ఆనవాళ్లను చెరిపేసే దారుణ కుట్రకు తెరలేపాడు. అందులో భాగంగానే కాకతీయ కళాతోరణాన్ని, చార్మినార్ ని అధికార చిహ్నం నుంచి తొలగించాడు. తాజాగా తెలంగాణ తల్లి పేరుతో కాంగ్రెస్ తల్లిని తెలంగాణ ప్రజలపై బలవంతంగా రుద్దే కుట్ర చేశాడు. . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం-అమరవీరుల స్తూపం మధ్య తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థలంలో తెలంగాణ సమాజం యావత్తు వ్యతిరేకించినా, మీ తండ్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని బలవంతంగా ప్రతిష్టింపజేశాడు. ఆత్మగౌరవం, స్వయంపాలన నినాదాలతో సాధించుకున్న తెలంగాణలో ఈ విష సంస్కృతిని తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదు. సీఎం రేవంత్ చేసిన ఈ నీచమైన, కుటిల చర్యలకు ప్రతిస్పందనగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గుర్తులు తెలంగాణలో చెరగడం ఖాయం అని గుర్తుంచుకోండి. మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ అంటే గౌరవం ఉన్నప్పటికీ కేవలం రేవంత్ రెడ్డి చేసిన ఈ వికృత రాజకీయ క్రీడకు ప్రతి స్పందనగా అసలైన తెలంగాణ చరిత్రను, సంస్కృతిని, ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మాపైన, తెలంగాణ సమాజంపైన ఉన్నది. ప్రజల ఆశీస్సులతో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ మరియు ఇతర కాంగ్రెస్ నాయకుల పేర్లతో ఉన్న ప్రతి సంస్థ పేరును మార్చడంతో పాటు తెలంగాణ సచివాలయం ముందు ఏర్పాటుచేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని, మీ తండ్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని మీ పార్టీ కార్యాలయమైన గాంధీభవన్‌కు సకల మర్యాదలతో సాగనంపుతామని నాలుగు కోట్ల ప్రజల సాక్షిగా స్పష్టంచేస్తున్నాను. మీ కాంగ్రెస్ ప్రభుత్వ చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఇలాంటి అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ ను మీ ముఖ్యమంత్రి ఇకనైనా మానుకుంటే మీకే మంచిది. చేతనైతే హామీలు అమలుచేయండి, లేదంటే తెలంగాణ ప్రజల ముందు లెంపలేసుకుని క్షమాపణలు కోరండి. అంతేకానీ, మేము పదేళ్లలో పెంచిన రాష్ట్ర సంపదను దోచుకుని, ఘనమైన తెలంగాణ చరిత్ర ఆనవాళ్లను చెరిపేస్తామంటే సహించేది లేదు. మళ్లీ తెలంగాణను దశాబ్దాల సంక్షోభంలోకి నెట్టివేసి చేతులు దులుపుకుంటామంటే మాత్రం చూస్తూ ఊరుకోవడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు.

# కుటుంబ కలహాలలో జర్నలిస్ట్‌పై దాడి సరికాదు: మంత్రి పొన్నం

**వెలుతురు, హైదరాబాద్, డిసెంబర్ 11:**
సినిమా నటుడు మోహన్ బాబు తన కుమారుడు మనోజ్‌ల వ్యక్తిగత పంచాయతీ లో జర్నలిస్టు రంజిత్ పై దాడి సరికాదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రజా పాలన ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.



జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆయన తెలిపారు.
రిపోర్టర్ రంజిత్ ఆరోగ్య పరిస్థితిపై జిల్లా కలెక్టర్ , వైద్య శాఖ అధికారులకు అప్ప చెప్పడం జరిగిందని మంత్రి ప్రభాకర్ తెలిపారు,దాడి సంఘటనపై విచారణ చేసి సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు.

# తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులుగా జితేందర్ రెడ్డి ఎన్నిక

## 53 ఓట్లతో గెలుపొందిన జితేందర్ రెడ్డి

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 11:**
తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ సంఘం (టిఓఏ) ఎన్నికల ఓట్ల లెక్కింపు మరియు ఫలితాలను బుధవారం ఓట్ల లెక్కింపు ఎల్‌విఆర్ ఒలింపిక్ భవన్, ఎల్‌బి స్టేడియంలో జరిగాయి . కాగా ఈ ఎన్నికల ఫలితాలను తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.



జగదీశ్వర్ యాదవ్ ప్రకటించారు.2024-2028 కాలానికి ఎన్నికలు నవంబర్ 21,2024న ఎల్వీఆర్ ఒలింపిక్ భవన్‌లో జరిగాయి.అధ్యక్ష పదవికి రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు , మహబూబ్ నగర్ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వి.చాముండేశ్వరనాథ్ లు పోటీ పడ్డారు. ఈ పోటీలో అర్హులైన 65 మంది ఓటర్లలో 59 మంది ఎన్నికల్లో పాల్గొన్నారు. అయితే వీరిలో జితేందర్ రెడ్డి రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు, కాగా ఆయన ఎన్నిక పట్ల క్రీడా ప్రముఖులు, క్రీడాకారులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

# మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ఎంఎల్ఏ, ఎంఎల్‌సిలకు శిక్షణ

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 11:**
హైదరాబాద్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో రెండు రోజుల పాటు జరిగే శాసనసభ, శాసన మండలి సభ్యులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు, ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఎ మ్మెల్యే, ఎంఎల్ సి లు పాల్గొన్నారు. వీరికి సభ



వ్యవహారాలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించనున్నారు. అలాగే సభలో పలు కీలక అంశాలపై చర్చ ఎలా జరుగుతుందో. జరుపలో అనే అంశం పై వీరికి స్పష్టత అవగాహనను కల్పించనున్నారు, ఈ కార్యక్రమంలో మంత్రులు,స్పీకర్స్,ఏమ్మెల్యే ,ఎమ్మెల్సీలు,అధికారులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వాలి

## ఇటీవల అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 11:**
కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులతో పాటు తులం బంగారం ఇవ్వాలని ఇటీవల అసెంబ్లీలో ప్రస్తావించినట్లు ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. బుధవారం బేల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 73 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ప్రజలకు ఎటువంటి



ఇబ్బందులు కాకుండా చూడవలసిన బాధ్యత అధికారులతో పాటు తనపై ఉందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు వెంటనే లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. లబ్ధిదారులు మధ్య దళారులను నమ్మవద్దని సూచించారు.
అలాంటిది ఉంటే తనకు సమాచారం ఇవ్వాలని కోరారు కార్యక్రమంలో అధికారులు నాయకులు ఉన్నారు.







# స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఎస్ఐహెచ్) 2024 గ్రాండ్ ఫినాలే ప్రారంభోత్సవం

**హైదరాబాద్ వెలుతురు పిఐబీ 12 డిసెంబర్, 2024:**
స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఎస్ఐహెచ్) 2024 గ్రాండ్ ఫినాలే - సాఫ్ట్‌వేర్ ఎడిషన్ తెలంగాణలోని శంషాబాద్ లో ఉన్న వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రఖ్యాత కార్యక్రమాన్ని మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్నోవేషన్ సెల్ (ఎంఐసీ) ఏఐసీటీఈ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన యువ ఆవిష్కర్తలు తమ సృజనాత్మక పరిష్కారాలను ప్రదర్శించేందుకు ఇది వేదికగా మారింది.

ఈ కార్యక్రమం పాటల సమర్పణ, దీపప్రజ్వలనతో ప్రారంభమైంది. నోడల్ పీఓసీలు డాక్టర్ జే. కృష్ణ చైతన్య, డాక్టర్ జీ. శ్రీనివాసులు మరియు నోడల్ సెంటర్ హెడ్ డాక్టర్ జే. వి. ఆర్. రవీంద్ర స్వాగతం పలికారు. డాక్టర్ రవీంద్ర మాట్లాడుతూ, ఎస్ఐహెచ్ వంటి కార్యక్రమాలు యువత ఆవిష్కరణలను వినియోగించి సమాజ, పరిశ్రమల సమస్యలను పరిష్కరించడానికి తగిన వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

ఎల్టీఐ మైండ్ ట్రీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్, నోడల్ సెంటర్ హెడ్ (ఏఐసీటీఈ & ఎంఐసీ)యోగేష్ టోపాలే మాట్లాడుతూ యువత సృజనాత్మకతకు అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. శ్రీ సుధీర్ జోసఫ్, ఇంకోయిస్ సైంటిస్ట్ జి,హ్యాకథాన్ లక్ష్యాల గురించి వివరించి, ఆవిష్కరణలను ప్రాక్టికల్ అప్లికేషన్లుగా మార్చడంపై దృష్టి పెట్టాలన్నారు.

ముఖ్య అతిథి, ఏఐసీటీఈ అడ్మినిస్ట్రేషన్ బ్యూరో డైరెక్టర్ మనుశ్రీ గుజ్జు మాట్లాడుతూ ఈ కార్యక్రమం దేశానికి ఉపయోగకరమైన ఆవిష్కరణలను తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. హ్యాకథాన్ ద్వారా భారత యువత సాంకేతికతలో ప్రగతిని సాధిస్తున్నారని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ బి. జె. రావు, ప్రశంసించారు. కేంద్ర స్థాయి ప్రారంభోత్సవంలో, ఏఐసీటీఈ వైస్ చైర్మన్ డాక్టర్ అభయ్ జెరే హ్యాకథాన్ విధివిధానాలను వివరించి, యువతలో సమస్యల పరిష్కార సంస్కృతిని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని చెప్పారు. ఏఐసీటీఈ చైర్మన్, ప్రొఫెసర్ టి. జి. సీతారామ్ పాల్గొని, ఎస్ఐహెచ్ ద్వారా దేశం సాంకేతికతలో ముందంజలో ఉందని ప్రశంసించారు. గోద్రెజ్ అప్లయెన్సెస్ అధికారి శాంత్ రంజన్ పరిశ్రమల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. విద్యాశాఖ కార్యదర్శి శ్రి సంజయ్ కుమార్, భారత సాంకేతిక నైపుణ్యాలను మెచ్చుకున్నారు.

ఇతర ముఖ్య అతిథులు కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్, కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ యువత సృజనాత్మకతను ప్రోత్సహించడంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

ఈ నోడల్ సెంటర్‌లో ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖ అందించిన 6 కీలక సమస్యలపై పరిశీలన జరుగుతోంది. ఈ సమస్యల మూల్యాంకనంలో ఇంకోయిస్ భాగస్వామిగా ఉంది. మురుగు ప్రవాహాల గుర్తింపు, డేటా ఇంటెగ్రిటీ, మెరుగైన సముద్ర పరిజ్ఞానంపై గేమిఫైడ్ లెర్నింగ్ వంటి అంశాలపై పాల్గొనేవారు తమ పరిష్కారాలను అందిస్తారు. ఈ రెండు రోజుల కార్యక్రమం దేశ భవిష్యత్తును మెరుగుపరిచే సాంకేతిక పరిష్కారాలను వెలికితీసేందుకు దోహదం చేస్తుంది.

# సమన్వయంతో మార్కెట్ అభివృద్ధి చేస్తాం..

## - చైర్మన్ చిలుక మధు

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 11:**
గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ ని ఆదర్శంగాతీర్చిదిద్దుతాం. పాలకవర్గం.అధికారులు.రైతులు.వర్తకులు.హమాలీలు.అంతా కలిసికట్టుగా ఓ కుటుంబంలా పనిచేస్తామని చెప్పి వారికి ఈ సందర్భంగా గుర్తింపు ప్రత్రాలను గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధు సూధన్ రెడ్డి అందించారు,

ఎంతో కాలం నుండి పెండింగ్‌లో హమాలీలకు అందరికి గుర్తింపు లైసెన్సులను బుధ వారం ఆయన అందచేశారు. బాటసింగారం వద్ద ఉన్న పండ్ల మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన 2 వ పాలకవర్గం సాధారణ సమావేశం.ఈ సందర్భంగా పలు తీర్మానాలను ఆమోదించారు,

ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నదే మార్కెట్ పాలకవర్గ%శీ% ఉద్దేశమన్నారు, మార్కెట్ ని అందరి సహకారంతో అభివృద్ధి పదంలో నడిపిస్తామని చెప్పారు,కొహెడ ప్రాంతంలో దాదాపు 2000 కోట్లతో నూతన సమీకృత మార్కెట్ చేపడతామని ప్రకటించిన ముఖ్యమంత్రి



ఎనుముల రేవంత్ రెడ్డి ,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావులకు పాలకవర్గం ధన్యవాదములు తెలియచేస్తూ తీర్మానం చేశారు,

మార్కెట్ పరిధిలోకి వచ్చే రైతు బజార్లను ఎన్టీఆర్ నగర్ మార్కెట్ లను ఎప్పటికప్పుడు తనిఖీ నిర్వహించి సమస్యలు లేకుండా చూస్తామని అన్నారు.రైతుల సలహాలు తీసుకుంటామని మధు సుధాన్ రెడ్డి తెలిపారు,ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం



వ్యవసాయ పండ్ల మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ బాస్కర చారీ,మార్కెట్ డైరక్టర్లు మచ్చేందర్ రెడ్డి.అంజయ్య.మేకం లక్ష్మి.రఘుపతి రెడ్డ,గణేష్ నాయక్ , నరసింహా.నవరాజ్ ,గోవర్దన్ రెడ్డి.వెంకట్ గుప్తా,ఇబ్రహీంలతో పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్ .శ్రీనివాస్ ఇతర అధికారులు హర్షవర్ధన్.రాజ్ కుమార్.విజయ్.మురళి.పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ ముత్యాలమ్మ అమ్మ వారి విగ్రహ ప్రతిష్టాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 11:**
సికింద్రాబాద్ కుమ్మరిగూడ లోని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్,ఈ సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి



ప్రత్యేక పూజలు మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో సికింద్రాబాద్ ఆలయంలో జరిగిన సంఘటన దురదృష్టకరమన్నారు,వెంటనే ప్రభుత్వం స్పందించి స్థానిక శాసన సభ్యుడి విజ్ఞప్తి మేరకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విగ్రహ పునఃప్రతిష్ఠ చేయడం జరిగిందన్నారు, అమ్మవారి ఆశీస్సులు అందజేసే విధంగా వేద పండితులతో



పునఃప్రతిష్ఠ చేసుకొని దేవాదాయ శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఈకార్యక్రమంనిర్వహించుకుంటున్న మన్నారు, ఎక్కడైనా దేవాలయాలు ప్రార్థన మందిరాల పట్ల రాజకీయం మంచిది కాదని మంత్రి ప్రభాకర్ అన్నారు,ముత్యాలమ్మ దేవతకు రెండు చేతులు



జోడించి రాష్ట్రంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లుగా మంత్రి తెలిపారు, దేవాలయాలను కాపాడుకోవాలి విద్రోహం జరిగినపుడు అందరం కలిసి ఎదుర్కోవాలి కానీ రాజకీయాలు తగదన్నారు,

ప్రజల విశ్వాసం కాపాడేలా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని మంత్రి ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు. దేవదాయ శాఖ అదికారులు . భక్తులు పాల్గొన్నారు .

# తాండూరు ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్‌హాస్టల్‌లో 30 మంది స్టూడెంట్లకు అస్వస్థత

## ముఖ్యమంత్రి పదే పదే హెచ్చరించినా ఆగని సంఘటనలు

## ఇంజమూరి రఘునందన్, బాలల హక్కుల సంక్షేమ సంఘం

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 11:**
రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు, గురుకులాల్లో కలుషితమై ఆహారంతో ఆసుపత్రుల పాలుకావటం, మరణాలు సంభవించిన సంఘటనలను సీరియస్ గా తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గత నెల నవంబరు 29 నాడు ఒక ప్రకటన విడుదలచేస్తూ... విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలని, వారికి అందించే ఆహారం విషయంలో ఏమాత్రం ఏమరుపాటుగా ఉండవద్దని స్పష్టం చేశారు. ఏమాత్రం నిర్లక్ష్యం ఉన్నట్లు తేలినా సదరు అధికారులు, సిబ్బందిని ఉద్యోగాల నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. ఐతే ముఖ్యమంత్రి ఇంత సీరియస్ గా హెచ్చరించినప్పటికి కూడా ఇలాంటి సంఘటనలు ఇంకా పునరావృతం అవుతూనే ఉన్నాయని బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ అన్నారు. ఇప్పటికి ముఖ్యమంత్రి స్వయంగా మూడు సార్లు హెచ్చరిస్తూ ప్రకటించారు. అయినా ఈ కలుషితహారా ఘటనలు జరుగుతూనే ఉన్నాయి.



ముఖ్యమంత్రి నవంబర్ 29 నాటి ప్రకటన అనంతరం కూడా డిసెంబర్ 2 నాడు పిఏ పల్లి మండలంలో మోడల్ స్కూల్ లో కలుషితాహార ఘటన జరిగింది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి చెందిన మౌనిక, పూజిత, మల్లీశ్వరి అనే విద్యార్థులకు శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారింది. స్థానిక ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స అందించినా నయం కాకపోవడంతో దేవరకొండ జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గత నాలుగైదు రోజులుగా వండిన అన్నం తిని కడుపు నొప్పి వాంతులు అవుతున్నాయని చెప్పినా స్పెషల్ ఆఫీసర్ పట్టించుకోలేదని విద్యార్థులు ఆవేదనతో చెప్తున్నారు. ఇది ఇట్లా ఉండగా... తాజగా మంగళవారం రోజున (డిసెంబరు 10 న) తాండూరు ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్లో కలుషిత ఆహారం తిని 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే మెరుగైన చికిత్స కోసం



వికరాబాద్ జిల్లా కేంద్రములోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందిస్తున్నారు.

విద్యార్థులకి కల్తీ ఫుడ్ పెడితే జైలుకు పంపిస్తామని సీఎం పదేపదే హెచ్చరిస్తున్నప్పటికి ఇలాంటి కలుషితాహారా ఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నాయి. ప్రభుత్వ అధికారులు సీరియస్ గా పట్టించుకోవడంలేదని సీఎం సొంత జిల్లాల్లోనే పరిస్థితి ఇలా ఉంటే.. మిగితా చోట్ల ఇంకెంత దారుణంగా ఉందో మనం అర్థం చేసుకోవచ్చని బాలల హక్కుల సంక్షేమ సంఘం ప్రతినిధులు అన్నారు.

మరి వీటికి అంతం ఎప్పుడు అని బాలల హక్కుల సంక్షేమ సంఘం ప్రశ్నిస్తుంది. తక్షణమే సిఎం గారే స్వయంగా సమీక్ష చేసి నిర్దిష్ట కార్యాచరణ ప్రకటించాలని కోరుతున్నాము. రాష్ట్ర స్థాయిలో కలెక్టర్ మొదలుకొని మండల స్థాయిలో తహసీల్దార్ వరకు ప్రత్యేక శ్రద్ధతో నిరంతరము తనిఖీలు చేస్తూనే, అందుకు కావలసిన సౌకర్యాలు, నిధుల కేటాయింపులు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాము.

# సంపాదకీయం

## మానవాళిని కబళిస్తున్న కర్బన ఉద్గారాలు..

కర్బన ఉద్గారాలు అనేక రకగాల అనర్ధాలకు హేతువు అవుతున్నాయి. భూతాపం పెరిగిపోవడానికి, వరదలు, తుపానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించడానికి ప్రధాన కారణం వాతావరణంలోకి వెలువడుతున్న ఈ కర్బన ఉద్గారాలే. అడవుల నరికివేత, గనుల తవ్వకం, బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలు, ఉక్కు, సిమెంట్ కర్మాగారాలు, వంటచెరకు వినియోగం..ఇవన్నీ కర్బన ఉద్గారాలు పెరగడానికి కారణమవుతున్నాయి. ఫలితంగా, వాతావరణ సమతుల్యత రోజు రోజుకు మరింతగా దెబ్బతింటోంది. ఈ కర్బన ఉద్గారాల వల్ల భూమి పొడిబారుతోందంటూ వెలువడిన ఓ తాజా అధ్యయనం.. మానవాళికి పొంచి ఉన్న పెనుముప్పును కళ్లకు కడుతోంది. సౌదీ అరేబియాలోని రియాద్‌లో రెండు రోజుల క్రితం ఎడారీకరణ నిరోధానికి తీసుకోవలసిన చర్యలపై జరిగిన ఐక్య రాజ్యసమితి సదస్సు (యుఎన్ సిసిడి) ఓ నివేదిక విడుదల చేసింది. దీని ప్రకారం..గత 30 ఏళ్లలో 77 శాతం భూమి పొడి వాతావరణ పరిస్థితులను ఎదుర్కొందని, భూగోళంపై పొడి నేలల సంఖ్య 43 లక్షల చదరపు కిలోమీటర్లు పెరిగింది. ఇది మొత్తం భూభాగంలో 40 శాతం పైమాటే. కర్బన ఉద్గారాల విడుదలను అరికట్టకపోతే పెద్దయెత్తున భూములు పొడిబారిపోతాయంటూ నివేదిక హెచ్చరించింది. ఆసియా, మధ్య ఆసియా, పశ్చిమ అమెరికా, బ్రెజిల్, యూరప్‌లోని ప్రాంతాలకు ఎడారీకరణ ముప్పు పొంచి ఉందంటూ చేసిన హెచ్చరిక కలవరం కలిగించేదే. కర్బన ఉద్గారాల కారణంగా పొడిబారి, ఎడారీకరణకు గురవుతున్న నేలల్లో నివసించే వారి సంఖ్య ఇప్పటికే 230 కోట్లకు చేరుకుంది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే 2100 నాటికి బాధిత జనాభా సంఖ్య 500 కోట్లకు చేరుకునే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికే దక్షిణ సూడాన్, టాంజానియా దేశాలు పొడిబారిన నేలల వల్ల తలెత్తే దుష్పరిణామాలకు లోనవుతున్నాయి. కరవుకు గురైన ప్రాంతాలలో వర్షం పడితే అక్కడి నేలలు మళ్లీ సారవంతం కావచ్చు. కానీ పొడి వాతావరణం భూములను కబళిస్తే అవి సాధారణ స్థితికి వచ్చే అవకాశం లేదని సదరు సదస్సు హెచ్చరించిన నేపథ్యంలో కర్బన ఉద్గారాల విడుదలకు ప్రపంచ దేశాలు తక్షణమే నడుం బిగించవలసి ఉంది. కర్బన ఉద్గారాలను తగ్గించడం ద్వారా భూతాపాన్ని 1.5 డిగ్రీల సెల్సియస్ కే పరిమితం చేయాలని ప్రపంచ దేశాలు చాలా ఏళ్ల క్రితమే పారిస్ ఒప్పందం ద్వారా ప్రతినబూనాయి. కానీ ఈ లక్ష్యసాధన దిశగా చేస్తున్న కృషి మాత్రం



అంతంతమాత్రంగానే ఉంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే, ఈ శతాబ్దాంతానికి భూతాపం 3.1 డిగ్రీల సెల్సియస్ మేరకు పెరిగే ప్రమాదం గోచరిస్తోంది. కర్బన కాలుష్యం పెచ్చుమీరడానికి ధనిక దేశాలే కారణం. వీటిలో చైనా, అమెరికా, ఇండియా మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇండియా విషయానికొస్తే, శిలాజ ఇంధనాల ద్వారా విద్యుదుత్పత్తి చేస్తున్న కారణంగా 48 శాతం మేరకు కర్బన ఉద్గారాలు వాతావరణంలోకి విడుదలవుతున్నాయి. దీనికి పరిష్కారం సౌర, పవన విద్యుత్ వైపు మొగ్గు చూపడమే. మన దేశం ఈ దిశగా ఇప్పుడిప్పుడే వడివడిగా అడుగులు వేస్తోంది. మరో ఆరేళ్లలో కర్బన ఉద్గారాలను 45 మేరకు తగ్గించుకోవడం, శిలాజేతర ఇంధన వనరుల నుంచి 50 శాతం విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని అందిపుచ్చు కోవడం లక్ష్యంగా నిర్దేశిరచుకుంది. వాతావరణ కాలుష్యం పెచ్చుమీరుతున్న నేపథ్యంలో ప్రభు త్వాలు శాస్త్రవేత్తల సహకారంతో ముందడుగు వేయవలసిన అవసరం ఉంది. పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని అరికట్టేందుకు జీవ ఇంధనాలవైపు దృష్టి సారించడం మన ముందున్న ఓ పరిష్కార మార్గం. ఇంధన వినియోగంలో హైడ్రోజన్ వాటా పెంచడం మరో పరిష్కారం. అలాగే గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి, భూగర్భంలో నిక్షిప్తం చేసేందుకు శాస్త్రవేత్తలు పేర్కొంటున్న 'కార్బన్ కాప్చర్, స్టోరేజీ' పరిజ్ఞానాన్ని కూడా ప్రభుత్వాలు పరిశీలించాలి. ఎడారీకరణతో తలెత్తే అనర్థాలను ఐక్యరాజ్య సమితి సదస్సు స్పష్టంగా చెప్పిన నేపథ్యంలో ప్రపంచ దేశాలు ఇకనైనా కళ్లు తెరవాలి.

## ఇదెక్కడి ధర్మం..ఇదెక్కడి నీతి

మ ఎజెండా అమలుకు అడ్డొచ్చిన ఎవరినీ బీజేపీ, సంఘ్ పరివార్ సులభంగా వదిలిపెట్టదు. అది ఎలా వేటాడి ..వేధిస్తుందో చెప్పటానికి గుజరాత్ మాజీ ఐపిఎస్ అధికారి సంజీవ్ భట్ ఉదంతం పెద్ద ఉదాహరణ. 27 సంవత్సరాల క్రితం పోలీస్ కస్టడీలో ఉన్న నిందితుడిని నేరం ఒప్పుకోవాలని ప్రమాదకర ఆయుధాలతో, కరెంట్ షాక్‌లతో టార్చర్ పెట్టారన్న కేసులో సంజీవ్ భట్‌ను నిర్దోషిగా గుజరాత్‌లోని పోర్‌బందర్ అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు ఇటీవల ప్రకటించింది. ప్రాసిక్యూషన్ సందేహింపజాలని సాక్ష్యాధారాలు చూపలేక పోయిందని, ఒక ప్రభుత్వ అధికారి ప్రాసిక్యూషన్‌కు సరైన అనుమతి తీసుకోలేదని కోర్టు తప్పుబట్టింది. కాగా రెండున్నర దశాబ్దాలకు పైన తనపై నమోదైన అభియోగాలు తప్పుడువని నిరూపించుకోడానికి పోలీస్ అధికారి భట్ పడ్డ వ్యయప్రయాసలు, ఎదుర్కొన్న మానసికవ్యధ మాటల్లో చెప్పలేం. ఇక్కడితోనే న్యాయ పోరాటం ఆగిపోయిందని, భట్ పూర్తిగా బయట పడ్డారనుకోవడానికి వీల్లేదు. ఎంతటి వారినైనా బీజేపీ కేసుల్లో ఎలాఇరికిస్తుందో భట్ కేసు పూర్వాపరాలు పరిశీలిస్తే అర్థమవు తుంది. 1994లో ఆర్‌డిఎక్స్, ఇతర భయంకర అక్రమ ఆయుధాల ల్యాండింగ్‌పై పోలీసులు 22 మందిపై టాడా కేసు పెట్టి అరెస్ట్ చేశారు. అహ్మదాబాద్ సబర్మతి జైలులో ఉన్న నరన్ జాదవ్, ఇతర నిందితులను 1997లో పి.టి. వారెంట్‌పై పోర్ బందర్‌కు విచారణకై తరలించారు. అక్కడ పోలీస్ కస్టడీలో నేరం ఒప్పుకోవాలంటూ ఎస్‌పిగా ఉన్న భట్, కానిస్టేబుల్ వాజుభాయి చౌ తమను టార్చర్ చేశారని నిందితుడు నరన్ జాదవ్



మేజిస్ట్రేట్కు ఫిర్యాదు చేశాడు. విచారణ తరువాత 2013లో భట్, చౌలపై ఎఫ్ఐఆర్ నమోదుకు మేజిస్ట్రేట్ ఆదేశించారు. తీర్పు వచ్చేలోపు కానిస్టేబుల్ చౌ చనిపోయాడు. టాడా కేసులోని నిందితుడి ఫిర్యాదుపై ఇన్నేళ్లు ఒక ఐపిఎస్ అధికారిపై కేసు నడవడం స్థానిక బీజేపీ ప్రభుత్వ ప్రోద్బలం లేకుండా అసంభవం. 61 సంవత్సరాల మాజీ ఐపిఎస్ మరో రెండు కేసుల్లో శిక్ష పడి రాజ్‌కోట్ కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్నారు. ఇవి కూడా బీజేపీ వెనుకుండి బనాయించిన కేసులే. ంజీవ్‌భట్‌పై బీజేపీకి ఎందుకంత కక్షనో అర్థం కావాలంటే కాస్త వెనక్కి వెళ్లాలి. అయోధ్య రామమందిర నిర్మాణం కోసం 1990లో ఎల్‌కె అద్వానీ చేపట్టిన దేశవ్యాప్త రథయాత్రను నిలిపేశాక గుజరాత్‌లో పెద్దఎత్తున మత ఘర్షణలు రేగాయి. జామ్‌జోథ్‌పూర్ బంద్‌లో ఘర్షణలు సృష్టిస్తున్న 150మందిని పోలీస్ అధికారిగా ఉన్న భట్ అదుపులోకి తీసుకున్నారు. వారిని విడిచిపెట్టాక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఒకరు చనిపోయారు. దాన్ని లాకప్ మరణంగా చిత్రీకరించడంతో ఆ కేసులో భట్ జీవిత ఖైదు అనుభవిస్తున్నారు. రాజస్థాన్‌కు చెందిన ఒక లాయర్‌ను 1996లో డ్రగ్స్ కేసులో ఇరికించిన కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్నారు. 2002లో గుజరాత్ మత ఘర్షణల విషయంలో అబద్ధపు సాక్ష్యాలు సృష్టించారన్న కేసులో సామాజిక ఉద్యమకారిణి తీస్తా సెతల్వాద్, నాటి డీజీపీ శ్రీకుమార్‌తో పాటు భట్ కూడా నిందితుడు. అన్నింటికీ మించి 2002లో గోద్రా అనంతర మారణకాండకు అప్పుడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ ప్రమేయం ఉందని భట్ అఫిడవిట్ ఇవ్వగా సిట్ తోసిపుచ్చింది. ఈ కోపంతో భట్‌ను ఏవో సాకులు చెప్పి సర్వీస్ నుంచి 2015లో గుజరాత్ ప్రభుత్వం సస్పెండ్ చేయగా, కేంద్రహోం మంత్రిత్వశాఖ ఏకంగా సర్వీస్ నుంచి తొలగించింది. న్యాయంకోసం భట్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. బీజేపీ, మోడీ తో పెట్టుకుంటే ఇలా ఉంటుందని భట్ జీవితం ద్వారా తెలుస్తుంది. పైశాచికంగా సామూహిక లైంగికదాడికి గురై, కుటుంబాన్ని కోల్పోయిన బిల్కిస్‌బానో కేసులో శిక్ష అనుభవిస్తున్న ముద్దాయిలకు క్షమాభిక్ష పెట్టగలరు. భీమాకొరేగావ్ వంటి కేసుల్లో ఏళ్లకు ఏళ్లు బెయిల్ రాకుండా అడ్డుకోగలరు. తమ దారికి రాని భట్ వంటి అధికారులను వేధించగలరు. ఇదెక్కడి ధర్మం...ఇదెక్కడి నీతి!

# పాలక పార్టీల పాపమే పోర్టు కబ్జాలు..

కొన్ని రోజులుగా కాకినాడ సీ పోర్టు, కాకినాడ సెజ్‌లోని వాటాలను వైసిపి ప్రభుత్వ హయాంలో బలవంతంగా లాక్కోవటం, రేషన్ బియ్యం అక్రమ రవాణా, అదానీ సోలార్ విద్యుత్ ముడుపుల వ్యవహారం రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపుతున్నాయి. పాలక పార్టీలు వివిధ పేర్లు, ఒప్పందాలు, బదిలీలు, సంక్షేమం పేరుతో సంపదను, ప్రజల ఆస్తులను ఎలా కొల్లగొడుతున్నాయో, అధికారాన్ని అడ్డం పెట్టుకుని తమ బినామీలకు, ఆప్తులకు, క్రోనీలకు ఆస్తులను ఎలా కట్టబెడుతున్నాయో, పేదల రేషన్ బియ్యాన్ని సైతం ఎలా బొక్కేస్తున్నాయో ప్రజలకు తేట తెల్లం చేస్తున్నాయి. కాకినాడ సీ పోర్టు, కాకినాడ సెజ్ మాదిరిగానే రాష్ట్రంలోని గంగవరం, కృష్ణపట్నం పోర్టులను అదానీ తన వశం చేసుకున్నారు. అదానీ అక్రమాలపై విచారణ జరుపుతామని రాష్ట్ర ప్రభుత్వం మాట వరుసకు కూడా అనడం లేదు. అదానీ సోలార్ విద్యుత్ ముడుపులపై కూడా నోరు విప్పటం లేదు. ఎందుకని?

కాకినాడ సీ పోర్టు ప్రైవేట్ లిమిటెడ్ (కె.ఎస్.పి.ఎల్)ను, కాకినాడ సెజ్‌లో ఉన్న వాటాలను వైసిపి ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి అండతో వైసిపి ఎంపి విజయసాయి రెడ్డి, వైవి సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి, అరబిందో సంస్థ యజమాని శరత్ చంద్రారెడ్డి భయపెట్టి బలవంతంగా బదలాయింపు చేసుకున్నారని వాటి యజమాని కర్నాటి వెంకటేశ్వర రావు సిబిఐకి ఫిర్యాదు చేశారు. కాకినాడ సీ పోర్టులోని రూ.2500 కోట్ల విలువగల వాటాలకు రూ.494 కోట్లు, కాకినాడ సెజ్‌లో వున్న రూ.1109 కోట్లు విలువ చేసే వాటాలకు కేవలం రూ.12 కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. భయపెట్టి సంతకాలు చేయించుకొని ఆస్తులను బదలాయించుకున్నారని తెలిపారు. ఇప్పుడు ఈ అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించి విచారణ చేపట్టింది. అయితే ఇక్కడ కొన్ని విషయాలను పరిశీలిస్తేనే.. ఈ దోపిడీకి మూలం, బలవంతపు బదలాయింపులు, ఏ పార్టీ ఏమేం చేసింది, ప్రజల సంపదను యథేచ్ఛగా అభివృద్ధి పేర ఎలా కొల్లగొడుతున్నారో అర్థమౌతుంది. కాకినాడ సీ పోర్టును 1997లో రాష్ట్ర ప్రభుత్వం రూ.350 కోట్లతో తన సొంత నిధులతో నిర్మించింది. ఆ తరువాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగానే కేవలం రాష్ట్ర ప్రభుత్వానికి 22 శాతం స్థూల రాబడిలో వాటాకి పరిమితమై ఒప్పందం చేసుకొని కారుచౌకగా 1999లో ఈ పోర్టును కార్నాటి వెంకటేశ్వరరావుకి ధారాదత్తం చేశారు. అప్పుడు ఆయన టిడిపికి చెందిన వ్యక్తిగా ప్రచారం జరిగింది. వాస్తవంగా అవినీతికి, ప్రజల ఆస్తుల లూటీకి ఇక్కడే బీజం పడింది. ఈ పోర్టును ప్రైవేటీకరించటాన్ని నాటి యాంకరేజ్ పోర్టు కార్మికులు తీవ్ర ఉద్యమం చేపట్టారు. ప్రైవేటీకరణ చర్యల వల్ల ఉపాధి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో యాంకరేజ్ పోర్టు నిర్వహిస్తున్న కార్గో హ్యాండ్లింగ్ సరుకులను ప్రైవేట్‌పరం చేసిన కాకినాడ సీ పోర్టులో ఎగుమతి చేయరని ఒప్పందం చేశారు. ఆ సరుకులు మినహా కొత్త కార్గోకి మాత్రమే పరిమితం అవుతుందని హామీ ఇచ్చారు. ఆ తరువాత ఈ హామీని అధికారంలో ఉన్న పార్టీల అండతో ఉల్లంఘించి చివరికి కేవలం బియ్యం ఎగుమతికే యాంకరేజ్ పోర్టును పరిమితం చేసి వేలాది మంది ఉపాధిని దెబ్బతీశారు.

వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత కాకినాడ సీ పోర్టును కర్నాటి వెంకటేశ్వరావు నుండి బలవంతంగా వైసిపి రాజకీయ, పెట్టుబడిదారీ ముఠా గుంజుకుంది. ఇక్కడ మరో విషయాన్ని కూడా అర్థం చేసుకోవాలి. అభివృద్ధి, పారిశ్రామికీకరణ, ఉపాధి పేర కాకినాడ సెజ్‌ను, దీనికి అనుబంధంగా మరో ఎస్ఇజెడ్ పోర్టు నిర్మాణాన్ని తెర మీదకు తీసుకొచ్చారు. ఇందుకు 10,500 ఎకరాల భూములను రైతుల నుండి



బలవంతపు సేకరణకు తెరలేపారు. ప్రజలు ఈ భూ దోపిడిని తీవ్రంగా ప్రతిఘటించారు. 2014 ఎన్నికల్లో సెజ్‌కి భూములు తీసుకోబోమని చంద్రబాబు నాయుడు ప్రజలకు వాగ్దానం చేసినా తీరా గెలిచాక వారి ప్రభుత్వం బలవంతపు భూసేకరణను పాల్పడింది. 2019 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో జగన్ మోహన్ రెడ్డి కూడా చంద్రబాబు మాదిరిగా మాట ఇచ్చి రైతులను మోసం చేశారు. చివరకు జరిగిందేమిటి? కాకినాడ సెజ్ భూమి మొత్తం 10,500 ఎకరాలు కర్నాటి వెంకటేశ్వరావు, జిఎంఆర్‌కి కట్టబెట్టారు. అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు రైతుల భూములను అప్పనంగా పంచేసుకున్నారు. ఆ తరువాత వైసిపి అధికారంలోకి వచ్చాక జిఎంఆర్ 51.26 శాతం వాటాను అరబిందో యాజమాన్యం కొనుగోలు చేసింది. దీంతో కాకినాడ ఎస్ఇజెడ్ పోర్టు కూడా అరబిందో పరమైంది. దీని వెనుక గూడా పెద్ద అవినీతి కథ నడిచినట్లు తెలుస్తోంది.

విశాఖ ఎయిర్ పోర్టును మూసేసి భోగాపురంలో కొత్తగా అంతర్జాతీయ ఎయిర్ పోర్టును పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంలో నిర్మించాలని చంద్రబాబు నాయుడు 2014లో ముందుకు తీసుకొచ్చారు. 5040 ఎకరాల భూసేకరణకు పాల్పడ్డారు. ఆ తరువాత 2700 ఎకరాలకు పరిమితం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ పోర్టు నిర్మాణం అప్పగిస్తే అత్యధిక ఆదాయ షేర్ ఇచ్చేలా ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ) ముందుకొచ్చింది. ఇది కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ. 2017లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పోర్టు టెండర్లలో మొదటి స్థానంలో నిలిచింది. కానీ చంద్రబాబు ఎఎఐ టెండర్‌ను తిరస్కరించడమేగాక రద్దు చేసి ఆ తరువాత 2019లో జి.ఎం.ఆర్ కి కట్టబెట్టారు. దీనిని ఆనాడు వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యతిరేకించి రద్దు చేస్తామని 2019 ఎన్నికల్లో వాగ్దానం చేశారు. గెలిచిన తరువాత చేసిందేంటి?

జి.ఎం.ఆర్ సంస్థకు భోగాపురం ఎయిర్ పోర్ట్‌ను కట్టబెడుతూ 2020 జూన్‌లో ఒప్పందం చేశారు. ఆ తరువాత జిఎంఆర్ సంస్థ కాకినాడ సెజ్‌లో ఉన్న 51 శాతం వాటాను రూ.2610 కోట్లకు అరబిందో సంస్థకు అమ్మేసింది. ఈ సొమ్మును 2021లో రూ.1600 కోట్లు, ఆ తరువాత రెండు లేదా మూడేళ్లలో మిగిలిన సొమ్ము అరబిందో సంస్థ చెల్లిస్తుందని తెలిపారు. ఇదంతా పెద్ద గూడు పుఠాణి.

భోగాపురం ఎయిర్ పోర్ట్, కాకినాడ సెజ్ వాటా క్విడ్ ప్రో కో (నీకు అంత నాకు ఇంత)లా వుంది. ఈ వ్యవహారంపై చంద్రబాబు నాయుడు నోరు విప్పటంలేదు. ఎందుకంటే జి.ఎం.ఆర్ సంస్థ బిజెపి కి, టిడిపి కి అత్యంత సన్నిహితమైనది కాబట్టి. ఇక దేశంలోని ప్రైవేట్ పోర్టుల్లో అదానీ ముంద్రా పోర్టు తరువాత ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న అతి పెద్దవి గంగవరం, కృష్ణపట్నం పోర్టులు. ఈ రెండిటినీ కాకినాడ సీ పోర్టు కంటే దారుణంగా 2021లో అదానీ కబ్జా చేశారు. ఈ అడ్డగోలు దోపిడీపై టిడిపి కూటమి ప్రభుత్వం నోరు మెదపటం లేదు. ఎందుకంటే మోడీతో అదానీకి ఉన్న సాన్నిహిత్యం అనేది బహిరంగ రహస్యం.. టిడిపి కి కూడా అదానీ మంచి మిత్రుడు. అందుకే అదానీ సోలార్ విద్యుత్ ముడుపుల పైనా స్పందించడంలేదనే విమర్శలు ఉన్నాయి.

చివరికి డివిఎస్ రాజుకి పిపిపి కింద 30 ఏళ్ల ప్రాతిపదికన గంగవరం పోర్టును అప్పగించారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం 1000 ఎకరాల భూమి కేటాయించింది. ఆ తరువాత టిడిపి, బిజెపి ఏకమై స్టీల్‌ప్లాంట్‌పై ఒత్తిడి తెచ్చి మరో 2000 ఎకరాలు 2003లో డివిఎస్ రాజుకి కట్టబెట్టారు. ఆ సందర్భంగా కూడా గంగవరం పోర్టులో సొంత బెర్తలను నిర్మించుకుంటామని స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం ప్రతిపాదించినా చంద్రబాబు నాయుడు ససేమిరా అంగీకరించ లేదు. పోర్టుకి భూమి ఇచ్చినందుకు పోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి 10.4 శాతం వాటాగా చంద్రబాబు ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఆ తరువాత డివిఎస్ రాజు తన 89.6 శాతం వాటాలోని 31.5 శాతాన్ని అమెరికా వార్‌బర్గ్ పింకస్ అనే ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థకి అమ్మేశారు. అదానీ సంస్థ మొదట 2021లో అమెరికా ఈక్విటీ సంస్థ వాటాను కొనేసింది. ఆ తరువాత అదానీ (కాకినాడ సీ పోర్ట్ యజమాని కర్నాటి వెంకటేశ్వరావును భయపెట్టినట్లే) కేంద్ర బిజెపి నాయకత్వాన్ని రంగంలోకి దింపి ఆగమేఘాల మీద డివిఎస్ రాజు వాటా 58.1 శాతాన్ని దౌర్జన్యంగా బదలాయింపు చేసుకు న్నారు. 2015 నాటికే గంగవరం పోర్టు విలువ రూ.13 వేల కోట్లుగా లెక్కగట్టారు. కానీ 2021లో కేవలం షేర్ ధరను ఏక పక్షంగా రూ.120గా లెక్క గట్టి రూ.6200 కోట్లకు ఒప్పందం కుదిరినట్లు ప్రకటించారు.

# ఉత్తరాంధ్ర రాజకీయంలో ఉత్కంఠ


యావత్ ఆంధ్రప్రదేశ్‌ల వైసీపీకి ఇది అత్యంత గడ్డుకాలం, అధికారం పోయాక నేతలు తలోదారి అవుతున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఇదే జరుగుతోంది. దాంతో అధినాయకత్వంలో నిస్సత్తువ ఆవరించింది. ఉత్తరాంధ్రలో చూస్తే వైసీపీ మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఉమ్మడి మూడు జిల్లాలూ టీడీపీకి కంచుకోటలు. టీడీపీ పుట్టిన నాటి నుంచి ఆ పార్టీనే అట్టేబెట్టుకుని ఆదరిస్తున్న ప్రాంతాలుగా ముద్రపడ్డాయి. అటువంటి ఉత్తరాంధ్రలో టీడీపీ రాజకీయ జీవితంలో తొలిసారి పరాభవం 2019లో జరిగింది. అదే సమయంలో వైసీపీని అందలం ఎక్కించి జనాలు కూర్చోబెట్టారు. అయితే అంది వచ్చిన అవకాశాన్ని వైసీపీలో నాయకులు సీనియర్లు ఎంతవరకూ సద్వినియోగం చేసుకున్నారు అన్నది పక్కన పెడితే ఈ రోజు భారీ పరాజయం మాత్రం పార్టీని కుంగతీస్తోంది. టీడీపీ మళ్లీ పుంజుకుంది. పటిష్టంగా మారింది. కూటమిలోని జనసేనకు కూడా ఉత్తరాంధ్రలో సామాజిక బలం ఉండడంతో టీడీపీకి అన్నింటా కలసివస్తోంది. ఈ క్రమంలో వైసీపీలో నిస్తేజం నిండా ఆవరించింది. నేతలు ఎక్కడికక్కడ చతికిలపడి పోయారు. రేపటి రోజు గురించి బెంగపడుతూ కాలం గడుపుతున్నారు. వైసీపీలో ఉంటే తమకు తమ వారసులకు మంచి భవిష్యత్తు దక్కుతుందా అన్న సందేహాలలో చాలామంది ఉన్నారు. మళ్లీ ఫ్యాన్ జోరు చేస్తుందా లేదా అన్న అనుమానాలు అణువణువునా నాయకులలోనే ఉండడం గమనార్హం. అనేక దశాబ్దాలుగా రాజకీయాలలో ఉంటూ గెలుపోటములు చవి చూసిన వారు సైతం 2024 ఎన్నికలలో ఓటమిలో మైండ్ సెట్ మార్చుకుంటున్నారా అన్న చర్చ కూడా సాగుతోంది. వైసీపీలో ఉంటే రాజకీయం ముందుకు సాగదు అన్న నిశ్చయానికి వచ్చిన వారు అంతా నిశ్శబ్దం అయ్యారు. అయితే వారు పార్టీలోనే ఉంటున్నారు కానీ చడీ చప్పుడూ అయితే లేదు. వైసీపీలోనే ఉంటూ ఎదురు చూపులు చూస్తున్నారు. వేరే పార్టీలలోకి వెళ్లిపోవడానికి ఉన్న పార్టీ నుంచే రాజకీయం చేసుకుంటున్నారు అన్నది కూడా ప్రచారంలో ఉన్న మాట. దాంతో పార్టీ అధినాయకత్వానికి కూడా ఈ తీరుతెన్నులు అసలు అర్థం కావడంలేదు. పార్టీలో ఉన్నట్లా లేనట్లా అన్నది సైతం బోధపడడంలేదు. పార్టీతో పట్టనట్లుగా ఉంటున్న వారు బయటకు వెళ్తే స్పష్టత వస్తుంది. కానీ అలా చేయడంలేదు, వైసీపీ నేతలుగా ఉంటూనే రాజకీయ రాయబేరాలు చేసుకుంటున్నారని అంటున్నారు. దాంతో వైసీపీలో ఏమి



జరుగుతోంది అన్నది హైకమాండ్‌కు కూడా తోచని స్థితిగా ఉంది. ఉత్తరాంధ్రలో చాలామంది సీనియర్ నేతలు, రాజకీయ ప్రముఖులు కూడా ఇపుడు పార్టీ పట్ల అంత ఆసక్తిని చూపించకపోవడం విచిత్రమైన పరిణామంగానే చూడాలని అంటున్నారు. వీరి విషయంలో ఏమి చేయాలన్నది కూడా అధినాయకత్వానికి తెలియని విషయంగా మారుతోంది. పార్టీలో ఉన్న సీనియర్లను పక్కన పెట్టలేక అలాగని కొనసాగించలేక హైకమాండ్ సతమతమవుతోంది. దాంతో ఇటీవల కాలంలో ఉత్తరాంధ్రలోని పార్టీ నాయకులకు కబురు పంపుతోంది. పార్టీలో ఉంటే పదవులు ఇస్తామని మళ్లీ చురుకుగా పనిచేయాలని కోరుతోంది. అలాంటి అవకాశం ఉన్నవారంతా అధినాయకత్వం ప్రతిపాదనలకు ప్రతిస్పందిస్తారని హైకమాండ్ ఆలోచనగా ఉంది. ఒకవేళ అలా పార్టీ సూచనలను పట్టించుకోకపోతే వేరే ప్రత్యామ్నాయాలను వెతుక్కోవాలని కూడా వైసీపీ హైకమాండ్ సీరియస్‌గానే యోచిస్తోందని అంటున్నారు. ఇదిలా ఉండగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు విషయంలోనూ పార్టీ ఇదే ప్రతిపాదన పెట్టింది. పార్టీ ఇన్‌చార్జి పదవి ఇస్తామని తెలియచేసింది. దానిని తీసుకోవడానికి ఆసక్తి లేకపోతే సమర్థులైన నాయకులను సూచించమని కూడా కోరిందని ప్రచారం సాగుతోంది. దానికి ధర్మాన ప్రసాదరావు నుంచి ఇంకా స్పందన రాలేదని అంటున్నారు. ఇదే తీరున జిల్లాలో చాలామంది నాయకులు ఉన్నారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామ్ ప్రాతినిధ్యం వహించిన ఆముదాలవలసలో కొత్త ఇన్‌చార్జిని వైసీపీ నియమించింది. చింతాడ రవికుమార్‌ను అక్కడ పార్టీ నియమించి బాధ్యతలు చూసుకోమని కోరింది. దాంతో తమ్మినేని పార్టీలో ఉంటారా లేక వేరే ఆలోచనలు చేస్తారా అన్నది కూడా చర్చనీయాంశంగా ఉంది. పాలకొండలో మాజీ ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి రాజకీయాల పట్ల విముఖంగా ఉన్నారని అంటున్నారు. అక్కడ పార్టీ వేరే వారిని చూసుకోవాల్సి ఉంది. విజయనగరం జిల్లాలో చూసుకుంటే మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కూడా అంత చురుకుగా లేరు అన్న వార్తలు వస్తున్నాయి. ఆయన తన రాజకీయ వారసురాలి భవితవ్యం గురించి ఆలోచిస్తున్నారని అంటున్నారు. సాలూరు నుంచి వరసగా నాలుగు సార్లు గెలిచిన మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర కూడా నిరాసక్తతగా ఉన్నారని ప్రచారం సాగుతోంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో చూసుకుంటే ఎలమంచిలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు పెద్దగా సందడి చేయడంలేదు. ఆయన కాంగ్రెస్ టీడీపీ- వైసీపీ ఇలా పార్టీలు మారి వచ్చిన వారే. దాంతో వైసీపీ హైకమాండ్ ఇక్కడ కూడా వేచి చూసే ధోరణిలోనే ఉంది. ఇలా మూడు ఉమ్మడి జిల్లాలలోని 34 అసెంబ్లీ నియోజకవర్గాలలో చాలాచోట్ల సరైన అభ్యర్థులు అయితే లేరు అన్న మాట ఉంది. అలాగని సీనియర్లను కాదంటే పార్టీలో వర్గపోరు మొదలవుతుందని ఆలోచిస్తున్నారు. అందువల్ల సీనియర్లు ఏదైనా నిర్ణయం తీసుకుంటే దానికి అనుగుణంగా పార్టీ కూడా తమదైన నిర్ణయాలు ప్రకటించాలని చూస్తోంది. దీంతో వైసీపీలో అంతటా వేచి చూసే ధోరణి కనిపిస్తోంది.

# అన్నయ్యకు సంక్రాంతి కానుక

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఊహించని ట్విస్ట్ ఇచ్చారు! తన అన్న నాగబాబును కూటమి తరఫున రాజ్యసభ ఎంపీగా హస్తినకు పంపుతారని అందరూ ఊహిస్తూ ఉండగా, ఆయనను ఏపీ కేబినెట్ మంత్రిని చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన జనసేన ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. కె. నాగ బాబును రాష్ట్ర



మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే వెల్లడించారు. ఆయనను మొదట మంత్రివర్గంలోకి తీసుకుని ఆ తర్వాత ఎమ్మెల్సీని చేస్తారా, లేక ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత క్యాబినెట్‌లోకి తీసుకుంటారా అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం రాష్ట్ర మంత్రి వర్గంలో ఒక స్థానం ఖాళీగా ఉంది. దాన్ని నాగబాబుతో భర్తీ చేస్తారు. రాష్ట్రం నుంచి ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలకు అధికార కూటమి అభ్యర్థులు ఖరారయ్యారు. తెదేపా నుంచి బీద మస్తాన్‌రావు, సానా సతీష్‌బాబు, భాజపా నుంచి ఆర్.కృష్ణయ్యలను రాజ్యసభ అభ్యర్థులుగా ఎంపిక చేసినట్టు చంద్రబాబు ప్రకటించారు. ఇక, వారి ఎన్నిక లాంఛనమే. కేవలం ఒక రాజ్యసభ సభ్యుడిని ప్రతిపాదించేందుకు అవసరమైన సంఖ్యలో మాత్రమే ఎమ్మెల్యేలున్న వైకాపా ఈ ఎన్నికలకు దూరంగా ఉంది. వైకాపా నుంచి రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు, మోపిదేవి వెంకటరమణ తమ పదవులకు రాజీనామా చేయడంతో.. ఈ మూడు స్థానాలకు ఇప్పుడు ఎన్నిక జరుగుతోంది. ఆర్.కృష్ణయ్య భాజపాలో, బీద మస్తాన్‌రావు, మోపిదేవి వెంకటరమణ తెదేపాలో చేరారు. వారిలో మళ్లీ ఇద్దరికి రాజ్యసభకు వెళ్లే అవకాశం దక్కింది.

### బీసీ హక్కుల నేత ఆర్.కృష్ణయ్య

తెలంగాణలోని వికారాబాద్ జిల్లాకు చెందిన ఆర్.కృష్ణయ్య ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ బీసీల హక్కుల కోసం పోరాడిన నాయకుడిగా ప్రసిద్ధుడు. ఆయన 1954 సెప్టెంబరు 13న జన్మించారు. 2014లో తెదేపా తరఫున హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి గెలిచారు. ఆ ఎన్నికల్లో తెదేపా ఆయనను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించింది. 2018 వరకు ఆయన ఎమ్మెల్యేగా ఉన్నారు. 2022లో వైకాపా తరఫున రాజ్యసభకు వెళ్లారు. ఈ ఏడాది సెప్టెంబరు 24న పదవికి రాజీనామా చేశారు.

### జడ్పీటీసీ నుంచి రాజ్యసభ వరకు బీద ప్రస్థానం

బీద మస్తాన్‌రావు నెల్లూరు జిల్లాకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త. బీఎమ్మార్‌గా ప్రసిద్ధుడైన ఆయన రొయ్యల వ్యాపారంలో ఉన్నారు. 1958 జులై 2న జన్మించారు. బీసీ వర్గానికి చెందిన ఆయన... మొదట చెన్నైలోని ఒక హోటల్ గ్రూప్‌లో ÷నాన్షియల్ మేనేజర్‌గా పనిచేశారు. అనంతరం రొయ్యల వ్యాపారంలో ప్రవేశించి అంచెలంచెలుగా ఎదిగారు. 2001లో రాజకీయాల్లోకి ప్రవేశించిన ఆయన బోగోలు మండలం నుంచి జడ్పీటీసీ సభ్యుడిగా తెదేపా తరఫున గెలిచారు. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో అల్లూరు నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2009లో కావలి నుంచి తెదేపా తరఫున గెలిచారు. 2019లో నెల్లూరు లోక్‌సభ స్థానం నుంచి తెదేపా అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపా లయ్యారు. ఆ తర్వాత వైకాపాలో చేరి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

### పెద్దల సభకు వెళుతున్న సబ్ ఇంజనీర్ .

రాజ్యసభకు వెళుతున్న సానా సతీష్ బాబు కాకినాడలో దిగువ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. విద్యుత్‌శాఖలో సబ్ ఇంజనీరుగా పనిచేశారు. దాదాపు పదేళ్లపాటు ఉద్యోగం చేశారు. ఆ తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేసి హైదరాబాద్ చేరుకున్నారు. మొదట నిర్మాణ రంగంలో ప్రవేశించిన ఆయన..ఆ తర్వాత పలు కంపెనీలు ప్రారంభించి వ్యాపారవేత్తగా ఎదిగారు. తన పేరు మీద ఒక ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2024 ఎన్నికల్లో తెదేపా తరఫున కాకినాడ లోక్‌సభ టికెట్ ఆశించారు. ఇటీవలే ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.



## హయత్ నగర్ మజీద్ గల్లీలో నిర్మించిన సీసీ రోడ్ పరిశీలించిన కార్పొరేటర్

వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 11:
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాల కు వెళ్ళే దారిలో ఉన్న మజీద్ గల్లీలోని కాలనీవాసులతో కలసి నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను పరిశీలించారు, అలాగే డివిజన్లోని ఉషోదయ కాలనీలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డు ను సైతం పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో చేపట్టవలసిన మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలనుకాలనీవాసులని అడిగి తెలుసుకోన్నారు. అదేవిధంగా కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తమకు సమాచారం అందించాలని కార్పొరేటర్ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరసింహారెడ్డి , ఇతర అధికారులు,మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల శ్రీనివాస్ గుప్తా కుమారుడి వివాహ వేడుకలో మంత్రి పొన్నం

వెలుతురు, ఎల్ బి నగర్, డిసెంబర్ 11:
కాంగ్రెస్ పార్టీ నేత మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా కుమారుడి వివాహానికి హాజరై వధూవరులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రిపొన్నం



ప్రభాకర్ ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు. వైశ్య సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నగా వివాహానికి హాజరైన వారికి ఉప్పల శ్రీనివాస్ గుప్తా కుటుంబ సమేతంగా స్వాగతం పలికారు. ఈ వివాహ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు కొండూరు భాస్కర్ గుప్తా. వెంకటేశ్వర్లు గుప్తా, శ్రీనివాస్గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న జరిగే 2కే రన్ విజయవంతం చేయండి- తారక్ గౌడ్

హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 11:
తెలంగాణ విద్యా సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 21న నెక్లెస్ రోడ్‌లో డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ పేరుతో నిర్వహించనున్న 2కే రన్, మానవహారం కార్యక్రమాల పోస్టర్ ను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ



విద్యాసమితి రాష్ట్ర అధ్యక్షుడు తారక్ గౌడ్ మాట్లాడుతూ యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బాగా చదువుకోవాలన్నారు. చెడు వ్యసనాలకు లోనై నిండు జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. నెక్లెస్ రోడ్ వద్ద నిర్వహించే 2కే రన్ కు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు పాల్గొననున్నారు అని తెలిపారు. 2కే రన్ లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమములో మామిడి అశోక్, రాజు, మారుతీ, దినేష్, శరత్, రాము గౌడ్, సతీష్ ఇతరులు పాల్గొన్నారు.

## గండిపేట్ బాలాజీ దేవాలయంకు వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్

వెలుతురు, రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 11:
రంగారెడ్డి జిల్లాలోని గండి పేట్ చిలుకూరి బాలాజీ దేవాలయం లో ప్రధాన అర్చకుడు రంగరాజన్ ఆధ్వర్యంలో అర్చకులు 18 గంటల పాటు నిర్విరామంగా భగవద్గీత శ్లోకాలను ఉపదేశించారు, ఈ కార్యక్రమం ద్వారా వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం కల్పించారు, ఫలితంగా లయన్ డాక్టర్ విజయ రంగా చేతుల మీదుగా రికార్డ్ ప్రశంశ ప్రత్రాన్ని రంగరాజన్ అందుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన




అర్చకుడు రంగరాజన్ మాట్లాడుతూ బాలాజీ దేవాలయం వరల్డ్ రికార్డ్ ను సాధించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కాగా బాలాజీ దేవాలయంకు రికార్డ్ రావడం పట్ల భక్తులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

# జలాల్‌పూర్ కారు ప్రమాద మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎంపీ ఈటల రాజేందర్

వెలుతురు, ఎల్ బి నగర్, డిసెంబర్ 11:
యాదాద్రి భువనగిరి జిల్లాలోని భూదాన్ పోచంపల్లి మండలం జలాల్ పూర్ గ్రామ శివారులోని చెరువు లోకి కారు అదుపు తప్పి దూసుకువెళ్ళిన కారు ప్రమాదంలోకి ఐదుగురు యువకులు అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన తెలిసిందే. అయితే బుధ వారం నాడు మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మృతుల కుటుంబాలను ఎల్ బి నగర్ లో పరామర్శించారు.
డిసెంబర్ ఏడో తేదీన పోచంపల్లి వెళ్తుండగా కారు అదుపుతప్పి పక్కనే ఉన్న చెరువులోకి దూసుకెళ్లి కారులో ఉన్న ఆరు మందిలో ఐదుగురు హర్ష, వంశీ, విఘ్నేష్, వినయ్, అక్షయ్ లు అక్కడికక్కడే మరణించారు. కారు అద్దం పగలగొట్టుకొని బయటపడిన మణికంఠ మిగిలిన ఐదుగురు అక్కడికి అక్కడే జల సమాధి అయ్యారు. ఎంపీ ఈటల రాజేందర్
మరణించిన వారికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన%శీ%తరం కారు ప్రమాద ఘటనపై ఈటల మృతుల కుటుంబాలనుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు పవన్, ధీరజ్ రెడ్డి, ఎల్బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్ తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి, డిసెంబర్ 11 వెలుతురు:
డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆదేశించారు. ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని ఉష ముళ్ళపూడి రోడ్డు లోని ఇండియన్ బ్యాంక్ నుండి ఎల్లమ్మ చెరువు అలుగు వరకు రూ. 2 కోట్ల రూపాయల అంచనావ్యయంతో చేపడుతున్న వరద నీటి కాల్వ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన వరద నీటి



కాల్వ, సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణం పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, అవసరమగు చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతలలోని నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా సన్నద్ధం కావాలని అన్నారు. ప్రత్యేక శ్రద్ధ పెట్టి ముంపుకు గురికాకండా ముందస్తుగా తగు చర్యలు తీసుకోని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శివరాజ్ గౌడ్, గుడ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, రాజు గౌడ్, ఏ .ఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాంట్రాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి భావాలను పెంపొందించుకోవాలి...

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి డిసెంబర్ 11 వెలుతురు:
ప్రతి ఒక్కరు భక్తి భావాలను అలవర్చుకోవాలని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాగ్‌అమీర్ లోని దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు యాదవుల కుల దైవం శ్రీ చౌడేశ్వరి మాత (మహా దేవి) విగ్రహ ప్రతీష్టా మహెూత్సవానికి బుధవారం ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆపదల నుండి ఆదుకునే మాహాదేవి అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో విరాజిల్లాలని అన్నారు. ఆధ్యాత్మిక భావాలు, దైవ చింతన సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, సోషల్ మీడియా కన్వీనర్ శేఖర్ గజానంద్, ఆలయ కమిటీ సభ్యులు, యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.








# సినీ నటుడు మోహన్ బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలి..

## మేడ్చల్ జిల్లా టియూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షులు గడ్డమీది బాలరాజు

కూకట్ పల్లి డిసెంబర్ 11 వెలుతురు:
మీడియా స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ మీడియా ప్రతినిధులపై దాడికి పాల్పడిన సినీ నటుడు మోహన్ బాబు పై కఠినమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా టియూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అన్నారు. కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సినీ నటుడు మోహన్ బాబు మీడియాపై చేసిన దాడిని ఖండిస్తూ విలేకరులు కె.పి.హెచ్.బి ఒకటో రోడ్డు లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షులు బాలరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మీడియా స్వేచ్ఛకు భంగం కలిగే విధంగా సినీ నటుడు మోహన్ బాబు వ్యవహరించాడని అన్నారు. జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబుని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆయనపై అత్యా యత్నం కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. మీడియాపై తరచుగా జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. మీడియాపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించే విధంగా చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.
అనంతరం నిరసన కార్యక్రమంలో భాగంగా కే.పి.హెచ్.బి సర్కిల్ ఇన్స్పెక్టర్ వేంకటేశ్వరరావుకి పిర్యాదు చేసారు. విలేకర్ల పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎమ్మే కరీమ్, ప్రధాన కార్యదర్శి రంజిత్ ఎడ్ల ,జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యా రెడ్డి, లక్ష్మణ్, హరిబాబు, శశిధర్ పంతులు, శ్రీధర్, హరి, క్రాంతి కుమార్, విష్ణు, సతీష్ నాయుడు, ప్రవీణ్, ఆనంద్ రావు,చంద్రకాంత్, శ్రావణ్, పవన్ , మారుతి, హరి కృష్ణ,సముద్రాల కిరణ్, రాము, ధనుంజయ్ చారి, సత్యా, షబ్బీర్ అలీ, నాగరాజు,రెహమాన్, బలరాం, కుత్బుల్లా పూర్ కార్యదర్శి సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలి...

- కార్పొరేటర్ రోజా దేవి రంగారావు

కూకట్‌పల్లి, డిసెంబర్ 11 వెలుతురు: చౌడేశ్వరి మాత అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ బాగ్ అమీర్ లోని అంకుర హాస్పిటల్ సమీపంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు చౌడేశ్వరి మాత విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొని భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# హక్కులపై అవగాహన పెంచుకోవాలి

## నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ రహీమ్

**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 11 :** సంగారెడ్డి జిల్లా :- మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం మనూరు మండల పరిధిలోని బోరంచ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం, రాష్ట్ర వైస్ చైర్మన్ వై పండరి పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. అనంతరము నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రహీమ్ మాట్లాడుతూ

ప్రతి ఒక్కరూ మానవ హక్కులను తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. చదువుతోపాటు, సమాజం లో ప్రతి మనిషికి హక్కుల పైన కూడా అవగాహన అవసరం ఉందనీ అందరూ మానవ హక్కులు తెలుసుకొని హక్కుల పరిరక్షణ కోసం పాటు



పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు క్రిష్ణ, జిల్లా కార్యదర్శి మొహమ్మద్ గౌస్ చిస్తీ,డివిజన్ అధ్యక్షుడు నర్సింలు, నాగల్ గిద్ద మండల అధ్యక్షుడు వినోద్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ ప్రధానోపాధ్యాయుడు మహేష్ కుమార్, పోలీస్ సిబ్బంది పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ ఖేడ్ శాఖ

**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 11 :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ శాఖ ఆధ్వర్యంలో 43వ రాష్ట్ర మహాసభల పోస్టర్ స్థానిక గవర్నమెంట్ కళాశాలలో ఆవిష్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ ఏబీవీపీ ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ అన్నారు. వ్యక్తి నిర్మాణం ద్వారానే జాతీయ పునర్నిర్మాణం సాధ్యం అనే ఉద్దేశ్యంతో పనిచేస్తున్న విద్యార్థి సంఘం ఎబివిపి అన్నారు. ఎబివిపి దేశ భక్తులను తయారు చేసే కర్మాగారం అన్నారు. వివేకానందుని స్ఫూర్తితో, అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తున్న ఏకైక స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఎబివిపి అని అన్నారు. విద్యార్థి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనునిత్యం పనిచేస్తూ, దేశ వ్యతిరేక శక్తులను విద్యాప్రాంగణాల నుండి తరిమికొట్టడమే లక్ష్యంగా విద్యార్థి పరిషత్ పనిచేస్తున్నదని, ఇప్పటివరకు ఎన్నో విద్యార్థి, సామాజిక ఉద్యమాలను నిర్మించి విజయ తీరాలకు చేర్చిందన్నారు. విద్యార్థి మిత్రులందరూ సిద్దిపేటలో డిసెంబర్




23,24,25 తేదీలలో జరగబోతున్న 43 వ రాష్ట్ర మహాసభలలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు విజయ్, అభిలాష్, రామ్, విఘ్నేష్, సునీల్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# అభివృద్ధి-సంక్షేమం మాకు రెండు ముఖ్యమే

## - మేయర్ తోటకూర అజయ్ యాదవ్



**మేడిపల్లి, వెలుతురు:** అభివృద్ధి, సంక్షేమం రెండు తమకు సమ ప్రాధాన్యతలని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు.

బుధవారం స్థానిక కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్‌లో రూ.135.50 లక్షలతో, 15వ డివిజన్‌లో రూ.48 లక్షల నిధులతో అభివృద్ధి పనులను చేపట్టారు.. ఈ మేరకు డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్‌లతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని అన్నారు.. కార్పొరేషన్ లో మిగిలిన ఉన్న పెండింగ్ పనులను గూడ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు.. రాష్ట్రంలో ప్రతీ జిల్లాను, ప్రతీ మండలాన్ని, ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం అడుగులేస్తుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, కమీషనర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..



# రెండవరోజు కొనసాగిన సీఎం కప్ క్రీడా పోటీలు

**కొల్చారం, వెలుతురు న్యూస్ డిసెంబర్ 11:** సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా మండల కేంద్రమైన కొల్చారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండవ రోజు కోకో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మహిళల విభాగంలో రంగంపేట ఉన్నత పాఠశాల జట్టు మొదటి స్థానం సాధించగా హంసాన్పల్లి జట్టు రెండవ స్థానంలో నిలిచింది. బాలుర విభాగంలో కొల్చారం జట్టు మొదటి స్థానంలో



నిలువగా, కిష్టాపూర్ జట్టు రెండవ స్థానం సాధించింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణవేణి, ఎంఈఓ సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, పీఈటీలు ప్రతాప్ సింగ్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెస్ట్ రూమ్ నిర్వాహకులకు ఎస్సై సూచనలు

**కొల్చారం, వెలుతురు న్యూస్ డిసెంబర్ 11:** మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామ శివారు ప్రాంతంలో రెస్ట్ రూమ్ లు నిర్వహిస్తున్న యజమానులతో ఎడపాయల ప్రాంగణంలోని ఒక రెస్ట్ రూమ్ లో కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రెస్ట్ రూమ్ నిర్వాహకులు ప్రతిరోజు వచ్చే సందర్శకుల ఆధారాలతో కూడిన వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఏ రోజుకు ఆ రోజు సందర్శకుల వివరాలను



పోలీసులకు తెలియపరచాలన్నారు. రూమ్లు నిర్వహణ ఎలా ఉండాలో వివరించారు. రెస్ట్ రూమ్లలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ చైర్మన్ వై.నరోత్తం

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 11:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్ కల్ మండలం గంగ్వార్ గ్రామంలో బుధవారం రోజు జరిగిన నడిమిదొడ్డి చంద్రప్ప నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో టిఎస్ఎస్ సిసిడిసి మాజీ చేర్మెన్ వై.నరోత్తం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు యం.జైపాల్, బాల్ రాజ్, అశోక్, చెంగల్ జైపాల్, సలోమన్, నర్శింలు, పాస్టర్ లు వినయ్ కుమార్, మోజెస్, భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.







# వివాహా వేడుకల్లో పాల్గొన్న మాజీ చెర్మన్ వై.నరోత్తం...

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 11:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఉత్తమ్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన బోల్గర్ సంగప్ప ముదిరాజ్ మనవరాలు వివాహా వేడుకల్లో టిఎస్ఎస్ సిసిడిసి మాజీ చేర్మెన్ వై.నరోత్తం పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వివాహా వేడుకల్లో వారితోపాటు మాజీ ఎంపిటీసీ లు మాణయ్య గౌడ్, రాజు, మాజీ ఉపసర్పంచ్ బాల్ రాజ్, యం.జైపాల్, శ్రీనివాస్, చెంగల్ జైపాల్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై దాడికి నిరసనగా ఖేడ్ జర్నలిస్టుల నిరసన ర్యాలీ

**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 11 :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం సినీ నటుడు మోహన్ బాబు మీడియాపై దాడి చేసిన సంఘటన పూర్తిగా ఖండిస్తూ నారాయణ ఖేడ్ పట్టణంలోని జర్నలిస్టులు బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక గెస్ట్ హౌస్ నుండి జర్నలిస్టులు రాజీవ్ గాంధీ చౌక్ నుండి బసవేశ్వర చౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం



రాజీవ్‌గాంధీ చౌక్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ మీడియాపై దాడి చేయడం హేయమైనా చర్యని, ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ జర్నలిస్టు సంఘాల నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ జిల్లా వెలుతురు డిసెంబర్ 11:** ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్ నల్లగొండ అనుముల మండలం మదారిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెలాఖరు లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నిరంజన్, గ్రామస్తులు పాల్గొన్నారు.





# ఘనంగా రాష్ట్ర సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## భారీగా తరలి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 11:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లోని లైఫ్ స్టైల్ కాంప్లెక్స్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. గజ మాలలు, కిరీట ధారణలు శాలువాలతో సత్కరించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కడి నుంచి మండల పరిషత్ కార్యాలయం వద్ద గల ( సెట్విన్ భవనం)కు నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య భారీ ర్యాలీగా వెళ్లి సెట్విన్ కార్యాలయం వద్దజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తన జన్మదిన సందర్భంగా ఆదరాభిమానా లతో తన పుట్టినరోజు వేడుకలకు హాజరైన ప్రతి ఒక్క నాయకునికి కార్యకర్తలకు అభిమానులకు సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సెట్విన్ చైర్మన్ జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం.ఉజ్వల్‌రెడ్డి, సి డి సి చైర్మన్ మొహమ్మద్ అబ్దుల్ ముబీన్, మాజీ మున్సిపల్ చైర్మన్, నియోజకవర్గ ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ యం.పి.పిలు, మాజీ సర్పంచ్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మంగంపేట్‌లో ఘనంగా శ్రీశ్రీశ్రీ శంభోమహాదేవ ఆలయ ప్రతిష్టాపన మహోత్సవం

## దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్

**జిన్నారం వెలుతురు డిసెంబర్ 11:** జిన్నారం మండలం మంగంపేట్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ శంభోమహేశ్వర, ధ్వజ స్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలు ఘనంగా సాగాయి. సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ఈ ఉత్సవానికి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సుధా గారిని వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేసిన అనంతరం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.





## ఘనంగా సూర్యాపేట సమైఖ్య క్రిస్మస్

### సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము!

**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 11:** స్థానిక మన్నా చర్చ్ బిషప్ డా సాల్మాన్ రాజు నివాసం లో సూర్యాపేట పాస్టర్స్ పెలోషిఫ్ గౌరవ సలహాదారులు బిషప్ సాల్మన్ రాజు ఆధ్వర్యంలో సూర్యాపేట సమైఖ్య క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసి స్విట్స్ పంపిణీ చేసారు . అనంతరం బిషప్ సాల్మాన్ రాజు సూర్యాపేట పట్టణ నియోజకవర్గ ప్రముఖ దైవజనులందరికి పూల బొకే, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రెవ. డా. యం. ప్రభుదాసు (బాప్టిస్ట్ చర్చ్ సూర్యాపేట )మాట్లాడుతూ సమస్థలు, సంఘ, పెలోషిఫ్ ల బేధములు లేకుండా సమిష్టి తో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా క్రీస్తూ ప్రేమను చాటలని, సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు! ఎంత మనోహరము!అనీ అన్నారు. ఈ కార్యక్రమం లో రెవ. డా శాంసంగ్ మామిడి,రెవ. డా జాన్ మార్కు,రెవ. బి. జవహర్ పాల్,బిషప్ దుర్గం ప్రభాకర్,బ్రదర్ యం. ప్రభుదాస్,రెవ. ఇంజమూరి గాబ్రియేల్, రెవ. మిట్టగడుపుల హొజర్య, బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు,రెవ. జి. బాలాజీ నాయక్,రెవ. జి. బాబురావు, రెవ. డా. ధరవత్ లాకు నాయక్, రెవ. డా పంది మార్కు, పాస్టర్ యం రూబెన్ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్ట్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### నారాయణపురం మండల ప్రెస్ క్లబ్

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు డిసెంబర్11:**
సినీ నటుడు మోహన్ బాబు తన కుటుంబ కలహాల వ్యవహారంలో భాగంగా మీడియా కవరేజ్‌కి వెళ్లిన టీవీ 9 జర్నలిస్ట్‌పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నారాయణపురం మండల ప్రెస్ క్లబ్ కమిటీ తెలిపారు. సంస్థాన్ నారాయణ పూర్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జర్నలిజంలో ఇది ఒక చీకటిరోజు అని



అభివర్ణించారు. ఇకముందు జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగకుండా ప్రభుత్వం నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేవనపల్లి బుగ్గ రాములు,సింగం కృష్ణ,సోమనబోయిన కృష్ణ కుమార్,చిలువేరు జంగయ్య,చిలుకూరి శ్రీనివాస్,గజం శ్రవణ్,మహ్మద్ కైసర్,దువ్వ నవీన్, తదితరులు పత్రిక విలేకరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణి చేసిన పుట్టపాక కాంగ్రెస్ పార్టీ గ్రామా శాఖ

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు డిసెంబర్ 11:**
సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో మునుగోడు నియోజికవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీ.ఏం.ఆర్.ఎఫ్ చెక్కును 60000/- రూపాయలు పుట్టపాక గ్రామానికి చెందిన బండమీది దేవేందర్ కు



పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గజం సత్యనారాయణ,జిల్లా కార్యదర్శి నోముల మాధవరెడ్డి,జల్లా మార్కండేయ, పిట్ట కృష్ణ,దేప ప్రవీణ్ రెడ్డి, గజం సత్యనారాయణ, గజం నర్సింహా, కానుగుల యాదయ్య, దేప ప్రతాపరెడ్డి, సామల రాములు, పెంబళ్ల క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి - టియుటిఎఫ్

### సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి: టీయూటీఎఫ్

**సూర్యాపేట వెలుతురు డిసెంబర్ 11:**
తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లో జరిగిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెలో ఆత్మయ అతిధులుగా టీయుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాటిమీది రఘు నందన్ రెడ్డి మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామెర శ్రీనివాస్ మరియు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కస్తూరి ప్రసాద్ జిల్లా గౌరవాధ్యక్షులు కటకం నరసింహస్వామి, జిల్లా కార్యదర్శి శివరాత్రి వెంకన్న పాల్గొని సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలియజేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను ఉద్దేశించి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామర శ్రీనివాస్ మాట్లాడుతూ తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగులను టైం స్కేలుతో రెగ్యులరైజ్ చేయాలని వారి న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. టీయూటీఎఫ్ రాష్ట్ర






ప్రధాన కార్యదర్శి పాటిమీది రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజేషన్ అయ్యేంత వరకు టీయూటీఎఫ్ తరపున నిరంతరమైన పోరాటం చేస్తామని తెలియజేసారు. సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కస్తూరి కిషన్ ప్రసాద్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు ప్రభుత్వము ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎంతో కాలంగా ఈ ఉద్యోగులు ఎన్నో రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని మానవతా దృక్పథంతో వారి డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉద్యమకారులకై పాదయాత్ర చేసిన నాపై నిందారోపణలు తగదు

### పాదయాత్రను అడుగడుగున అడ్డుకున్న వారే నాపై ఆరోపణలు చేస్తున్నరు

### నాపై చేసే ఆరోపణలను ఆధారాలతో నిరూపించాలి : సామ అంజిరెడ్డి

**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 11:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండి పోరాటం చేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమానికై, వారి సమస్యల పరిష్కారానికి తాను పాదయాత్ర చేపడితే అడుగడుగునా అడ్డుకునే ప్రయత్నం చేసిన వారే నాపై లేని పోని ఆరోపణలు చేస్తున్నారని నాపై చేసిన ఆరోపణలు ఆదారాలతో సహా నిరూపించాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు సామ అంజిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను పాదయాత్ర పేరుతో విరాళాలు వసూలు చేసి దుర్వినియోగం చేశాననడంలో వాస్తవం లేదన్నారు. తాను తన కుటుంబానికి



దూరమై ఉద్యమకారుల గుర్తింపు కోసం ప్రభుత్వం ఇస్తానన్న 250 గజాల ఇంటి స్థలం కోసం మన హక్కుల కోసం తెలంగాణ కోసం చేసిన పోరాటం వృధాగా పోనివ్వకూడదని అప్పులు చేసి తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం, ప్రజా ప్రతినిదుల దృష్టికి తీసుకెళ్ళాలని తోటి ఉద్యమకారులకు గుర్తింపు రావాలనే సంకల్పంతో పాదయాత్ర చేశానన్నారు.

తన పాదయాత్రను కొందరు అడుగడుగునా అడ్డుకునే ప్రయత్నం చేశారని అయినప్పటికి విజయవంతంగా పూర్తి చేసుకోవడానికి ఓర్వ లేక నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం తాను స్థాపించినదని నన్ను కాదని కమిటీలు వేయడం ఏమిటని ప్రశ్నించారు. కొందరు ఉద్యమకారులు పని కట్టుకొని తనపై బురదచల్లె ప్రయత్నాలు మానుకోవాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. తనపై చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని పక్క ఆధారాలతో మీడియా ముందుకు రావాలని ఏదైతే ఉద్యమకారుల కోసం నేను అప్పు చేశానో అప్పు మొత్తం ఆరోపించిన వారు కట్టాలన్నారు. తన ప్రాణం ఉన్నంత వరకు కలసి వచ్చే ఉద్యమకారులతో కలసి సమస్యల పరిష్కారానికై ముందుకు సాగుతానన్నారు.

## గ్రామీణ నేపథ్యంలో పల్లె నా పల్లె పాట చిత్రీకరణ అభినందనీయం

### పేటలో సందడి చేసిన సినీతార అయేషా పాటిల్

### పల్లె నా పల్లె పాట ఆవిష్కరించిన సినీ తార ఆయేషా పాటిల్, 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్

**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 11:** గ్రామీణ ప్రాంత స్థితిగతులను అక్కడి వాతావరణాన్ని చక్కగా పాట రూపంలో పల్లె నా పల్లె పాట చిత్రీకరించి ఆవిష్కరించడం అభినందనీయమని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. కలియుగంలో పట్నం, హరిహర వీరమల్లు చిత్రాల ఫేమ్ సినీనటి ఆయేషా పాటిల్ తో కలసి పల్లె నా పల్లె పాట ను బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. పల్లె నా పల్లె పాట చాలా బాగుందని పాటలో చిన్నారుల నటన అద్భుతంగా ఆకట్టుకుందన్నారు. పాటకు సంబంధించిన లిరిక్స్ తో పాటు మ్యూజిక్ డైరెక్షన్ అంత చక్కగా కుదిరిందని పల్లె వాతావరణం లో ఆ స్నేహాన్ని ఆనాటి స్థితిగతులను వివరిస్తూ చక్కగా పాత చిత్రీకరించారని కొనియాడారు. పల్లె నా పల్లె పాటను ప్రతి ఒక్కరు వీక్షించాలని కోరారు. అనంతరం సినీ తార ఆయేషా పాటిల్ చిన్నారులు ప్రజలతో కలసి సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. తాను గతంలో చేసిన చిత్రాలు ప్రస్తుతం చేయబోతున్న చిత్రాల విశేషాలను




అభిమానులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్, పాట డైరెక్టర్ జెర్రిపోతుల రవి, నటీనటులు సుమలత, సుమశ్రీ, స్వప్నశ్రీ, ఎడిటింగ్ రామ్ రెడ్డి, గానం ఇమ్మడి అశోక్, మ్యూజిక్ బొబ్బిలి సురేష్, రమేష్, బెజగం ఫని, బజ్జూరి శ్రీనివాస్, వీరభద్రం, కుక్కదపు బిక్షం, కళ్యాణ్, సందీప్, ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### - జిల్లా అధ్యక్షుడు రాంపంగు వెంకటేశ్వర్లు

**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 11:**
సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగులందరినీ వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పాఠశాల విద్యాశాఖ నందు విలీనం చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు రాంపంగు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం, కేజీబీవీ ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలని కోరారు సమగ్ర శిక్ష ఉద్యోగులకు పదవీ విరమణ చేస్తున్న వారికి, చేసినవారికి రిటైర్మెంట్ బెనిఫిట్ కింద 25 లక్షలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పార్ట్ టైం ఉద్యోగుల అందరిని ఫుల్ టైం ఉద్యోగులుగా గుర్తించి వారికి 12 నెలల వేతనం అందించాలన్నారు. ప్రస్తుతం సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉన్న ఎంగేజ్ విధానాన్ని తొలగించాలన్నారు. సమగ్ర శిక్షఉద్యోగులు విధుల నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణిస్తే 20 లక్షల రూపాయల ప్రమాద బీమా ఇవ్వాలని పాటు ఇవ్వడంతో పాటు




మరణించ వ్యక్తి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. గత 20 సంవత్సరాలుగా చాలిచాలని ఉద్యోగ వేతనంతో జీవిస్తున్నామని, జిల్లాలోని 784 మంది నానా కష్టాలు పడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, కోశాధికారి లక్ష్మీనారాయణ, సయ్యద్, రాంబాబు, శ్రీనివాస్, విజయ కుమారి, హరిత, సరస్వతి,సూర్య పెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంకిరెడ్డి గూడెం బిజెపి నూతన బూత్ కమిటి

**చౌటుప్పల్ మండలం వెలుతురు డిసెంబర్ 11:**
చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షులు పాలెం వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బూత్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్ విచ్చేసి వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జాతీయ నాకత్వం పిలుపు మేరకు నూతన బూత్ కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుంది. కార్యకర్తల బలాన్ని నమ్మి ముందుకు సాగుతున్న పార్టీ బీజేపీ అని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్.డి.ఏ ప్రభుత్వం పనితీరును ప్రజల ముందు ఉంచాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తకు



ఉన్నది అని అన్నారు. అనంతరం అంకిరెడ్డి గూడెం బూత్ నెం 28 నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా బత్తుల మహేష్ గౌడ్,కార్యదర్శి ఓర్సు రాజు ,లాబర్ధి ప్రముఖ్ కాకులారం మల్లారెడ్డి,మన్ కీ బాత్ ప్రముఖ్ పర్నే స్వప్న,వాట్సాప్ గ్రూప్ ప్రముఖ్ బదుగు హరినాథ్, బి.ఎల్.ఏ -2 బుషిగంపల వెంకటేష్ గౌడ్ , సభ్యులుగా రాపోలు సాయిలు ,దండుగల యాదయ్య, సప్పిడి తిరుమల్ రెడ్డి, వలందాసు లావణ్య, గుండు మల్లప్ప,ముద్దం వంశీ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చినుకుని మల్లేశం, మండల ఉపాధ్యక్షులు పర్నె శ్రీను రెడ్డి బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ రక్షణలో విద్యార్థినిలు ముందుకు రావాలి

### - డా.పెండెం కృష్ణ కుమార్

**దేవరకొండ వెలుతురు డిసెంబర్ 11:**
ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నాలుగు సార్లు పొందిన విభిన్న పాత్రాభినయ కళాకారులు, సమాజ సేవకులు, రచయిత, పర్యవరణ వేత్త డా,, పెండెం కృష్ణ కుమార్ నల్గొండ జిల్లా దేవరకొండ లోని



తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ లో అనేక దేశ నాయకుల, శాస్త్రవేత్తల చిత్రపటాలు, మెడికల్ కిట్టు, వాటర్ క్యాన్, వరల్డ్,ఇండియా ,తెలంగాణ, మ్యాప్స్ ,గోడ గడియారం, మరియు క్లాత్ బాగ్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డా,, పెండెం కృష్ణ కుమార్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెమినార్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థినిలకు పర్యావరణంపై సెమినార్లో వివరించడం జరిగింది.

ఇందులో ముఖ్యంగా ప్లాస్టిక్ కవర్లు వాడడం వల్ల జరిగే నష్టాలు వివరించి మరియు మొక్కలు నాటుట వాటిని సంరక్షించుట, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుట నీటిని పొదుపుకోవట వంటి కార్యక్రమాలపై సెమినార్లో వివరించడం జరిగింది.

ప్రిన్సిపాల్ ఎన్. శ్వేతా, వైస్ ప్రిన్సిపాల్ దుస్స స్వాతి మాట్లాడుతూ దాత పెండెం కృష్ణ కుమార్ కాలేజీలో విద్యార్థినిల దేశభక్తిని పెంపొందించడానికి 24 రకాల స్వాతంత్ర సమర యోధులు, దేశ నాయకుల చిత్ర పటాలను, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి శాస్త్రవేత్తల చిత్ర పటాలను, పర్యావరణ పరిరక్షణ అలవర్చడానికి క్లాత్ బ్యాగులను అందించడం జరిగింది. ప్రస్తుత భారత దేశ రాష్ట్రపతి గౌరవనీయులు శ్రీమతి ద్రౌపది ముర్ము ప్రశంసలు పొందిన వ్యక్తి కాలేజీ సెమినార్ లో ముఖ్య అతిథిగా పాల్గొనడము ఎంతో స్ఫూర్తిని నింపిందని, విద్యార్థినిల భవిష్యత్తుకు ఒక మార్గదర్శకంగా నిలుస్తుందని ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు



వారి కృషి ఎంతో ప్రశంసదాయకమని, మెడికల్ రంగంలో వారు అందిస్తున్న సేవలు, అన్నదానాలు పేదలకు ఆపన హస్తంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృంఫం పాల్గొన్నారు.



## గీతా జయంతి సందర్భంగా సామాజిక ఉద్యమకారుడు లింగంగౌడ్‌ను గీతా పురస్కారంతో సత్కరించిన వనపర్తి అడిషనల్ ఎస్పీ తేజావత్ రాందాస్ నాయక్

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 11:**
హిందువులకు అత్యంత పవిత్రదినమైన గీతా జయంతి సందర్భంగా సామాజిక ఉద్యమకారుడు గత రెండు దశాబ్దాలుగా బీసీల హక్కుల కోసం పాటుపడుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ను హైదరబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభలో వనపర్తి అడిషనల్ ఎస్పీ తేజావత్ రాందాస్ నాయక్ గీతా పురస్కారంతో సత్కరించారు.ఉన్నత విద్యను అభ్యసించిన లింగంగౌడ్ నిరంతరం బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం పనిచేయడం అభినందించ దగ్గ విషయమని అడిషనల్ ఎస్పీ అన్నారు.తెలుగు భాషా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు బడేసాబ్ మాట్లాడుతూ అర్జునునిలోని అజ్ఞానాన్ని తొలగించేందుకు శ్రీకృష్ణుడు గీతోపదేశం చేసినట్లుగా మనలో ఉన్న అజ్ఞానాన్ని, చీకట్లను పారద్రోలేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నక్క శ్రీనివాస్ యాదవ్ రాధా కుసుమ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- సినీ హీరో మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలి.**

**- జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 11:** విధి నిర్వాహణలో ఉన్న జర్నలిస్ట్ పై దాడి చేయడం సరికాదని,దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మోహన్ బాబుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. మోహన్ బాబు ఫ్యామిలీలో గొడవల కారణంగా జర్నలిస్టులు మంచు మనోజ్ తో పాటు మోహన్ బాబు ఇంటికి వెళ్లి గొడవల గురించి వివరణ అడగగ విచక్షణ కోల్పోయిన మోహన్ బాబు జర్నలిస్ట్ పై దాడికి దిగి అతని చేతిలో ఉన్న మైక్ లాక్కొని దానితో కొట్టడం హేయమైన చర్యగా అభివర్ణించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభమైన మీడియా పట్ల దురుసుగా ప్రవర్తించేవారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని లింగంగౌడ్ అన్నారు

## సంస్థాన్ నారాయణపురంలో గో సంరక్షణ ర్యాలీ నిర్వహించిన భక్తులు

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు డిసెంబర్ 11:**
సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో శ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం శంకరానంద స్వామి ఆధ్వర్యంలో గో సంరక్షణ కోసం ర్యాలీ నిర్వహించడం జరిగింది . హిందువుల ఆరాధ్య దైవం అయిన గోవుల వదలను అరికట్టాలి గోవులను కాపాడుకోవాలి అని ప్రజల్లో చైతన్యం కోసం ప్రాచీన శివాలయం నుండి చౌరస్తా లోని శ్రీ రామలింగేశ్వర



ఆలయం వరకు ర్యాలీగా వెళ్లడం జరిగింది.కన్నాతల్లి కంటే కన్నా తల్లి లాంటి గోవు అనేక ప్రయోజనాలు చేస్తుంది.ప్రాచీన భారత దేశం లో ప్రపంచంలోనే అతి బలమైన అర్ధాక పరిపుష్టి కలిగిన దేశముగా విరాజిల్లడానికి కారణం ప్రతి ఇంట్లి గోవు ఉండటమే అని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి భక్తులు సోమనబోయిన ఐలయ్య స్వామి ,బలగోని బాలరాజు , వి.ఎచ్.పీ జిల్లా సహ సంయోజక గరిశే శేఖకర్, సిలివేరు సాయి బాబా, ఏపూరి మహేష్, బద్దం శివ ప్రసాద్,సూరపల్లి శివాజీ, బద్దం యాదయ్య,గొల్లూరి యాదగిరి సాగర్, గాలయ్య,రవి, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి

**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 11:** డిసెంబర్ సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం చరిత్రత్మకమైన తీర్పును గౌరవిస్తూ దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి ములకలపల్లి రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ అన్నారు బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల




ఏకసభ్య విచారణ కమిషన్ షెడ్యూలు కులాల్లో ఉప వర్గీకరణ వివరణ కోసం ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో బహిరంగ విచారణకు విచ్చేసిన డాక్టర్ జస్టిస్ షమీం అత్తర్ ను కలిసి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఎస్సీ రిజర్వేషన్ల వల్ల కొన్ని వర్గాలు మాత్రమే అభివృద్ధి చెందాయి అని 341 ఆర్టికల్ సవరించి వర్గీకరణ చేయాలని అనేక పోరాటాలు దండోరా ఉద్యమం నిర్వహించిందని వినతిపత్రంలో పేర్కొన్నట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ,ఎంఎస్పి మండల అధ్యక్షులు వీరమల్ల నవీన్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిప్పర్తి గంగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పల్లెల రాములు మాదిగ ,ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి మిర్యాల చిన్ని మాదిగ ,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు పిడమర్తి ఉమేష్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ కార్యదర్శి ఎడవల్లి కార్తీక్ మాదిగ, ఎంఎస్పి అధికార ప్రతినిధి పిడమర్తి శీను మాదిగ, ఆరింపులు ముత్తయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**- మల్టి జోన్-II ఐ జి సత్యనారాయణ**



**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 11:**
జిల్లాల సందర్శనలో భాగంగా మల్టీజోన్-II ఐజి సత్యనారాయణ సూర్యాపేట జిల్లాకు రావడం జరిగింది. ముందుగా కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. అనంతరం జిల్లా ఇంచార్జ్ ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డి.ఎస్.పి లు రవి, శ్రీధర్ రెడ్డి లతో కలిసి సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు సూర్యాపేట సబ్ డివిజనల్ పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించడం జరిగినది. పిడిఎస్ బియ్యం, ఇసుక, గుట్కా, గంజాయి లాంటి వాటితో అక్రమ వ్యాపారాలు చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఐజి ఆదేశించారు. ఇలాంటి అక్రమ వ్యాపారాలపై రాష్ట్ర ప్రభుత్వం చాలా కృతనిశ్చయంతో ఉన్నదని, వీటిని సమూలంగా నిర్మూలించాల్సిన బాధ్యత పోలీసు శాఖపై ఉందని, సిబ్బంది సమన్వయంతో టీం వర్క్ గా పని చేయాలని తెలిపారు.

అనంతరం మీడియా సమావేశం నిర్వహించినారు. జిల్లాలో అక్రమ వ్యాపారాలను నిరోధించడానికి పోలీసు శాఖ పటిష్టంగా పని చేస్తున్నది అన్నారు. సరిహద్దు వెంట చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేస్తున్నాము అని తెలిపినారు. ప్రభుత్వ పంపిణీ బియ్యమును అక్రమ వ్యాపారం చేయడం, ఇసుక అక్రమ రవాణా, గుట్కా వ్యాపారం, గంజాయి రవాణా వినియోగం, జూదం లాంటి వి సమాజానికి హానికలిగించేవి అని, వీటి నివారణకు పని చేస్తున్నాము అన్నారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాలో అలవాటుగా నేరాలకు పాల్పడ్డ నరసింహారావు, జగదీష్ అనే వారిపై పిడి యాక్ట్ నమోదు చేశాం అన్నారు. బియ్యం అక్రమ రావణాతో అనుమానం ఉన్న ఆరు గురు వ్యక్తులను తీసుకొచ్చి ఎస్పీ ఆధ్వర్యంలో విచారణ చేస్తున్నాము అన్నారు. ఇసుక అక్రమ రవాణాపై కేసులు నమోదు చేసి బైండోవర్ చేస్తున్నాము అన్నారు. అక్రమ రవాణాకు సహకరిస్తే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయి అన్నారు. గంజాయి రవాణా, వినియోగం, అమ్మకం చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తున్నామనీ, కౌన్సెలింగ్ ఇస్తున్నాము అని తెలిపినారు. సన్న వరి కి ప్రభుత్వం బోనస్ ఇస్తున్న సందర్భంగా వరిధాన్యం కు సంభందించి ఇతర సిబ్బందితో సమన్వయంతో పని చేస్తూ మన రాష్ట్రం లోకి ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా చేస్తున్నాము అన్నారు.

ఈ సమావేశంనందు నల్గొండ జిల్లా ఎస్పీ ఇంచార్జీ సూర్యాపేట ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్పి లు రవి శ్రీధర్ రెడ్డి, సీఐ లు, ఎస్సై లు ఉన్నారు.

**గ్రూప్ -II పరీక్షకు పటిష్ట బందోబస్తు.**

ఈనెల 15వ, 16వ తేదీలలో నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్షకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఐ జి సత్యనారాయణ, ఇంచార్జ్ ఎస్పి శరత్చంద్ర పవర్ , అదనపు ఎస్పీ నాగేశ్వరరావు హాజరయ్యారు.

జిల్లాలో సూర్యాపేట పట్టణంలో 30 పరీక్షా కేంద్రాలు, కోదాడ పట్టణంలో 19 పరీక్షా కేంద్రాలు ఉన్నాయి అని ఐ జి సత్యనారాయణ తెలిపినారు, అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాము అన్నారు.

## తపస్ ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్షకు
# ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో రావాలి

**- రేపాక ఉమా అధ్యక్షులు యాదాద్రి జిల్లా**

**భువనగిరి వెలుతురు డిసెంబర్ 11:**
పెండింగ్లో ఉన్న 4 డీఏలు, పీఆర్సీ వెంటనే ప్రకటించాలని, పెండింగ్ బిల్లులన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 17న తపస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న ధర్మాగ్రహ దీక్ష కు అధిక సంఖ్యలో తరలిరావాలని తపస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు రేపాక ఉమా పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను భువనగిరి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(గంజ్) లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం లో అయినా మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పెండింగ్ బిల్లుల సమస్యలన్ని పరిష్కారమవుతాయని ఆశించామన్నారు. కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తయినా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నందున తపస్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యచరణ రూపొందించి, దశల వారిగా పాఠశాలల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన, మండల స్థాయిలో తహాసీల్దార్లకు వినతిపత్రం సమర్పణ, జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ల వద్ద ధర్నా లు నిర్వహించామన్నారు.




అయినప్పటికీ సమస్యలు పరిష్కరించని కారణంగా ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా డిసెంబర్ 17న ఇందిరాపార్క్ వద్ద వేల మంది ఉపాధ్యాయులతో ధర్మాగ్రహ దీక్ష చేపడుతున్నామని, ఈ దీక్షకు జిల్లానుంచి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. జీవో 317 సమస్యపై పాత జీవోలు ఇచ్చి నిరాశపరిచారని, అశాస్త్రీయమైన జీవో 317 ను రద్దు చేసి స్థానికతకు ప్రాధాన్యత ఇవ్వాలని, జోనల్ వ్యవస్థను పునః సమీక్షించి ఉపాధ్యాయ పోస్టులను జోనల్ పోస్టులుగా మార్చాలని అన్నారు. న్యాయమైన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు, మండల బాధ్యులు పలుగుల సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య 58వ జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమం, హెల్మెట్స్, మొక్కలు, జ్యుట్ బ్యాగులు పంపిణీ పౌర సన్మానం

**అమ్మ జన్మనిస్తే -హెల్మెట్ పునర్జన్మ నిస్తుంది : టీజీవో జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య**

**కొత్తగూడెం వెలుతురు డిసెంబర్ 11:**
మంగళవారం రాత్రి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా %×ఐూజ% సమావేశ మందిరంలో టీజీవో, సెక్రటరీ యు మహేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య 58 వ జన్మదిన సందర్భంగా పౌర సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్స్ ఇంటర్నేషనల్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ శివ ప్రసాద్, సంగం వెంకట పుల్లయ్య రవాణా శాఖ అధికారిగా, గెజిటెడ్ అధికారులు సంఘ అధ్యక్షులు గా చేస్తున్న సేవలు చేస్తూనే వివిధ రంగాలలో చేస్తున్న సమాజ సేవా కార్యక్రమాలు పౌర సమాజానికి స్ఫూర్తి దాయకం అని వర్ణించారు. మరొక ముఖ్య అతిథిగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు అమరనేని రామారావు మాట్లాడుతూ సంగం వెంకట పుల్లయ్య, తెలంగాణ ఉద్యమం సమయంలో తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ అధ్యక్షులుగా, తెలంగాణ జేఏసీ నాయకులుగా కొత్తగూడెం డివిజన్లో పోషించిన పాత్ర మరువరా దని మేము అందరంకలిసి ఒక టీమ్‌గా పనిచేయడం అదృష్టం అని గుర్తు చేశారు. ఈ



సందర్భంగా టీజీవో సంఘం ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్స్ సహాయ సహకారంతో జిల్లా లోని సామాజిక సేవా రంగాలలో కృషి చేస్తున్న ప్రముఖులు, కార్యకర్తలు ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు మొక్కల సుర్వి రాజ శేఖర్,లగడపాటి రమేష్,సుగుణా రావు,కమలా రాణి,జిందా తదితరులు 58 మందిని గుర్తించి హెల్మెట్ లు, పండ్ల మొక్కలు, జ్యూట్ బ్యాగ్స్ అందజేశారు.

అనంతరం సంగం వెంకట పుల్లయ్యకు ఘనంగా టీజీవోస్, లయన్స్ క్లబ్స్ లీడర్స్, చేయూత ట్రస్ట్, యంగ్ ఇండియన్ బ్లడ్ డోనార్స్ క్లబ్,విభిన్న ప్రతిభావంతుల సంఘం ప్రకృతి హరిత దీక్ష తదితర స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పౌర సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో డి ఈ ఓ వెంకటా చారి టీజీవో సంఘ నాయకులు తిరుపతి,జామలా రెడ్డి,తిరుమలేష్,కామేశ్వరావు వివిధ సామజిక సేవ రంగాల ప్రముఖులు లయన్ డి పి సి రావు,యంగ్ ఇండియా బాలు, గుండపనేని, రాజేశ్వర రావు,సక్రు, మల్లా రెడ్డి, మూర్తి, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు..





**మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య.. వినూత్న ప్రచారం..**

హెల్మెట్ యొక్క ప్రాధాన్యత గురించి హెల్మెట్ ద్వి చక్ర వాహనాలు నడుపుతున్నవారిని.. కోరుకుంటుంది..

నన్ను ధరించు -నిన్ను రక్షిస్తా అనే నినాదంను ప్రతి హెల్మెట్ మీద ముందు, వెనుక రేడియం స్టికరింగ్ చేయడం జరిగింది.

కావున ప్రతి ఒక్కరూ.. హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని ఎంత ప్రమాదం జరిగితే తప్పకుండా విలువైన ప్రాణాలను కాపాడుతుందని.. వివరించారు.

# బాల్యవివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 11:**
బుధవారం తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల ట్రాన్స్ జెండర్ శాఖ సెక్రటరీ శ్రీమతి అనిత రామచంద్రన్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలసి సమావేశం నిర్వహించారు.

. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అంగన్వాడి కేంద్రాలు, సఖి కేంద్రాలు, బాలల పరిరక్షణ కేంద్రాలు, వాటి యొక్క పనితీరు నిర్వహణ శాఖ పరమైన అంశాల గురించి చర్చించారు. బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అనంతరం సూర్యాపేట భగత్ సింగ్ నగర్ అంగన్వాడి కేంద్రం ను సందర్శించారు. 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పోషక ఆహారాన్ని, బాలామృతాన్ని సక్రమంగా అందించాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాలలో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని తెలిపారు. ప్రతి రోజు హాజరు రిజిస్టర్‌లో వ్రాయలని ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు సఖి కేంద్రాలు వాటిలో అమలుపరిచే కేంద్ర




ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిసిపిఓ, మహిళ శక్తి డిస్టిక్ కో ఆర్డినేటర్, జిల్లా సంక్షేమ అధికారి కె నరసింహారావు, అర్బన్ డిసిపిఓ శ్రీమతి సుబ్బలక్ష్మి, శ్రీజ, వాణి శ్రీ, వెంకటలక్ష్మి, పారిజాత, డిసిపిఓ రవికుమార్, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# టీవీ జర్నలిస్ట్‌పై మోహన్ బాబు దాడి సరికాదు

## - దాడిని ఖండించిన గోదావరిఖని ప్రెస్ క్లబ్

**గోదావరిఖని, వెలుతురు డిసెంబర్ 11:** హైదరాబాద్ లోని జల్ పల్లిలో మంగళవారం రాత్రి సినీ నటుడు మోహన్ బాబు ఇంటి వద్ద జరిగిన సంఘటనను కవరేజ్ చేయడానికి వెళ్ళిన టీవీ 9 జర్నలిస్ట్ రంజిత్ పై మోహన్ బాబు దాడి చేయడాన్ని గోదావరిఖని ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండిస్తున్నది. మంజు మనోజ్ తో పాటు జర్నలిస్ట్ లు ఇంటిలోకి వెళ్ళిన సమయంలో మోహన్ బాబు టీవీ లోగోను చేతిలోకి తీసుకుని జర్నలిస్ట్ పై దాడికి పూనుకున్నాడని, వార్త సేకరణలో ఉన్న జర్నలిస్ట్ పై మోహన్ బాబు ఇలా వ్యవహరించడం సరికాదని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్, ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యామ్ సుందర్, ఉపాధ్యక్షులు మాదాసి శ్రీనివాస్, గసికంటి రవీందర్, మామిడి కుమారస్వామి, విలాసాగరపు శ్రీనివాస్, కోశాధికారి గడ్డం శ్యామ్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ లు ఎం.వంశీ, జక్కం మారుతి, అల్లెంకి లచ్చయ్య, వేల్పుల నారాయణ, కోల లక్ష్మన్, జక్కం సత్యనారాయణ, ఎ.రవీందర్ రెడ్డి, దయానంద్ గాంధీ, డి.మాధవరావు, కె.చంద్రశేఖర్ రెడ్డి, తగరపు శంకర్, కెఎస్ వాసు, ఇజ్జగిరి సమ్మయ్య, జీవన్ బాబు, పి.భిక్షపతి, పాలకుర్తి విజయ్ కుమార్, గోలి సమ్మిరెడ్డి, భైరం సతీష్, మామిడి సత్యనారాయణ, డి.చంద్రశేఖర్, గంట రవీందర్, మూల శంకర్, మ్యాజిక్ రాజా, పేర్కొన్నారు. జర్నలిస్ట్ పై దాడికి పాల్పడిన సినీ నటుడు మోహన్ బాబుపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రమాణ స్వీకరణలో పాల్గొన్న ఎమ్మెల్యే మక్కన్ సింగ్

**గోదావరిఖని, వెలుతురు డిసెంబర్ 11:** వ్యవసాయ మార్కెట్ శాఖ నర్సింగ్ రంగారెడ్డి జిల్లాకు నియమించే బడ్డ పాలకమండలి, కోట వేణు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, క్యాతం దశరథ్ వైస్ చైర్మన్ వ్యవసాయ



మార్కెట్ కమిటీ, డైరెక్టర్లు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం శాసనసభ్యులు, రాజ్ ఠాకూర్, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తో పాటు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# సింగరేణిలో మెడికల్ అన్ఫిట్ కోసం ఏఐటియుసి నాయకుని నమ్ముకొని మోసపోయిన బాధితుడు రాజమౌళి

**గోదావరిఖని, వెలుతురు డిసెంబర్ 11:** సింగరేణిలో మెడికల్ అన్ఫిట్ కోసం ఏఐటీయూసీ నాయకున్ని నమ్ముకొని మోసపోయనని భాదితుడు ఇనుముల రాజమౌళి ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో బుదవారం. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 11 ఇంక్లైన్ లో వెల్డర్ గా పనిచేసిన తాను 2022 లో మెడికల్



అన్ ఫిట్ కోసం బోర్డుకు పెట్టుకోవడం జరిగిందని సిపిఐ అనుబంధంగా ఉన్న ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శిగా ఉన్న తాను మెడికల్ అన్ ఫిట్ కోసం ఏఐటీయూసీ నాయకున్ని సంప్రదించడం జరిగిందని, తాను పనిచేస్తానని అందుకు కొంత డబ్బులు కూడా అవసరం ఉంటుందని తెలిపారని అందుకు తాను సమ్మతించి ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు. కానీ మెడికల్ రిపోర్ట్ లో ఫిట్ ఫర్ డ్యూటీ అంటూ రావడం జరిగిందని తెలిపారు. ఇదే విషయం తాను సదరు ఏఐటీయూసీ నాయకున్ని అడగగా తాను మాట్లాడి చేస్తానని తెలుపడం జరిగిందని కానీ పనిమాత్రం కాలేదని, ఈలోగా తన సర్వీస్ కూడా పూర్తి అయ్యిందని ఆవేదించారు. తనకు న్యాయం కావాలని, ఇలాంటివి మరొకరికి జరగొద్దని తాను మీడియా ముందుకు రావడం జరిగిందని వెల్లడించారు.

ఈ విలేఖరుల సమావేశంలో కొడుకు ఇనుముల నిఖిల్, దుర్గా, వెల్గటూరి శంకర్, రాసపెల్లి రవికుమార్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. కాగా బాధిత వ్యక్తి మెడికల్ అన్ ఫిట్ కోసం ఏఐటీయూసీ నాయకునికి ఇచ్చిన డబ్బులు మరో వ్యక్తి ద్వారా తిరికి తీసుకున్నట్లు తానే చెప్పడం కొసమెరుపు.

# బైండోవర్ ఆంక్షలు ఉల్లంఘించిన ఇద్దరు మహిళలకు జైలు శిక్ష

## - ఎక్సైజ్ సీఐ మంగమ్మ

**గోదావరిఖని, వెలుతురు డిసెంబర్ 11:** రామగుండం మండలం పీకే రామయ్య కాలనీకి చెందిన దేదావత్ మారు, మాలోత్ మంజుల అనే మహిళలు బైండోవర్ ఆంక్షలు ఉల్లంఘించి నాటుసారా విక్రయించినందుకు జైలు శిక్ష విధించినట్లు ఎక్సైజ్ సీఐ మంగమ్మ తెలిపారు.గతంలో రామగుండం తహశీల్దార్ ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేయడం జరిగిందన్నారు.ఇటీవల ఈ ఇద్దరు మహిళలు బైండోవర్ ఆంక్షలను




ఉల్లంఘించి నాటుసారా అమ్మకాలు చేయడంతో కేసు నమోదు చేసి రామగుండం తహశీల్దార్ ఎదుట హాజరుపరిచగా లక్ష రూపాయలు జరిమానా విధించగా జరిమానా కట్టనందుకు రామగుండం తహశీల్దార్ జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.ఎవరైనా నాటుసారా విక్రయించినా, రవాణా చేసినా, తయారు చేసినా లక్ష రూపాయలు జరిమానా లేదా ఏడాది జైలు విధించబడుతుందనని సీఐ మంగమ్మ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఖాదిర్ కానిస్టేబుళ్లు శ్రీలత, శ్యామల , నరేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు సంస్కారం అలవాటు చేసుకోవాలి

## ప్రముఖ కవి గాయకుడు భవిష్య విద్యా సంస్థల అకడమిక్ డీన్ కొంపెల్లి దశరథ

**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 11:** విద్యార్థి దశలో ఎవరైతే పెద్దల పట్ల వినయ,విధేయతలతో పాటు అణిగి ,మణిగి ,ఒదిగి ఉంటారో వారే జీవితంలో అత్యంత ఎత్తుకు ఎదుగుతారని, చదువు తో పాటు సంస్కారాన్ని అలవరచు కోవాలని ప్రముఖ కవి, గాయకుడు, భవిష్య విద్యా సంస్థల అకడమిక్ డీన్ కొంపల్లి దశరథ అన్నారు. భావి తరాలకు ప్రేరణ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యా భారతి హైస్కూల్ యందు పరీక్షలకు సన్నదమవుతున్న పదవతరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షలంటే మనల్ని మనం పరీక్షించుకోవడమే అని దానికి భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. ఏ విద్యార్థి అయితే తల్లి తండ్రులు గురువుల యెడ భక్తి,భావంతో ఉంటారో వారు జీవితంలో ఉన్నత స్థానంలో



ఉంటారని తెలిపారు.

ప్రస్తుత కాలంలో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధిస్తున్న వాటి తో పాటు సంస్కారాన్ని కూడా అలవర్చుకున్నప్పుడే ఆ చదువుకు సార్థకత ఏర్పడుతుందన్నారు. అట్టి ఆవశ్యకతను గుర్తించి సమయం దొరికినప్పుడు అందుబాటులో ఉన్న పాఠశాల,కళాశాల లకు వెళ్లి విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు "ప్రేరణ 'పేరుతో కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉన్నానని ఇప్పటి వరకు వివిధ ప్రాంతాల్లో 92 కార్యక్రమాలు నిర్వహించానని తెలిపారు. ఇందుకు సహకరించిన విద్యా సంస్థల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్య క్రమంలో హైద్రాబాద్ హయత్ నగర్ కు చెందిన భవిష్య విద్యా సంస్థల సూర్యాపేట డివిజనల్ మేనేజర్ నామాల గురుమూర్తి, మిర్యాలగూడ డివిజనల్ మేనేజర్ నవీన్ కుమార్, నల్గొండ డివిజనల్ మేనేజర్ వీరేష్ , విద్యా భారతిపాఠశాల కరస్పాండెంట్ నరేందర్ రెడ్డి, ఉపాద్యాయనీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# మోహన్‌బాబుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## టి యు డబ్ల్యూ జే ఐజేయు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు

**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 11:** కవరేజ్‌కి వెళ్ళిన మీడియా ప్రతినిధులపై అకారణంగా దాడి చేసి గాయపరిచి అసభ్య పదజాలంతో దూషించిన సినీ నటుడు మంచు మోహన్ బాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ అనుబంధం)సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్ర కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన చేసి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు వినతి పత్రం సమర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వృత్తి బాధ్యతగా కవరేజ్ కి వెళ్లిన మీడియా ప్రతినిధులను దూషించి దాడి చేయడం హేయమైన చర్య అని ఆయన అభివర్ణించారు. ఒక సీనియర్ నటుడుగా పద్మశ్రీ అవార్డు పొందిన నటుడు మోహన్ బాబు ప్రతి విషయంలో ఓర్పు వహించాలని ఆయన వివరించారు. కుటుంబంలోనే పరస్పర వివాదాలను పరిష్కరించుకోలేక బయటకు వచ్చారని, అలాంటప్పుడు ఒక సెలబ్రిటీ విషయంలో ఏమి జరుగుతుందని ఆదుర్దా సమాజానికి తెలియజెప్పే బాధ్యత మీడియాపై ఉంటుందన్నారు.

సమన్వయ లోపం లేక కుటుంబ విషయాలను బహిర్గతం చేసుకున్న మోహన్ బాబు మరింత దుందుడుకుగా వ్యవహరించి కవరేజ్ కి వచ్చిన టీవీ9 ప్రతినిధి రంజిత్ తో పాటు ఎన్టీవీ, ఈటీవీ ప్రతినిధులపై కూడా దాడి చేయడం సిగ్గుచేటు అని, ఇలాంటి తలవొంపులు తెచ్చే విషయాల పట్ల మోహన్ బాబు ఓర్పుతో వ్యవహరించాల్సి నీ మంచి మనసు ఉండాల్సి ఉండేదని ఆయన హితవు పలికారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మీడియా స్వేచ్ఛను హరిస్తూ మీడియా ప్రజలపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. వృత్తి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుల పట్ల దాడులు జరిగితే సంబంధిత వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించేలా చట్టంలో మార్పులు తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మీడియాపై దాడులు చేసిన వారిని సభ్య సమాజం నిలదీయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తీసుకువచ్చి మీడియా వారిపై దాడి చేసిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఇంకా టి యు డబ్ల్యూ జే ఐజేయు సూర్యాపేట జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లికార్జున్ రెబ్బ విజయకుమార్‌లు మాట్లాడారు.

ఇంకా ఈ నిరసన ప్రదర్శన కార్యక్రమంలో విలేకరులు తండు వెంకటేష్, మధు, వేణుమాధవ్, జనార్ధన చారి, పాషా, పల్లె మణి బాబు, రామచంద్ర రాజు, వెంకటేష్, విక్రం, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరు నాటికి ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పూర్తి చేయాలి

## కలెక్టర్లకు మంత్రి పొంగులేటి, సీఎస్ శాంతికుమారి దిశానిర్దేశం

## గ్రూప్-2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష

**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 11:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి మొబైల్ యాప్ ద్వారా నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి సర్వే ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్రా వెంకటేశం తదితరులతో కలిసి మంత్రి పొంగులేటి బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ఇందిరమ్మ ఇళ్ల సర్వే, గ్రూప్-2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లు, సామాజిక, ఆర్థిక స్థితిగతుల విశ్లేషణ కోసం చేపట్టిన ఇంటింటి సర్వే, హాస్టల్ విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీల పెంపు అంశాలపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వేను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా, పూర్తి పారదర్శకంగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, దశల వారీగా అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. తొలివిడతగా ప్రస్తుతం రాష్ట్రంలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో వివరాలు నమోదు చేసేలా చూడాలన్నారు. ఇప్పటికే అన్ని జిల్లాలలో సర్వే ప్రక్రియ కొనసాగుతున్నక్రమంలో స్థానికంగా ఎలాంటి పరిస్థితులు నెలకొని ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏవైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా, సర్వేకు వినియోగిస్తున్న మొబైల్ యాప్ లో ఇంకనూ ఏవైనా మార్పులు, చేర్పులు చేయాల్సిన అవసరం ఉందా? అని ఆయా జిల్లాల కలెక్టర్లను మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్క దరఖాస్తుదారుడు మినహాయించబడకుండా ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరగాలని, 500 మంది దరఖాస్తుదారులకు ఒకరు చొప్పున సర్వేయర్ ను, ఐదుగురు సర్వేయర్లకు ఒక సూపర్వైజర్ ను నియమించి మొబైల్ యాప్ వినియోగం, ప్రభుత్వ మార్గదర్శకాలపై పరిపూర్ణమైన అవగాహన కోసం జిల్లా, మండల స్థాయిలలో శిక్షణ ఇప్పించాలని అన్నారు. ఈ నెల 13,14 తేదీలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.




ఒక్కో సర్వేయర్ రోజుకు కనీసం 25 ఇళ్లను సందర్శించి సర్వే జరిపేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తూ, గడువులోపు పూర్తి చేయాలన్నారు. సర్వేకు వెళ్ళడానికి కనీసం ఒకరోజు ముందే దరఖాస్తుదారులకు సమాచారం అందించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ప్రజల సందేహాలను నివృత్తి చేస్తూ, వారికి అవసరమైన సమాచారం అందించేందుకు వీలుగా టోల్ ఫ్రీ నెంబర్ ను అందుబాటులో ఉంచాలని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటదివెంట పరిష్కరించాలని సూచించారు. ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా ఎక్కడికక్కడ ఇందిరమ్మ కమిటీలను సైతం సర్వే ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఎక్కడైనా కమిటీలు లేకపోతే తక్షణమే ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి అధ్యక్షతన ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమంపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించాలని, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమంతో పాటు ఈ విద్యా సంస్థలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, ఈ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన ఆహారం అంది దిశగా కృషి చేయాలని అన్నారు. హస్టల్స్ కు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, ఇందులో అధికంగా నూక వస్తుందని ఫిర్యాదులు ఉన్నాయని, వీటిని పరిశీలించి కలెక్టర్లు నాణ్యమైన బియ్యం, విద్యాసంస్థలకు చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు.




గ్రూప్ -2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల గురించి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ ఈసారి అభ్యర్థులకు ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్ అందించడం జరుగుతుందని అన్నారు. గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ సంబంధించి చేసిన ఏర్పాట్లను, పాటించాల్సిన నియమాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతి పరీక్ష చాలా కీలకమని, ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు జరగకుండా పకడ్బందీగా పరీక్షను నిర్వహించాలని చైర్మన్ కలెక్టర్లను కోరారు. ప్రతి అభ్యర్థికి ఓఎంఆర్ షీట్ ప్రత్యేకంగా ఉన్నందున పరీక్ష హాల్ లో అభ్యర్థి రాకపోయినా అతని స్థానంలో ఓఎంఆర్ షీట్ ప్రశ్నాపత్రం అలాగే పెట్టాలని, ఒకరి ఓఎంఆర్ షీట్ మరొకరికి ఇవ్వడానికి వీలు లేదని, పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో మహిళ శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనిత రామచంద్రన్, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,నల్గొండ యస్ పి శరత్ చంద్ర పవార్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 14న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

## లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాల కక్షీదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం పొందవచ్చు.,

## రాజీమార్గమే రాజామార్గం

## పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్

**రామగుండం, వెలుతురు న్యూస్:** రాజీమార్గం రాజమార్గమని, కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాల కక్షీదారులు అంగీకారం తో సత్వర పరిష్కారం పొందవచ్చు అని రామగుండం పోలీస్ కమిషనర్,ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి, అన్నారు. బుధవారం, పత్రికా ప్రకటనను విడుదల చేశారు.ఈ నెల 14వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్,ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న



కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు, పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# బండి సైలెన్సర్ మారిస్తే క్రిమినల్ కేసులు

### టూ వీలర్స్‌కు వరంగల్ పోలీసుల హెచ్చరిక

**వరంగల్, డిసెంబర్11(వెలుతురు న్యూస్):** ద్విచక్ర వాహనాలకు కంపెనీతో వచ్చిన సైలెన్సర్ మారిస్తే చట్టరీత్యా నేరమే కాకుండా దాని నుంచి వచ్చే సౌండ్స్ తో పెద్ద ఎత్తున శబ్ద కాలుష్యం, జనాలకు ఇబ్బంది కూడా కలుగుతోంది. ఈ నేపథ్యంలో వరంగల్ పోలీసులు బైక్ సైలెన్సర్లు మార్చే బైకర్లపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ ఏడాది ఇప్పటికే వరంగల్ కమిషనరేట్ వ్యాప్తంగా వెయ్యికిపైగా సైలెన్సర్లు స్వాధీనం చేసుకోగా.. ఇకనుంచి బండి సైలెన్సర్ మారిస్తే సంబంధిత ఓనర్ల పై క్రిమినల్ కేసులు బుక్ చేసేందుకు రెడీ అవుతున్నారు. కేసుల బారిన పడకుండా యువత సైలెన్సర్ శబ్ధాలకు దూరంగా వరంగల్ పోలీసులు సూచిస్తున్నారు. బండ్లను స్టేటస్ సింబల్ గా భావిస్తున్న కొందరు స్టూడెంట్స్, యూత్ స్పోర్ట్స్ బైక్ లు, బుల్లెట్లను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. ఇక రోడ్లపై వెళ్లే సమయంలో తామే స్పెషల్ అట్రాక్షన్ గా కనిపించాలనే ఉద్దేశంతో బండ్లకు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లు మార్చేస్తున్నారు. పెద్ద శబ్దం వచ్చే సైలెన్సర్లను బింగించుంటున్నారు. ఇందుకు సైలెన్సర్లను బట్టి రూ.5 వేల నుంచి రూ.20 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. ఆ తరువాత పెద్ద సౌండ్స్ తో మెయిన్ రోడ్లపై పరుగులు తీస్తున్నారు. వాస్తవానికి ఇలా సైలెన్సర్ మార్చడం మోటార్ వెహికిల్ యాక్ట్ సెక్షన్ 183 ప్రకారం నేరం. దీంతోనే వరంగల్ ట్రాఫిక్ పోలీసులు ఇటీవల సైలెన్సర్లపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. ఈ మేరకు వరంగల్ నగరంలోని హనుమకొండ, వరంగల్, కాజీపేట ట్రాఫిక్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ రైడ్స్ నిర్వహించారు. ఈ ఏడాది ఇప్పటివరకు మొత్తంగా 1,142 సైలెన్సర్లు సీజ్ చేశారు. అందులో అత్యధికంగా హనుమకొండ స్టేషన్ పరిధిలో 470, కాజీపేట స్టేషన్ పరిధిలో 352, వరంగల్ స్టేషన్ పరిధిలో 320 సైలెన్సర్లను సీజ్ చేశారు. అనంతరం రోడ్డు రోలర్ల సహాయంతో ధ్వంసం చేశారు. మోటార్ వెహికిల్ యాక్ట్ సెక్షన్ 183 ప్రకారం సైలెన్సర్ మార్పు విషయాన్ని సీరియస్ గా తీసుకున్న పోలీసులు.. ఇకనుంచి పెద్ద సౌండ్స్ చేసే సైలెన్సర్లు అమర్చిన బైకులపై కఠిన చర్యలు చేపట్టేందుకు రెడీ అవుతున్నారు. ఈ మేరకు బండి ఓనర్లపై క్రిమినల్ నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు. అంతేగాకుండా బండిని సీజ్ చేయడంతో పాటు మూడు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని స్పష్టం చేస్తున్నారు. పిల్లల బండ్లపై తల్లిదండ్రులు కూడా నిఘా పెట్టాలని, పిల్లలు సైలెన్సర్లు మార్చినా తల్లిదండ్రులు కూడా కౌన్సిలింగ్ ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

# ఆన్‌లైన్‌లో భద్రాచలం రామాలయ ఉత్తరద్వార దర్శన టిక్కెట్లు

**భద్రాచలం, డిసెంబర్11(వెలుతురు న్యూస్):** భద్రాచలం రామాలయంలో నిర్వహించే ఉత్తర ద్వార దర్శనం ఆన్‌లైన్ టిక్కెట్లు నేటి నుంచి అందుబాటులోకి రానున్నాయి. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో డిసెంబర్ 31 నుంచి వైకుంఠ ఏకాదశి మహోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఈవో రమాదేవి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 10న ఉదయం 5 నుంచి 6 గంటల వరకు ఉత్తర ద్వారదర్శం పూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పూజల్లో పాల్గొనేందుకు 4 వేల మందికి అవకాశం కల్పిస్తారు. ఉత్తర ద్వార దర్శనం సెక్టార్ టికెట్లను భక్తులు కొనుగోలు చేయాల్సి ఉంటుందని వివరించారు. ఉత్తర ద్వార దర్శనం పూజల కోసం రూ.2 వేలు, రూ.1,000, రూ.500, రూ. 250 టికెట్లు విక్రయిస్తారు. 11వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో వీటిని అందుబాటులో ఉంచుతారు. ఈ టిక్కెట్లను భద్రాచలం రామాలయం వెబ్‌సైట్‌లో ఈ టిక్కెట్లను పొందవచ్చని ఈవోతెలిపారు. ఆన్‌లైన్‌లో టికెట్లు కొనుగోలు చేసిన వారికి వైకుంఠ ఏకాదశి రోజున జరిగే పూజలను సెక్టార్లో కూర్చుని ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పిస్తామని తెలిపారు. ప్రత్యక్షంగా పూజల్లో పాల్గొనలేని భక్తుల సౌకర్యార్థం పరోక్ష సేవలను కూడా అందుబాటులో ఉంచినట్లు వివరించారు. పరోక్ష పూజల టిక్కెట్లను ఆన్లైన్లో పాటు, దేవాలయం వద్ద ఆఫ్‌లైన్‌లో కూడా తీసుకోవచ్చు. వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ టిక్కెట్లను కొనుగోలు చేసిన వారు ఒరిజినల్ టికెట్లను ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10న ఉదయం 5 గంటల వరకు భద్రాచలం రామాలయ కార్యాలయంలో ప్రింట్ రూపంలో పొందాల్సి ఉంటుంది.

# రద్దీ సమయాల్లోనూ స్పర్శ దర్శనం

### స్పర్శదర్శనంపై శ్రీశైలం దేవస్థానం కీలక నిర్ణయం

**శ్రీశైలం, డిసెంబర్11 (వెలుతురు న్యూస్):** స్పర్శదర్శనంపై శ్రీశైలం దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న రోజుల్లోనూ భక్తులకు స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు శ్రీశైలం దేవస్థానం నూతన ఈవో శ్రీనివాసరావు కీలక ప్రకటన చేశారు. శని, ఆది, సోమవారాలు, పండుగ రోజుల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఆయా సమయాల్లో స్పర్శదర్శనాలు, అభిషేకాలు నిలిపివేస్తూ శ్రీశైలం దేవస్థానం గతంలో నిర్ణయం తీసుకుంది. అయితే.. భక్తుల విజ్ఞప్తితో దేవస్థానం వైదిక కమిటీ, అధికారులతో చర్చించి రద్దీ సమయాల్లోనూ స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. రద్దీ రోజుల్లో నాలుగు విడతల్లో అలంకార దర్శనం, మూడు విడతల్లో స్పర్శ దర్శనం కల్పించనున్నట్లు చెప్పారు. అలాగే.. సర్వదర్శనం క్యూలైన్లలో సాధారణ భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రోజుకు మూడు విడుతల్లో స్వామివారి స్పర్శ దర్శనానికి అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. గతంలో మాదిరిగానే స్పర్శదర్శనం టికెట్లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలని.. కరెంట్ బుకింగ్‌కు అవకాశం లేదని స్పష్టం చేశారు. శ్రీశైలం ఆలయ దర్శన వేళల్లోనూ మార్పులు చేశామన్నారు ఈవో శ్రీనివాసరావు. ఇక.. కొద్దిరోజుల క్రితమే ఈవోగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు.. శ్రీశైల దేవస్థానం సిబ్బంది సహకారంతో మరింత అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. ఈ క్రమంలోనే.. సర్శదర్శనం విషయంలో భక్తుల విజ్ఞప్తులు, సూచనల మేరకు నాలుగు రోజుల క్రితం వైదిక కమిటీ సభ్యులు, దేవస్థానం విభాగాల అధికారులు, పర్యవేక్షకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలోనే.. భక్తులకు విడతలవారీగా మల్లన్న స్పర్శదర్శనం కల్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అటు.. శ్రీశైలం మల్లన్నను నిత్యం వేల సంఖ్యలో భక్తులు దర్శించుకుంటారు. పండుగల సమయాల్లో రద్దీ ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా.. కార్తీక మాసం, మహాశివరాత్రి రోజుల్లో శ్రీశైలం భక్తులతో కిటకిటలాడుతూ ఉంటుంది.

# కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారు

### అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారు

### బీఆర్ఎస్ మానసికస్థితి ఏమిటో తెలుస్తోంది

### తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం

### కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు

**హైదరాబాద్, డిసెంబర్11(వెలుతురు న్యూస్):** ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు వెళ్లవద్దని కేటీఆర్ తన పార్టీ ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారని, దీంతో



బీఆర్ఎస్ మానసిక స్థితి ఏమిటో తెలుస్తోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు ప్రభుత్వం శిక్షణా తరగతులను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో శ్రీధర్ బాబు ఓ టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ... ప్రతిపక్షం ప్రతి దానిని రాజకీయం చేయాలని చూస్తోందన్నారు. కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారని, అందుకే నాలుగేళ్లలో అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలను ఎవరూ తొలగించలేరన్నారు. ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు రావొద్దని కేటీఆర్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా? అని ఎద్దేవా చేశారు. తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.





# యువత క్రీడల్లో రాణించాలి : బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్, వెలుతురు డిసెంబర్ 11:** యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. కరీంనగర్ పట్టణం 11 డివిజన్ బిజెపి నాయకుడు కోట శ్రావణ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక జిపి యంగ్ స్టార్స్ క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలు ,బ్యాట్లను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసే ప్రోగ్రాం నిర్వహించారు.. ప్రోగ్రాం నిర్వాహకులు, బిజెపి నాయకులు కోట శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ 11వ డివిజన్ లో ఉన్న యువత క్రీడల్లో రాణించడానికి తన వంతు ప్రోత్సాహం ఇవ్వాలనే



ఉద్దేశంతో క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలు, బ్యాట్లు అందించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో క్రీడాకారులకు మరిన్ని సేవలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, బొంత కళ్యాణ్ చంద్ర, రాష్ట్ర మహిళా మోర్చా సభ్యురాలు గాయత్రి, మానకొండూరు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కత్తి ప్రభాకర్ గౌడ్ , 11 డివిజన్ ఇంఛార్జ్ భాస్కర్, బూత్ అధ్యక్షులు కనకరాజు, భూమయ్య, విజయ్, మానకొండూరు జిల్లా నాయకులు బైరి శ్రీను, విజయ్, సత్యం, బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు..

# సమిష్టి నిర్ణయాలతో సత్ఫలితాలు సాధించవచ్చు

### జీ వన్, జిఎం లలిత్ కుమార్,,

**గోదావరిఖని, వెలుతురు డిసెంబర్ 11:**

సమిష్టి నిర్ణయాలతో సత్ఫలితాలు సాధించవచ్చు ఆర్జీ. 1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్, బుధవారం,అన్నారు. ఆర్.జి. 1 ఏరియా జిడీకే 2 & 2ఏ ఇంక్లైన్ నందు"మల్టి డిపార్ట్ మెంటల్" సమావేశం, ఆర్.జి.1 జిఎం,ఆధ్వర్యంలో మన సంస్థ,మన గని,మన బాధ్యతలను వివరించే మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం మొదటి, రెండవ బదిలీలలో నిర్వహించడం జరిగినది.

ఈ సందర్భంగా వ్యక్తులు మాట్లాడుతూ మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించే ఇట్టి "మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశంలో వివిధ అంశాల గురించి కమిటి సభ్యులు తెలియజెస్తూ సింగరేణి సంస్థ చైర్మెన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, ఆదేశాల మేరకు "మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశం" నిర్వహించుకోవటం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా సంస్థ పురోభివృద్ధికి సాధించవలసిన అంశాల గురించి తెలియజేస్తూ ఉత్పత్తి ఉత్పాదకతా పెంచుకోవడం కొరకు వివిధ సెక్షన్లకు సంబంధించిన వారు ఒక సమిష్టిగా ఏర్పాడి సమాలోచనలు చేసి ఒక నిర్ణయానికి వచ్చి వాటిని అమలు చేసి వారి సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకోవడం వలన సంస్థపై అంకితభావం, సమిష్టి కృషి వలన ఉత్పత్తి, ఉత్పదకతలు పెంచుటకు అవకాశం లభిస్తుందని తెలిపారు.



మల్టి డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి లోని గనులు వాటి పని తీరు గురించి వివరించడం జరిగినది.ఉత్పత్తి ఉత్పాదకత, బొగ్గు రవాణా,ఓవర్ బర్డెన్ తరలింపు, నెలల వారిగా నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాదించుటకు ప్రణాళికల గురించి వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆర్.జి 1 ఏరియాకు నిర్ధేశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికలగురించి వివరించారు. అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించడము జరిగినది.

ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం, ఏరియా ఇంజనీర్ డి.వి రావు, ఐఇడి ఎజియం ఆంజనేయులు, డిజీయం పర్సనల్ కిరణ్ బాబు, రమేష్ బాబు యస్.ఓ.యం, అల్లావుద్దీన్, కాలరీ మేనేజర్, వెంకటేశ్వర్లు, సేఫ్టీ ఆఫీసర్, సెక్షన్ ఇన్చార్జ్ శంకర్, సంక్షేమాదికారి గణేష్, రంగు శ్రీను, ఎగ్జిక్యూటివ్ స్టాఫ్ సూపర్వైజర్ స్టాఫ్,టెక్నీషియన్స్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంను పెంపొందించుకోవాలి

### తమ పిల్లలను సన్మార్గంలో పెట్టాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై కూడా ఉంది

### ఎన్.టి.పి.సిలో అట్టహాసంగా ప్రారంభమైన వైజ్ఞానిక ప్రదర్శనలు, ఉపాధ్యాయ ఎం.ఎల్.సి కూర రఘోత్తం రెడ్డి

**గోదావరిఖని, వెలుతురు డిసెంబర్ 11:**

విద్యార్థులు పాఠశాల స్థాయినుండే శాస్త్రీయ అలోచనలను అలవర్చుకొని,ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకొవాలని కరీంనగర్ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు కూర రఘోత్తం రెడ్డి. అన్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్.టి.పి.సి. రామగుండంలో మూడు రోజుల పాటు జరగనున్న పెద్దపల్లి జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక & ఇన్ స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనలను ఆయన బుధవారం ప్రారంభించారు.

ఈ సందర్బంగా మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు తమ వ్యక్తిగత అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు.ఇదే సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి సన్మార్గంలో నడిచేలా, సత్ప్రవర్తనతో మసలుకునేలా చూడాలన్నారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన





జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి, మాట్లాడుతూ పిల్లలు ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలలో పాల్గొనడం వల్ల నాయకత్వ లక్షణాలు అలవడడంతో పాటు స్నేహితులతో కలిసిమెలిసి ఉండడం నేర్చుకుంటారన్నారు.

డి.ఎల్.బి.వి.పిలోని ఏడు ఉప అంశాల్లో 241,డి.ఎల్.ఇ.పి.సిలో 71 ఎగ్జిబిట్స్ పాల్గొంటున్నట్టు డి.ఇ.ఓ ఈ సందర్బంగా తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్ రావు, వివిధ రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనలలో మన జిల్లా విద్యార్థులు గతంలో రాణించి సాధించిన అవార్డుల వివరాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ కొలిపాక సుజాత,రామగుండం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.మోహన్, మండల విద్యాధికారులు టి.విమల, కె.ఏకాంబరం, స్వర్ణలత పలువురు, ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు,గైడ్ టీచర్స్,బాల శాస్త్రవేత్తలు, విద్యార్థులు ఉపాధ్యాయులు ఇందులో పాల్గొన్నారు.అంతకు ముందు ఎన్.టి.పి.సి పాఠశాల విద్యార్థినిలు చేసిన స్వాగత నృత్యం అందరినీ ఆకట్టుకున్నది.మ్యాజిక్ రాజా యాంకరింగ్ అలరించింది,

# తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ

### రేవంత్ రెడ్డి ఉద్యమంలో పాల్గొనలేదు

### చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు

### తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు

### డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటనకు కారణం కేసీఆర్

### ఎవరో దయతోనో తెలంగాణ రాష్ట్రం రాలేదు

### తెలంగాణ ఉద్యమం, అమరులను అవమానపరుస్తున్నారు

### మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

**హైదరాబాద్, డిసెంబర్11(వెలుతురు న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది అని మాజీ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు ఉద్యమంలో పాల్గొనలేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. సంగారెడ్డిలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటన వచ్చిందంటే కారణం కేసీఆర్ అని హరీశ్‌రావు తెలిపారు. కానీ ఎవరో దయతో వచ్చిందని సీఎం చెబుతుంటే ఇది తెలంగాణ ఉద్యమం, అమరులను అవమాన పరచడమే అని మండిపడ్డారు. తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టకపోతే తెలంగాణ అనే మాటే లేదు కదా. తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 16 ఏళ్ల టీడీపీ పాలనలో తెలంగాణ అనే పదం లేకుండా చేశారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉండి ఢిల్లీలో 32 రాజకీయ పార్టీలను ఒప్పించి తెలంగాణకు అనుకూలంగా లేఖలు తెప్పించారు. 2004 నుంచి 2009 వరకు మాతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన లేకపోతే జూన్ 2 లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించి.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు ఉద్యమాభివందనాలు తెలిపారు. 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. కోటి రూపాయల కన్నా, కోట్లాది ప్రజల గుండెల్లో కొలువైన తెలంగాణ తల్లే మిన్న, బతుకమ్మను తీసేయడం అంటే తెలంగాణ బతుకును అవమానించడమే అని, ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరిస్తూ.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి హృదయపూర్వక ఉద్యమాభినందనలు తెలుపుతున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లిని మార్చటం అంటే తెలంగాణ ప్రతీకలను మార్చటమేనని, శిల్పుల గిరాకీ కోసం చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దురదృష్టవశాత్తు అదే శిల్పులు 'నాడు కేసీఆర్ ప్రభుత్వంతో ఖర్చుపెట్టించారు..ఈనాడు ఈ ప్రభుత్వంతో ఖర్చుపెట్టిస్తున్నారు' అని వాపోయారు. తెలంగాణ సాంస్కృతిక సోయిలేనివాళ్లే వెయ్యేండ్ల బతుకమ్మను లేకుండా చేశారని మంగళవారం ఆయన 'నమస్తే తెలంగాణ'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తేల్చిచెప్పారు.



రాష్ట్రంలో మరోసారి ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. కలుషిత ఆహారం తిని విద్యార్థినులు అస్వస్థతకు గురైన ఘటన వికారాబాద్ జిల్లా తాండూరులో చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజన్‌తో 30 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.. అయినా విషాహారం సంఘటనలు మళ్లీ ఎందుకు జరుగుతున్నాయి సీఎం రేవంత్ రెడ్డి గారూ అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. మీ అసమర్థత బయటకు వస్తదనే కదా గురుకుల బాటలో మేము పాఠశాలలను తనిఖీ చేస్తే మా మీద కేసులు పెట్టి మీ మతిలేని మంత్రులను, ఎమ్మెల్యేలను మా పై ఉసిగొల్పింద్రు? మీకు చేతకాక పోతే గద్దె దిగండి కానీ, దయచేసి మా పేద పిల్లలను విషాహారంతో చంపకండి అని రేవంత్ రెడ్డి సర్కార్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.





చారిత్రక పర్యాటక కేంద్రం

# ఓరుగల్లు

**వరంగల్** ప్రాంతం కాకతీయరాజుల సాంస్కృతిక మరియు పరిపాలన దక్షత గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి.

కాకతీయ రాజులు 12 నుండి 14వ శతాబ్దం A.D. వరకు వరంగల్ పరిపాలించారు. రుద్రమదేవి మనుమడు రెండవ ప్రతాప రుద్రుని యొక్క ఓటమి తరువాత, వరంగల్ ప్రాబల్యం తగ్గింది.

వరంగల్ నగరానికి గల చారిత్రక ప్రాధాన్యత, అభయారణ్యాలు మరియు అద్భుతమైన శిల్పకళతో శోభిల్లే దేవాలయాలు ఇలా అనేక రకాల కారణాల వల్ల ఏడాది పొడవునా పర్యాటకులు తాకిడి ఎక్కువగానే ఉంటుంది.

వరంగల్‌లో రెండు సంవత్సరాలకి ఒకసారి సమ్మక్కసారక్క జాతర (సమ్మక సారలమ్మ జాతర అని కూడా అంటారు) జరుగుతుంది. ఈ జాతరకు పది మిల్లియన్ల ప్రజలను వస్తారని అంచనా. కాకతీయ రాజులను ఎదిరిస్తూ ఒక తల్లికూతురు జరిపిన పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ ఈ జాతరను జరుపుకుంటారు. ఆసియ ఖండంలో రెండవ అతిపెద్ద జాతర కూడా ఇది.

వరంగల్ నగరం ఎక్కువ ప్రజాదరణ పొందటం వలన పర్యాటకుల సంఖ్య ఎక్కువగా ఉండటం వలన నగరంలో వసతి ముందుగానే చూసుకోవటం మంచిది. ఎండాకాలంలో వరంగల్లులో అపరిమితమైన వేడి ఉంటుంది. బడ్జెట్ హోటల్స్ నుండి ఖరీదైన హోటల్స్ వరంగల్‌లో ఉన్నాయి.

## వరంగల్ కోట

అద్భుతమైన శిల్పకళను చూడాలంటే వరంగల్ కోటను సందర్శించాల్సిందే. అక్కడే మట్టి కోట, రాతికోట.. విభిన్న కట్టడాలను వీక్షించవచ్చు. ప్రస్తుతం రాష్ట్ర చిహ్నంగా మారిన కాకతీయ కళాతోరణాలు కూడా ఈ కోటలోనివే కావటం విశేషం. రాజసం ఉట్టిపడేలా కాకతీయుల నిర్మాణాలు ఉంటాయనటానికి ఈ కళాతోరణం ఓ నిదర్శనం. వరంగల్ దుర్గంగా ప్రసిద్ధి చెందిన ఓరుగల్లు కోట చరిత్ర 13వ శతాబ్దం నాటిది. ఇప్పుడు కోట అవశేషాలు మాత్రమే కనిపిస్తాయి. ఓరుగల్లు కోట నిర్మాణాన్ని తెలంగాణ చరిత్రలో సుస్థిర స్థానాన్ని కలిగి ఉన్న కాకతీయ వంశానికి చెందిన చక్రవర్తి గణపతి దేవుడు 1199 వ సంవత్సరంలో ప్రారంభించగా, ఆయన కుమార్తె రాణి రుద్రమదేవి పూర్తిచేసింది. ఓరుగల్లు కోట అనేక చారిత్రక కట్టడాలు, అద్భుత శిల్పకళా సంపదకు నిలయం. చరిత్ర ప్రకారం ఈ కోటకు మూడు ప్రాకారాలు ఉన్నాయి. ఆ ప్రాకారాల అవశేషాలు ఇప్పటికి కూడా చూడవచ్చు. మొదటి ప్రాకారం మట్టితో చేసినది. దీనిని ధరణి కోట అని పిలుస్తారు. ఇది 20 అడుగుల ఎత్తు ఉంటుంది. రెండవ ప్రాకారములో ఉన్నది రాతి కోట. గ్రానైటు రాళ్లతో నిర్మితమైనది. రాతి కోటకు పెద్ద పెద్ద ఏకశిలా రాతి ద్వారాలు ఉన్నాయి. ఈ ద్వారాల ఎత్తు 30 అడుగులు ఉండి ఏకశిల నిర్మితమైనవి. కోట ద్వారం మీద కీర్తి తోరణాలు ఉన్నాయి. కాకతీయుల కాలంలో ఈ కోట దాదాపు 19 చదరపు కి.మీ. విస్తీర్ణంలో వ్యాపించి శోభిల్లుతూ ఉండేది

**హైదరాబాద్ నుంచి 144 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. రైలు..బస్సు సౌకర్యం ఉంటుంది.**

**ఓరుగల్లు కోట వరంగల్ రైల్వేస్టేషనుకు 2 కి.మీ. దూరంలోనూ, హన్మకొండ నుండి 12 కి.మీ. దూరంలో ఉంటుంది.**

**సందర్శన వేళలు: ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకూ**

## వేయి స్తంభాల గుడి

హన్మకొండలోని వేయిస్తంభాల గుడిని క్రీ.శ 1162లో కాకతీయులు నిర్మించారు. ఆలయ మంటపంపై ఎటుచూసినా నాట్యభంగిమలో ఉన్న స్త్రీమూర్తులు..పురాణ ఘట్టాలను శిల్పాలుగా మార్చిన తీరు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. కళ్యాణ మండపం, ప్రధాన ఆలయాన్ని కలిపి మొత్తం వేయి స్తంభాలతో నిర్మించిన కారణంగానే దీనికి వేయి స్తంభాల గుడి అని పేరు వచ్చింది. రుద్రేశ్వరాలయంగా పిలిచే ఈ గుడిలో పెద్ద శివలింగం ఉంటుంది. శివ, వైష్ణవ, సూర్యదేవులు కలిగిన త్రికూట ఆలయంగా భక్తులు దీన్ని కొలుస్తారు. కాకతీయ రాజుల శిల్పకళా వైభవాన్ని చూపే ఈ నక్షత్రాకార పీఠంపై రుద్రేశ్వరుడు లింగ రూపంలో భక్తులకు దర్శనమిస్తారు. తొలి రోజుల్లో దీన్ని సహస్ర శివమాన మంటపంగా పిలిచేవారు. తర్వాత ఇది వేయి స్తంభాల దేవాలయంగా మారిపోయింది. ఎంతో శిల్పకళా నైపుణ్యంతో పాటు చారిత్రక ప్రాధాన్యత ఉన్న ఈ దేవాలయాన్ని సందర్శించటానికి పెద్ద ఎత్తున భక్తులు.. పర్యాటకులు ఇక్కడకు వస్తారు. ఆలయ ముఖమండపానికి ఉత్తరాభిముఖమైవున్న నందీశ్వరుని విగ్రహం నల్లరాతితో మలిచారు. కళ్యాణ మంటపానికి, ప్రధా



నాలయాలకు మధ్యన ఠీవీగా దర్శనమిస్తుంది. ఉత్తర ప్రాకార ద్వారం గుండా ఆలయ ప్రాంగణంలోనికి ప్రవేశించగానే నిలువెత్తు పానవట్టం లేని లింగాలపై కరవీర వృక్షం పుష్పార్చన చేస్తున్నట్టుగా, గాలికి రాలే పూలు సువాసనలు వెదజల్లుతూ లింగాలపై పడే దృశ్యం హృద్యంగా ఉంటుంది. ఈశాన్య దిశలో అలనాటి కోనేటిని దర్శించవచ్చు. ఆలయ ప్రాంగణంలో మారేడు, రావి, వేప వృక్షాలు భక్తుల సేద తీరుస్తాయి. ఆలయ వాయువ్య దిశలో వాయుపుత్ర అభయాంజనేయ స్వామి, నాగ ప్రతిమలు కొలువై ఉన్నాయి. ఆనాటి రహస్య సైనిక కార్యకలాపాల కోసం ఓరుగల్లు కోట, ఇతర నిగూఢ కాకతీయ సామ్రాజ్య స్థావరాలను కలుపుతూ భూ అంతర్భాగం నుండి నెలకొల్పిన మార్గపు ద్వారం ఇక్కడ ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా, రహస్య మార్గం ధ్వంసమైన కారణంగా ఈ ద్వారాన్ని ప్రస్తుతం మూసివేశారు. మాఘ, శ్రావణ, కార్తీక మాసాలలో ఆలయ సందర్శన విశేష ఫలాన్నిస్తుందని నమ్మకం. మహా శివరాత్రి, కార్తీక పౌర్ణమి, గణేశ నవరాత్రుల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది.

**హైదరాబాద్ నుంచి 144 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.**
**సందర్శన వేళలు: ఉదయం 5.00 గంటల నుంచి సాయంత్రం 9.00 గంటల వరకూ**

## రామప్ప దేవాలయం



కాకతీయ రాజు గణపతిదేవుడి దగ్గర సైన్యాధిపతిగా ఉన్న రేచర్ల రుద్రదేవుడు క్రీ శ 1213లో రామప్ప దేవాలయాన్ని నిర్మించాడు. ఈ దేవాలయం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాలంపేట గ్రామంలో ఉంటుంది. ఈ ఆలయంలోని శిల్పకళా సంపదకు ప్రపంచంలోనే గొప్ప ప్రత్యేకత ఉంది. రామప్ప అనే శిల్పి చెక్కటంతోనే ఈ దేవాలయానికి ఆ పేరు వచ్చింది. ఇక్కడ కొలువై ఉండే ప్రధాన దైవం రామలింగేశ్వరుడు. విష్ణువు అవతారమైన రాముడు, శివుడు కలిసి ప్రధాన దైవంగా ఉన్న దేవాలయం ఇది. కాకతీయుల ప్రత్యేక నిర్మాణ శైలిలో ఎత్తైన పీఠం నక్షత్ర ఆకారాన్ని పోలి ఉంటుంది. ఎంతో చరిత్ర గల ఈ ఆలయానికి ఓ ప్రత్యేకత ఉంది. సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు మండపంలో ఎంత వెలుతురు ఉంటుందో..గర్భగుడిలోనూ అంతే వెలుగు ఉండటం ఇక్కడి ప్రత్యేకత. ఎంతోపేరు గాంచిన రామప్ప దేవాలయం దేశ..విదేశాల నుంచి పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ దేవాలయం విశ్వబ్రాహ్మణ శిల్పుల పనితనానికి మచ్చుతునకగా చెప్పవచ్చు. ఇక్కడి మహా మండపం వెలుపలి అంచున పై కప్పు కింద భాగాన నల్లని నునుపు రాతి పలకాలపై వివిధ భంగిమలతో సర్వాంగ సుందరంగా చెక్కిన మదనిక, నాగిని శిల్పాలు కాకతీయుల శిల్పకళాభిరుచులకు చక్కటి తార్కాణాలు. ఈ దేవాలయ ప్రాంగణంలో ఇతర కట్టడాలలో నంది మండపం, కామేశ్వర, కాటేశ్వర మొదలగు ఆలయాలు చూడదగినవి. ఇక్కడ ఆలయానికి ఎదురుగా ఉన్న నందికి ఒక ప్రత్యేకత ఉంది. ఒక కాలు కొంచెం పైకి ఎత్తి పట్టుకొని, చెవులు రక్కించి యజమాని ఎప్పుడు ఆజ్ఞాపిస్తాడా? అన్నట్లుంటుంది. ముందు నుంచి ఏ దిశనుంచి చూసినా నంది మన వైపే చూస్తున్నట్లుంటుంది. మండపం పైకప్పు మీద శిల్పకళాసౌందర్యం చాలా అద్భుతంగా ఉంటుంది. లోపల రెండు శివుని సన్నిధులు ఉన్నాయి. శివుడి వైపు చూస్తున్న నందిని చాలా అందంగా చెక్కారు. ఇప్పటికి ఈ నంది చెక్కుచెదరకుండా ఉంది.

**సందర్శన వేళలు: ఉదయం 6.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకూ**

**(వరంగల్ నుంచి 70 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. రామప్పగుడి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉంది. )**

## పాకాల సరస్సు




ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో పాకాల సరస్సు ఒకటి. జిల్లాల పునర్విభజన తర్వాత ఇది జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోకి వెళ్ళింది. క్రీశ 1213లో చేపట్టిన మానవ నిర్మిత సరస్సు ఇది. చుట్టూ దట్టమైన అడవి, కొండ కోనల మధ్య ఉండటంతో ఈ సరస్సుకు పర్యాటక శోభ వచ్చింది. ఇది 30 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంటుంది. ఈ సరస్సు ప్రకృతి ప్రేమికులకు ఎంతో నచ్చే ప్రదేశంగా ఉంది. ఈ సరస్సుకు ఆనుకుని ఉండే పాకాల వన్యమృగ అభయారణ్యం అరుదైన కొన్ని జంతు వృక్ష జాతులకు నిలయంగా ఉంది. పర్యాటకులు..ప్రకృతి ప్రేమికులకు పాకాల సరస్సు ఓ అనిర్వచనీయమైన అనుభూతిని అందిస్తుంది.

(హైదరాబాద్ నుంచి 144 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. వరంగల్ నుంచి పాకాల సరస్సు 57 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది)

**సందర్శనకు అనువైన సమయం జూన్ నుంచి నవంబర్ వరకూ. ఇక్కడ ఎలాంటి వసతి సౌకర్యం అందుబాటులో లేదు. వరంగల్ నుంచి వెళ్ళి చూడాల్సి ఉంటుంది.**

## పాండవుల గుట్ట

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న పాండవుల గుట్టలకు ఎంతో చారిత్రక ప్రాధాన్యత ఉంది. జిల్లాల పునర్విభజన అనంతరం ఈ ప్రాంతం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోకి వెళ్లింది. కురుక్షేత్ర సమయంలో పాండవుల వైపు పోరాడిన తెలవన అనే తెగ వాళ్ళు ఆక్రమించిన తెలీన రాజ్యంగా ఈ ప్రాంతాన్ని ప్రస్తావించారు. వారు వనవాసకాలంలో నివసించిన లక్కగృహంగా వీటిని పరిగణిస్తారు. ఎక్కువ మట్టుకు సున్నపురాళ్ళతో, అవక్షేపశిలలతో ఏర్పడిన ఈ గుట్టల్లో పొరలు పొరలుగా ఒకదాని మీదొకటి పేర్చినట్టుగా అనేక శిలాకృతులు కన్పిస్తాయి. ఎత్తైన బండరాళ్ళ మధ్య లోతైన అగాధాలతో లోయలు, అడుగడుగునా అబ్బురప




రిచేవిధంగా పడిగెలెత్తి నిల్చున్న కొండవాళ్ళు. ఆ కొండగోడలపై అపురూపమైన ప్రాచీన రాతిచిత్రాలు దర్శనం ఇస్తాయి. పాండవుల గుట్టల్లో అన్నీ విశేషాలే. 'ఎదురు పాండవుల' గుహలకు కుడిపక్కన వెనక వైపున 5 చోట్ల రాతిచిత్రాల దొనెలతో పాటు ఒకచోట అద్భుతమైన సహజసిద్ధమైన అవిచ్ఛిన్న 'శిలాతోరణం' ఉంది. ఒక రాతిగుండులో రెండు నిలువుల ఎత్తున ఈ శిలాతోరణం ఎంతో అందంగా కనిపిస్తున్నది. గొంతెమ్మగుహ కూడా విశేషాలున్న తావు. ఇక్కడి గుహలో చేతిముద్రలు, చిత్రాలు, లిపులున్నాయి. వివిధ చిత్రితశిలాశ్రయాల్లో మాదిరిగానే ఇక్కడ ముదురు ఎరుపురంగులో (కుడి) చేతిముద్రలు ఉన్నాయి.గుహ బయట వీరుల యుద్ధసన్నివేశం చిత్రించబడివుంది. రంగు, గీతలను బట్టి ఈ బొమ్మ చారిత్రకయుగం నాటిదనిపిస్తున్నది. గుహలో ఒక రాతిగో మీద బూడిదవన్నె రంగుతో రాసిన లిపి ఉంది. అట్లాంటి రాతలే ఎరుపురంగులో పంచపాండవుల గుహలో కూడా ఉన్నాయి. లిపిని బట్టి 6,7 శతాబ్దాలనాటివని తోస్తున్నది ఆ రాతలు.

**పాండవుల గుట్టలు వరంగల్ జిల్లాకేంద్రానికి 50 కి.మీ. దూరంలో, వరంగల్ మహదేవ్‌పూర్ రహదారిపై రేగొండ మండలం రావులపల్లె పరిసరాల్లో ఉన్నాయి.**

## భద్రకాళీ దేవాలయం

ఈ ఆలయంలోకి వెళ్లే వరకూ తెలియదు అక్కడి ప్రత్యేకత. ముఖ్యంగా కొత్త వాళ్ళు అయితే ఆ ఆలయంలోకి అడుగుపెట్టిన తర్వాత ఖచ్చితంగా ప్రత్యేక అనుభూతి పొందుతారు. ఎందుకంటే అమ్మవారి ఆలయానికి ముందు ఓ పెద్ద చెరువు ఉండటం ఆహ్లాదం కలిగిస్తుంది. కాకతీయుల కాలం క్రీ.శ. 942లో భద్రకాళి ఆలయాన్ని నిర్మించినట్లు తెలుస్తోంది. వరంగల్ జిల్లా కేంద్రంలో ఉండే ఈ భద్రకాళి ఆలయం నిత్యం భక్తులు..పర్యాటకులతో కళకళలాడుతుంది. కాకతీయులు భద్రకాళిని తమ కులదైవంగా కొలిచేవారని చరిత్ర చెబుతోంది. ప్రతి ఏటా ఇక్కడ చండీహోమం నిర్వహిస్తారు. గురుపూర్ణిమ రోజు అమ్మవారిని అన్ని రకాల కూరగాయలతో ప్రత్యేకంగా అలకరించి పూజలు చేస్తారు. విజయదశమి సందర్భంగా దేవీ నవరాత్రోత్సవాలు..తెప్పోత్సవం జరుపుతారు. ఈ ఉత్సవాలను చూసేందుకు వేలాది మంది భక్తులు తరలివస్తారు. ఈ దేవాలయంలో భద్రకాళీదేవి విగ్రహం దాదాపు తొమ్మిది అడుగుల ఎత్తు..తొమ్మిది అడుగుల వెడల్పుతో కన్నులపండువుగా అలరారుతూ భక్తులను కటాక్షిస్తుంది. అమ్మవారు ప్రేతాసనాసీనయై ఉంది. ఆమె 8 చేతులతో కుడివైపు ఉన్న 4 చేతులలో ఖడ్గము, ఛురిక, జపమాల, డమరుకము , ఎడమవైపున ఉన్న 4 చేతు



లలో ఘంట, త్రిశూలము, ఛిన్నమస్తకము, పానపాత్రలు ఉన్నాయి. అమ్మవారు పశ్చిమాభిముఖంగా ఉంటుంది.

**సందర్శన సమయం: ఉదయం 4.00 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకూ)**

## పెళ్లికి సిద్ధమైన

# సమంత




స్టార్ నటి సమంతతో విడాకుల అనంతరం అక్కినేని నాగచైతన్య రెండో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గతవారం శోభితతో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఈ నేపథ్యంలో సమంత సైతం మరో పెళ్లికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు సామ్ షేర్ చేసిన ఇన్‌స్టా పోస్ట్ ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. 2025లో నమ్మకం, ప్రేమను అందించే భాగస్వామిని, పిల్లల్ని కోరుకుంటున్నట్లు ఆ పోస్ట్‌లో ఉంది. వృషభ, కన్య, మకర రాశి వారు 2025లో వీటిని పొందే అవకాశం ఎక్కువగా ఉంది అంటూ సామ్ ఓ పోస్ట్ తన ఇన్‌స్టాలో షేర్ చేశారు. ఆ పోస్ట్‌లో 2025 ఏడాదిలో ఈ మూడు రాశుల వారికి ఎలా ఉందో తెలియజెప్పే జాబితాను పంచుకుంది. ఈ మూడు రాశుల వారు వచ్చే ఏడాది బిజీబిజీగా గడుపుతారని సామ్ షేర్ చేసిన జాబితాలో ఉంది.

అంతేకాదు ఈ రాశుల వారు వృత్తిపరంగా మెరుగుపడతారని, బాగా డబ్బులు సంపాదిస్తారని కూడా ఉంది. ఇంకా నమ్మకం, ప్రేమను అందించే భాగస్వామిని పొందుతారట. పిల్లల్ని కూడా పొందుతారు. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న లక్ష్యాలను కూడా పూర్తి చేస్తారట. ఆదాయ మార్గాలు పెంచుకోవడం, మరిన్ని అవకాశాలు సొంతం చేసుకుని మానసికంగా, శారీరకంగా బలంగా ఉంటారని అందులో ఉంది. ఇందులో ఉన్నవన్నీ జరగాలని కోరుకుంటున్నట్లు సామ్ ఈ సందర్భంగా తెలిపారు.

# మోహన్ బాబుకు అస్వస్థత

**ప్రముఖ నటుడు, నిర్మాత మోహన్ బాబు అస్వస్థత కు గురికావడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. బీపీ ఎక్కువ కావటంతో మోహన్ బాబును స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మరోవైపు మోహన్‌బాబుకు రాచకొండ పోలీసులు నోటీసులు జారీ చేశారు.**



### - హైకోర్టులో మోహన్‌బాబు లంచ్‌మోషన్ పిటిషన్

కుటుంబ వివాదాల నేపథ్యంలో మోహన్‌బాబుకు ఇచ్చిన నోటీసులపై కోర్టుకెక్కారు. హైకోర్టులో మోహన్‌బాబు లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. రాచకొండ పోలీసుల నోటిసులపై స్టే ఇవ్వాలని ఆయన తన పిటిషన్‌లో కోరారు. అంతేకాకుండా తన గన్ తన దగ్గరే ఉంటుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. మోహన్‌బాబు పిటిషన్‌పై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి విచారణ చేపట్టారు. ఈ కేసు విచారణను ఈ 24వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. అప్పటివరకు పోలీసుల ముందు హాజరుకు మినహాయింపునిచ్చింది. గన్ ను కూడా ఇప్పుడే స్వాధీనం చేసుకోవద్దని పోలీసులకు న్యాయస్థానం సూచించింది.

### మీడియాకు నా క్షమాపణలు: మంచు మనోజ్

మా నాన్నను అన్న విష్ణు, వినయ్ ట్రాప్ చేశారని.. ఆయన దృష్టిలో నన్ను



శత్రువుగా చిత్రీకరించారు అని నటుడు మంచు మనోజ్ ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా ప్రతినిధులుపై దాడి చేసిన నటుడు మోహన్ బాబు, అన్న మంచు విష్ణు తరపున మంచు మనోజ్ క్షమాపణలు చెప్పారు. ఆయన మీడియాపై చేసిన దాడిని మనోజ్ ఖండించారు. ఇలాంటి రోజు వస్తుందని అనుకోలేదన్నారు. జర్నలిస్టులకు తానేప్పుడు తోడుంటానన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన తన కోసం వచ్చిన మీడియాకు ఇలా జరగడం చాలా బాధకరం అన్నారు. మంచు మనోజ్ మీడియాతో మాట్లాడుతున్న సమయంలో భావోద్వేగానికి గురై కన్నీరు పెట్టుకున్నారు. నాన్న అంటే తనకు చాలా ఇష్టమంటూ కన్నీటి పర్యంతమయ్యారు.

జల్‌పల్లి నివాసం నుంచి బుధవారం రాచకొండ సీపీ కార్యాలయానికి బయలుదేరుతూ మనోజ్ మీడియాతో మాట్లాడారు. "నేను ఇంటి వాళ్ల మీద ఆదాయం మీద ఆధారపడలేదు. సొంతంగా వ్యాపారం చేసుకుంటూ సంపాదించుకుంటున్నాం. ఆస్తుల కోసం మా నాన్నతో గొడవపడుతున్నాననేది వాస్తవం కాదు. పోలీసుల విచారణకు హాజరవుతాను. నేను ఎవరిపై దాడి చేశానో సీసీ కెమెరా దృశ్యాలు చూపించండి. నా వ్యక్తిగత జీవితం బయటపెట్టి నన్ను బాధపెడుతున్నారు. ప్రేమించి పెళ్లి చేసుకోవడం నేను చేసిన తప్పా. ఒంటరి అయిన నా భార్యకు అండగా నిలబడాల్సిన అవసరం ఉంది." అని మంచు మనోజ్ ప్రశ్నించారు.

### విచారణ తర్వాత మిగతా వివరాలు వెల్లడిస్తా..

ఏమీ ఆశించకుండా తన కుటుంబం కోసం ఎంతో కష్టపడ్డానని మంచు మనోజ్ ఆవేదన వ్యక్తం చేశారు. వేరొకరి కడుపుకొట్టి తన కడుపు నింపుకొనే రకం కాదని అన్నారు. పోలీసుల విచారణ తర్వాత మిగతా విషయాలు వెల్లడిస్తానని తెలిపారు. మంగళవారం తన తండ్రి చేసిన దాడిలో గాయపడిన జర్నలిస్టుకు క్షమాపణలు చెప్పారు. వ్యక్తిగతంగా విచారణకు




హాజరుకావాలని మంగళవారం రాచకొండ సీపీ నోటీసులు ఇచ్చారన, అందుకే తాను వెళ్తున్నానని మనోజ్ చెప్పారు. నాకు సపోర్ట్ చేస్తున్న మా అమ్మను కూడా డైవర్ట్ చేశారు. అమ్మను ఆస్పత్రిలో చేర్పించి తర్వాత నాపై దాడులు మొదలుపెట్టారని మంచు మనోజ్ అన్నారు.


### మమ్మల్ని ప్రేమించడమే ఆయన తప్పు: మంచు విష్ణు సంచలన వ్యాఖ్యలు

మంచు కుటుంబం వివాదం అనేక మలుపులు తిరుగుతోంది. మనోజ్, మోహన్ బాబు, విష్ణు పరస్పర ఆరోపణలు గుప్పించుకుంటున్నారు. బుధవారం ఉదయం మీడియాతో మాట్లాడిన మనోజ్.. విష్ణు, వినయ్‌లపై ఆరోపణలు చేశారు. తాజాగా విష్ణు మీడియా ముందుకు వచ్చి, సంచలన వ్యాఖ్యలు చేశారు. " మా నాన్న మమ్మల్ని ప్రేమించడమే ఆయన చేసిన తప్పు అని వ్యాఖ్యానించారు. మీడియాకు క్షమాపణలు చెప్తున్నానని, దాడిలో గాయపడిన జర్నలిస్టు కుటుంబంతో టచ్‌లో ఉన్నామంటూ విష్ణు ప్రకటించారు. 'మా అమ్మకి ఇవ్వాళ ఆరోగ్యం బాగోలేదు. మా నాన్న నిన్నటి ఇష్యూలో హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. నేను కన్నప్ప షూటింగ్‌లో ఉన్నాను. గొడవల వల్ల నేను షూటింగ్ ఆపేసి వచ్చేసాను. ఫస్ట్ కుటుంబం ముఖ్యం అనుకున్నాను. నిన్న ఒక జర్నలిస్టుకి గాయాలు అయ్యాయి. చాలా దురదృష్టకరం. దానికి చింతిస్తున్నాం.

### - రాచకొండ సీపీకి రూ.లక్ష బాండ్ సమర్పించిన మనోజ్

మంచు ఫ్యామిలీ వివాదంలో రాచకొండ సీపీ సుధీర్ బాబు ఎదుట మంచు మనోజ్ హాజరయ్యాడు. ఈ సందర్భంగా గన్ అప్పగించాలని సీపీ ఆదేశించారు. అనంతరం వివాదాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సీపీ సుధీర్‌బాబు.. పలు ఆంక్షలు విధించారు. ఆ తర్వాత మనోజ్.. పోలీసులకు బాండ్ రాసిచ్చారు. ఇక నుంచి తనంతట తాను గొడవలకు దిగనని, శాంతి భద్రతలకు విఘాతం కల్గించనని మనోజ్ బాండ్ రాసిచ్చాడు. ప్రస్తుతం తాను పదేపదే విచారణకు రానని, గొడవలకు కూడా వెళ్లనని బాండ్‌లో పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం తన తల్లి ఆస్పత్రిలో లేరని, ఇంట్లోనే ఉన్నారని, ఆస్పత్రిలో ఉన్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఈ సందర్భంగా పోలీసులకు చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న వివాదాల నేపథ్యంలో తన తండ్రి మోహన్‌బాబు, తమ్ముడు విష్ణుతో కూర్చుని మాట్లాడుకోవడానికి తాను సిద్ధం అని మనోజ్ ప్రకటించారు.





# బన్నీ నా బంగారం : రాజేంద్రప్రసాద్

అల్లు అర్జున్ నటించిన పుష్ప చిత్రంపై నటకిరీటి రాజేంద్రప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. మ్యాగీ దర్శకత్వంలో శ్రీరామ్, మౌనిక రెడ్డి, అర్జున్ అంబటి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న వెబ్ సిరీస్ హరికథ ఇందులో రాజేంద్రప్రసాద్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. అయితే ఈ సిరీస్ ప్రీ రిలీజ్ వేడుకలో పాల్గొన్న నటకిరీటి మాట్లాడుతూ.. కలియుగంలో వస్తున్న కథలు చూస్తున్నారు కదా.. నిన్న కాక మొన్న చూశాం.. వాడెవడో ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే దొంగ (పుష్ప సినిమాలో అల్లు అర్జున్ పాత్ర).. వాడు హీరో.. హీరోల్లో అర్థాలు మారిపోయాయి.. నాకున్న అదృష్టం ఏంటంటే 48 సంవత్సరాలుగా నేను సమాజంలో మన చుట్టూ ఉన్న ట్వంటి పాత్రలతో డిఫరెంట్ హీరో అనిపించుకున్నా.. అంటూ కామెంట్ చేశాడు. అయితే రాజేంద్రప్రసాద్ చేసిన వ్యాఖ్యలు పుష్ప 2 ది రూల్ మూవీని ఉద్దేశించి చేసినవే ఈ వ్యాఖ్యలు అంటూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. దీంతో ఈ వివాదం ముదరడంతో తాజాగా క్లారిటీ ఇచ్చాడు. తాను అల్లు అర్జున్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేయలేదని తెలిపాడు. అల్లు అర్జున్ నా కొడుకు లాంటి వాడు.

అతడిని అలా అంటానా. బన్నీ నువ్వు నా బంగారం లవ్ యూ అంటూ రాజేంద్రప్రసాద్ తెలిపాడు. నేను పుష్ప సినిమాపై నెగిటివ్‌గా మాట్లాడానని వచ్చిన వార్తలు చూసి నవ్వుకు న్నాను. ఇన్ని సంవత్సరాలుగా ఒక్క వివాదం లేదు కాదా కొత్తగా ఇది వచ్చింది అంటూ ఎంజాయ్ చేశాను. కానీ ఇది చేసింది ఎవరో కానీ వాడికి ఒక్కటే చెబుతున్నాను. అది అల్లు అర్జున్‌ను ఉద్దేశించి అనలేదు. వాడు నా కొడుకు లాంటి వాడు అంటూ చెప్పుకోచ్చాడు.

## అభిమానులకు

# అజిత్ విజ్ఞప్తి



తమిళ అగ్ర కథానాయకుడు అజిత్ కుమార్ తన అభిమానులకు మరోసారి విజ్ఞప్తి చేశాడు. తనను (కడవులే అజిత్) దేవుడు అజిత్ అని పిలవవద్దని తెలిపాడు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా స్పెషల్ నోట్ విడుదల చేశాడు. ఇటీవల మూవీ ఈవెంట్‌లలో లేదా మీటింగ్స్‌లలో నన్ను (కా.. అజితే) కడవులే అజిత్ అని పిలుస్తున్నారు. ఈ పిలుపు నాకు ఇబ్బందిగా అనిపిస్తుంది. నేను ఇలాంటివి జీర్ణించకోలేకపోతున్నాను. దయచేసి ఇలా పిలవడం ఆపండి. నేను నా పేరుతో మాత్రమే పిలవడానికి ఇష్టపడతాను. అజిత్ అని పిలవండి చాలు.. ఇతరులను ఇబ్బంది పెట్టకుండా కష్టపడి పని చేయండి. మీ ఫ్యామిలీని జాగ్రత్తగా చూసుకోండి మరియు చట్టాన్ని గౌరవించే పౌరులుగా ఉండండి. అంటూ అజిత్ రాసుకొచ్చాడు. అయితే అజిత్ ఇంతకుముందు కూడా ఇలాంటి ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. తనను తలా అని పిలవవద్దంటూ అభిమానులను కోరాడు. దీంతో అభిమానులకు మళ్లీ విజ్ఞప్తి చేయడంతో ఈ విషయం తమిళ ఇండస్ట్రీలో ఆసక్తికరంగా మారింది. సినిమాల విషయానికి వస్తే.. అజిత్ ప్రస్తుతం 'విదా ముయార్చి' సినిమాతో పాటు 'గుడ్ బ్యాడ్ అగ్లీ' అనే చిత్రంలో నటిస్తున్నాడు. 'విదా ముయార్చి' సినిమాకు మాగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయిక నటిస్తుంది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాకు 'మార్క్ ఆంటోని' ఫేమ్ అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది.



## పెళ్లిలో అదిరిపోయే స్టెప్పులేసిన శోభిత

అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాళ జంట ఈ నెల 4న వివాహంతో ఒకటయ్యారు. అన్నపూర్ణ స్టూడియోలో కొద్దిమంది బంధువులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ప్రస్తుతం శోభితకు సంబంధించిన వీడియో నెట్టింట్ వైరల్‌గా మారింది. పెళ్లి కూతురు గెటప్‌లో ఉన్న శోభిత పాటకు స్టెప్పులేసింది. అల్లు అర్జున్ 'సరైనోడు' చిత్రంలోని 'బ్లాక్ బస్టర్' సాంగ్‌కు స్టెప్పులేసింది. ఈ సందర్భంగా శ్రద్ధా నాకు పెళ్లవుతోంది.. నాకు సిగ్గేస్తోందంటూ.. అదే సమయంలో ఈ పాట ప్లే కావడంతో శోభిత స్టెప్పులేసింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట చక్కర్లు కొడుతున్నది. ఈ వీడియోను చూసిన పలువురు శోభితను ప్రశంసించారు. పెళ్లిని బాగా ఎంజాయ్ చేశారని.. సంతోషంగా కనిపిస్తున్నారని పలువురు కామెంట్స్ చేయగా.. సింప్లీ సూపర్బ్ డ్యాన్స్ అంటూ మరికొందరు స్పందించారు. సమంతతో నాగ చైతన్య విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత శోభితతో రిలేషన్‌లో ఉన్నారు. ఈ క్రమంలో ఈ నెల 4న సంప్రదాయబద్దంగా పెళ్లి చేసుకున్నారు. పెద్దగా సందడి లేకుండా సింపుల్‌గా పెళ్లి చేసుకున్నారు.

## మెహరీన్.. ఎన్నాళ్ళకి మళ్ళీ ఇలా..

'కృష్ణగాడి వీరప్రేమగాథ' సినిమాతో 2016లో టాలీవుడ్ లోకి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన అందాల భామ మెహరీన్ పిర్జాదా. ఈ పంజాబీ ముద్దుగుమ్మ మొదటి చిత్రంతోనే సక్సెస్ అందుకోవడంతో బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంది.



తరువాత 'ఫీలౌరి' సినిమాతో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా పర్వాలేదనే టాక్ తెచ్చుకుంది. తరువాత తెలుగులో శర్వానంద్ కి జోడీగా 'మహానుభావుడు' మూవీ చేసింది. ఈ సినిమా సక్సెస్ అయ్యింది. 'రాజా ది గ్రేట్' సినిమాలో రవితేజతో జతకట్టి బ్లాక్ బస్టర్ అందుకుంది. ఇలా వరుస విజయాలు రావడంతో మెహరీన్ క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది. తెలుగు, తమిళ్, పంజాబీ భాషలలో వరుసగా మూవీస్ చేసింది. అయితే తెలుగులోనే ఆమె ఎక్కువ అవకాశాలు అందుకుంది. అయితే తరువాత ఆమెకి ఆశించిన స్థాయిలో సక్సెస్ లు రాలేదు. 'ఎఫ్ 3'తో ఆమె చివరిగా హిట్ అందుకుంది. గత ఏడాది 'స్పార్క్' అనే మూవీలో కొత్త హీరోతో జత కట్టింది. ఈ సినిమా తర్వాత తెలుగులో ఇప్పటి వరకు మెహరీన్ నుంచి కొత్తసినిమా ప్రకటనలు ఏవీ రాలేదు.

కన్నడంలో ఒక సినిమా చేస్తోన్న అది కూడా ఇంకా స్టార్ట్ కాలేదు. చేతిలో సినిమాలు లేకపోవడంతో మెహరీన్ సోషల్ మీడియాలో తన ఫ్యాన్స్ కి టచ్ లో ఉంటుంది. ఇన్ స్టాగ్రామ్ లో యాక్టివ్ గా ఉంటుంది. ఈ ఫ్రీ టైంలో హ్యాపీగా నచ్చిన దేశాలు ఈ అమ్మడు తిరిగేస్తోంది. తాజాగా థాయ్ లాండ్ లో గ్రీన్ ఎలిఫెంట్ అభయారణ్యం పార్క్ లో ఏనుగుతో కలిగి దిగిన ఫోటో, వీడియోని మెహరీన్ ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com